
ఆంధ్రసచిత్రవారపత్రిక



11-7-75
60 పైసలు

మళ్ళీ మానాకాలమ్ము

జీవితాన్ని పూలపానుపుగా ఆశించిన ఒక యువతి, తన అహం కారంతో దాన్ని
ముళ్ళపానుపుగా మార్చింది. జీవితాన్ని ముళ్ళపానుపుగా ఎంచిన మరొక యువతి,
తన సామర్థ్యంతో దాన్ని పూల పానుపుగా తీర్చి దిద్దింది.





ముప్పలనేని శేషగిరిరావు సమర్పించు

రవిశంకర్ ఆర్ట్ పిక్చర్స్

రంగనాయకమ్మ నవల

బలిపీఠం

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత
వై. సునీల్ చౌదరి

స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం
దాసరి నారాయణరావు

VEEKAY

[illegible]
అనిల్ ప్రభాస్ ఎంటర్‌ప్రైజెస్
శ్రీ ఫిలిమ్స్

నటరత్న, పద్మశ్రీ యన్.టి. రామారావు సమర్పించు
గజలక్ష్మి చిత్ర వారి


అన్నదమ్ముల అనుబంధం

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం: యస్.డి. లాల్
నిర్వహణ: ఎమ్. పీతాంబరం
కెమెరా: శేఖర్-సింగ్
సంగీతం: చక్రవర్తి
మాటలు: గొల్లపూడి



ఆంధ్ర: పూర్ణ సీడెడ్: నవతేజ ఫిలింఎక్స్చేంజ్ మైసూరు: సుధా చిత్ర



దీర్ఘరోగులకు ఉత్తమ సిద్ధ వైద్యం!



హస్తప్రయోగం, అంగంచిన్నదై అవసరకాలమందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మవ్యాధులు పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును. వరిబీజం (బుడ్డ), మూత్ర వ్యాధులు, ఆపరేషన్ లేకుండ. రండి.

డా. దేవర, పోస్ట:551, మార్వాడి గుడివద్ద, తెనాలి, బ్రాంచి : 9-డి, ఆవాజీ స్ట్రీట్, మద్రాసు—17.

త్వరలో!! **సమత** త్వరలో!!

నూతన వార పత్రిక

నిర్వహణ : సాహితీ మిత్రదీప్తి

ప్రతి రచయిత (త్రి) కి
మా ప్రచురణ ఇస్తుంది ఆదరణ.

చిరునామా :
ఎడిటర్ : శశి
సమత వార పత్రిక
టి.స్ట్రీట్, జగిత్యాల 505327

WHEN NATURE FAILS

H New Super eight — మరింతఎత్తు, పొడుగు కాగలరు (2నుండి 8అం. వరకు పూచీ)

For Super Heightness

మీరు పొడుగు పెరగ దలచుకుంటే ప్రపంచప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి. వయోపరిమితిలేదు. స్త్రీలు, పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great **name and meant for popular people.** వెల : బుడ్డి 1 కి (20 Tabs) Rs. 4-75. పోస్టేజి అదనం. 3 Phails (60 Tabs) Rs. 14-25. Postage free.

SCIENCE HAS SOLVED THE PROBLEMS

STOP GREY HAIR — చిన్నవారుగా అగుపించండి. మీరు చిన్నవారైనట్లే మీకు అనిపిస్తుంది. (Feel) Unobtainable anywhere else in the world. సంవత్సరాలుగా జరిగిన పరిశోధన ఫలితమైన బాల్ కాలా తేల్ BAL KALA TEL New Brilliantine Hair Colour. అద్భుతముగా తెల్లజుట్టును శాశ్వతం... నల్లనుంచినల్లబడేట్లు చేస్తుంది. వెల:బుడ్డి 1కి Rs. 4 cnly. పోస్టేజి అదనం. 3బుడ్లు Rs. 8 80 పోస్టేజి ఉచితం. తల తెల్లగాగాని, రంగువేసినట్లుగాని అగుపించదు. షరా: ఉత్తరాలుఇంగ్లీషులో వ్రాయండి.

M/S. VICTORIA COMMERCIAL COY,
A.M.W. (7/75) Flat Door No. 3883X,
Beat No. 1, Ambala Cantt-133001 (N.I.)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 1972)
శుక్రవారం : 11–7–'75
రాక్షసనామ సం. ఆషాఢమాస శు. విదియ
సంపుటము : 68 సంచిక : 43
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
సంవత్సర చందా – రు. 33–80 పై.
ఆరుమాసాల చందా – రు. 16–90 పై.
విడిప్రతి వెల 60 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520003.

విషయానుక్రమణిక

మనలో మాట

'ఈ సంఘంలో కుటుంబమే ఇది' సీరియల్ యీ వారంతో పూర్తి అయింది. కొత్త సీరియల్ "గాజు మేడ" ప్రారంభమైంది (24 25 పేజీలు).



గాజుమేడ రచయిత్రి శ్రీమతి పోలాప్రగడ రాజ్యలక్ష్మి గారు ప్రస్తుతం బొంబాయిలో వుంటున్నారు. జన్మస్థలం తూ. గో. జిల్లా "అలమూరు" -పది పదకొండు సంవత్సరాలుగా రచనా వ్యాసంగంలో కృషి చేస్తున్నారు మొదటి కథ "ఏమైనా సరే కథ రాయాలి" అన్నది 1964లో అచ్చయింది. ఆ తరువాత సీరివి అరవై దాకా కథలు. ఆరడజను నవలలు, చాలా వ్యాసాలు అవి వివిధ పత్రికలలోను రేడియోలోను వెలువడ్డాయి ! మంచి పేరు తెచ్చాయి. 'నింగి నేల' అన్న ఒక కథ, పోటీలో కూడా బహుమతి అందుకున్నది. 'శరన్మేఘం' 'శ్రుతి తప్పిన వీణలు' మున్నగు నవలలు, కొన్ని కథా సంపుటాలు పుస్తక రూపంలో వెలువడ్డాయి. 'వీణ' మీద సంగీత సాధన వారి హాబీలలో ఒకటి.

యువ రచయిత శ్రీ అన్నపూర్ణగారి పూర్తిపేరు కప్పగంతుల పూర్ణానంద శాస్త్రి. 1948 లో కృష్ణా జిల్లా గూడవల్లి గ్రామంలో పుట్టారు. కాని విద్యాభ్యాసం ఖమ్మంలో జరిగింది.



1971 లో మొదటికథఅచ్చయింది ఆ తరువాత "ఎప్పుడూ ఏదో ఒకటి చదవటం లేదా వ్రాయటం" ముఖ్యమైన హాబీలు కనుక అన్నపూర్ణ అన్న కలం పేరుతోనే గాక, 'పూర్ణపరం జ్యోతి' కె పూ. నా. శా అనే కలం పేర్లతో కూడా రచనలు చేస్తున్నట్లు లియజేశారు– 'ఈ సంఘంలో కుటుంబమే యిది' వారి తొలి నవల.

ఉత్తరాలు

సీరియల్

'శమంత—హేమంత' సీరియల్ పత్రికకే హైలైట్. రామలక్ష్మిగారి జవాబులు ఘాటుగా ఉన్నవి.

ఎస్. రమణ, ఎస్. శివరాణి, పి. మాధురి.
(హైదరాబాద్)

*   *   *

'ఈ సంఘంలో కుటుంబమే ఇది' సీరియల్ చాలా చక్కగా ఉన్నది. ప్రతి తండ్రి ఎలా నిజంగా తమ పిల్లలను అదుపులో ఉంచనివేదో కళా అమ్మ దారిలో పడగలరు.

కె. రంగాచార్యులు, టీచర్, (కొండపల్లిపాడు)

"స్మరణం"

ఈ మధ్య మీరు ఉత్తరాల శీర్షికకు పేరు యిస్తూ "స్మరణం" అనగానే ఉంటే హెచ్చు కుల అభిప్రాయాలున్న ఎరు ఉన్న "గౌరవం" తెలుస్తోంది.

ఉదయ్, (కాకినాడ.)

కథలు

అందమైన ముఖచిత్రంతో ముస్తాబై వచ్చిన ఆరవ తేదీ పత్రికలో మాకు నచ్చిన కథ 'హైక్లాను కోరిక' ఎక్కడా లోపాలులేకుండా చక్కని రచనా శైలిలో ఉండి, మా ఇంటిల్లిపాదిని చదివింప జేసింది.

విశాలాక్షి, కృష్ణా రావు, శ్రీధర్, (ఖైరతాబాదు)

*   *   *


యోగితాబాలి ముఖ చిత్రంతో ముస్తాబై వెలువడిన 30– 5—75 పత్రిక నిండుదన మొప్పి కన్నుల పండువుగా ఉంది.

అయితే అదే పత్రికలో గుడిసేవ సుందర రామయ్యగారి "పిచ్చివాడి కల"లో హైదరాబాదు నగరంలో వుంటూన్న మధు అనే మామయ్యగారి పూరు చేరుక న్నాక "ఫుట్‌పాత్‌ల మీద 'బితాలు గడుపుతున్నదురదృష్టవంతులు వున్నారని విన్నాను గాని" అనుకోవటం సమంజసంగా లేదనిపిసు ంది. (విన్నాను అనే మాటవదిలి) దురదృష్టవంతులు వున్నారుగాని అంటే అవుచిత్యంగా వుంట దేమో.

గుండా రామయ్య (పాలవంచ)

(44 వ పేజి చూడండి)

లోకం పోకడ — జేమెక్



హైదరాబాద్ నోట్ బుక్

అంతర్జాతీయ తెలుగు అధ్యయన సంస్థ కార్యాలయం :

శాతవాహననగర్‌లో ప్రదర్శించిన తరతరాల తెలుగు జాతి వైభవానికి శాశ్వత ప్రదర్శనశాలను పురావస్తుశాఖవారి యాజమాన్యాన నెలకొల్పదలచినట్లు విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ఇటీవల ప్రకటించారు. తెలిసి దాన్ని బట్టి మరొక సంగతి సూచించడానికి సాహసిస్తున్నాను. అంతర్జాతీయ తెలుగు అధ్యయన సంస్థను ఎలాగూ నెలకొల్పనున్నారు. దానికి నూతన కార్యాలయ భవనాలకు వెంటనే కొన్ని లక్షలంటే ఇబ్బంది కలుగవచ్చు. కనుక ఏ అర్ధాధికార సాంస్కృతిక సంస్థ భవనాన్నైనా వినియోగించుకోవడం ఉచితం! అలాంటిది, అన్ని విధాల అనుకూలమైనది ఏది అని ఆలోచిస్తే, నాకు తట్టింది తెలుగు భాషా సమితి కార్యాలయ భవనం. తెలుగు భాషా సమితి 27 సంవత్సరాలకు పైగా భాషా సేవ చేస్తున్న సంస్థ. ఇంతవరకు విజ్ఞాన సర్వస్వం సంపుటాలు చాల పూర్తిచేసి, మిక్కిలి సంపుటాలను త్వరలో పూర్తి చేస్తున్న సంస్థ. దాని కార్యాలయం ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆవరణం మొదట్లో హైదరాబాద్ సికిందరాబాద్ నగరాల మధ్య దేహళీ దీపన్యాయంగా [illegible] న్యాయంగా ఉంటున్న విశాలమైన ప్రాంగణంలో లక్ష రూపాయల భవనం, ఏడెనిమిది పెద్ద గదులతో, ఆధునిక సౌకర్యాలుగలది ఉంది. గ్రంథాలయమూ, విజ్ఞాన సర్వస్వం సేకరించిన అమూల్య వస్తువులు సిద్ధంగా ఉన్నాయి. ఇలాంటి భవనంలో అంతర్జాతీయ తెలుగు అధ్యయన సంస్థ ప్రారంభించడం సులభం. ఏకరం పైన స్థలంలో క్రమంగా కొత్త భవనాలు కట్టవచ్చు. ఎందుకైనా భాషా విద్యాంసులు ఈ విషయాన్ని పరిశీలించాలి గాక! తెలుగు భాషా సమితి నిర్వాహకులూ దీనికి ప్రతిఘటించరని మీదుమిక్కిలి ఇలాంటి సంస్థను నెలకొల్పడానికి ఆనందిస్తారని అనుకుంటాను.

సంగీత నాటక అకాడెమీ కొత్త అధ్యక్షులు:

ఎంతో కాలానికి సంగీత నాటక అకాడమీ ఎన్నికలు జరిగి, నూతనాధ్యక్షులు ఎన్నిక కావడం ఎంతో బాగుంది. సర్వసభ్య సమావేశం జూన్ 6న కళాభవన్‌లో సమావేశమై ప్రముఖ నటుడు, నాటక కర్త, రంగస్థల శాస్త్రజ్ఞుడు శ్రీ కె. వి. గోపాలస్వామిని అధ్యక్షుడుగా ఎన్నుకుంది. సమావేశానికి ప్రత్యేకాధికారి శ్రీ బి. బాపురెడ్డి అధ్యక్షత వహించారు. సంగీత నాటక అకాడమీ నిబంధనావళి ప్రకారంగాను అధ్యక్షుడు ఉపాధ్యక్షులను,

కార్యనిర్వాహకులను సభ్యులను ఎన్నిక చేస్తారు. అనుభవజ్ఞులయిన శ్రీ కె. వి. గోపాలస్వామి అధ్యక్షతన సంగీత నాటక అకాడమీ నూతన మార్గాలలో అభ్యుదయం సాధించగలదని, ఇంతకుముందు లాగే అపూర్వగ్రంథాల ప్రచురణను కొనసాగించ గలదనినమ్మ వచ్చు.

హరిణవనం :

నాగార్జునసాగరం వద్ద విలాస యాత్రీకుల వినోదార్థం హరిణ వనాన్ని అభివృద్ధి పరుస్తున్నందుకు మంత్రి డాక్టర్ దేవానందరావును అభినందించవలసిందే. ఈ హరిణ వనం బుద్ధునికాలపు మృగదావనాన్ని,తక్కిన వనాంను జ్ఞాపక పరుస్తూ యాత్రీకుల మనస్సును సంతోష పెడుతుంది. దీనితోపాటు మన అధికారులు విజయవాడ వంటి పట్టణాల సుందరీకరణకు పూనుకొంటే ఎంత బాగుండును. మూడు దశాబ్దాల క్రితం ఒక ఇటలీ పత్రికా రచయిత ఆంధ్ర ప్రాంతానికి వచ్చినప్పుడు విజయవాడనుచూచి "ఇది వెన్నీస్ నగరంలా వుంది వూరినిండా కాలువలు వూరి పక్కన ఏరు. వూరి మధ్య కొండలు !" అని గంతులు వేశాడు. పాపం వెంటనే వెర్రి కుదుర్చుకున్నాడు "బాంగా ఆ కాలువ గట్లు చూడు, ఆ వరాహాలను చూడు!"అని నేననగానే, కాలువలనూ చప్టా చేసి, బోట్లు నడవడానికి అనుకూలం చేస్తే విజయవాడ సుందరవాడ అవుతుంది. ఇలాంటి పనిని కరుణానిది ప్రభుత్వం మదరాసులోచేసింది. కూవం నదిని చప్టా చేసి, పెక్కు చోట్ల నౌకా ఘట్టాలుకట్టింది. దానితోమురుగు వాసనపోయి, వూరంతా అందంగా కనిపిస్తున్నది. డాక్టర్ దేవానందరావు తమ పరిధిలోని విలాసయాత్రా పట్టణాలను సుందరీకరణకు యత్నించరూ !

మానవధర్మ సేవాసమితి శాఖ :

గవర్నరు శ్రీ సోబుల్ రెడ్డి జూన్ 15న మానవ ధర్మ సేవా సమితిఆంధ్ర ప్రదేశ్ శాఖను గాంధి విజ్ఞాన మందిర్‌లో ప్రారంభించారు. ఈ సందర్భములో "మతం—నేటి అశాంతికి పరిష్కారం" అనే విషయమ్మై గోష్ఠి జరిగింది. గవర్నరు మత ప్రాధాన్యాన్ని గురించి ప్రసంగించారు.మతాలు వేరయినా, ఈశ్వర ప్రాప్తిలోనే ధ్యేయం ఒక్కటే నని ఆయన అన్నారు."భారతదేశంలో మహమ్మదీయ యోగుల ఉపదేశాలు" అనే ఆంగ్ల గ్రంధాన్ని కార్మిక మంత్రి శ్రీ టి. అంజయ్య ఆవిష్కరించారు. పీర్ సైయ్యద్‌షానయామతుల్లా ఖాద్రీ సాహెబ్ మతరహస్యాన్ని వివరించారు.

ఉపశ్రుతి :

"దిగరా తమ్ముడూ బల్లమీది నుంచి జేసు రానుకోవాలి".

"ససేమిరా దిగను. దిగనంటే దిగను".

"నాన్నగారు చెబుతున్నారురా"

"ఎవడు చెప్పినా దిగను" "ఎవరు చెప్పినా దిగను"

"అవునులే. యథా రాజా తథా ప్రజా"

తిరుమల రామచంద్ర

ప్రశ్నావళి ● కె. రామలక్ష్మి

గణేశ్—కాశీబుగ్గ

పేరుకి ప్రజలది రాజ్యం. పెత్తందార్లది భోజ్యం. ఇలాంటి పెత్తందార్ల మీద మీ లభిప్రాయం?

మనకి తగిన ప్రభుత్వాన్నే కదా— మనం ఎన్నుకుంటాం?! కాదా?

టి.టి.—నౌరంగ్‌పూరు

ఉత్తమ ప్రశ్నకు బహుమతి అని నియమిస్తే ఇటు పత్రికవారికీ ఆదాయం— పాఠకులకు ఉత్సాహం.

ఒద్దు తల్లీ. మీ ఉత్సాహం పత్రిక వారికి చేటిచవురు!!... ఇప్పటికి నా మీద "కోపావేశాలే" ఇన్ని ఉత్తరాలు రాయిస్తున్నాయి. ఇక బహుమతి కూడ పెడితే— నష్టం చేస్తారో!

ఐ.ఆర్.ఆర్—వైజాగ్

నన్నయగారి ఇంటి పేరేమిటి?

నేనూ చాలా మందికి ఈ ప్రశ్న చూపించి అడిగాను. రామారావు గారూ, ఎవరికీ తెలిసినట్టు లేదు! ఎవరేనా డాక్టరేటుకేనా రిజిష్టరు చేసుకుంటారని— ఈ సంగతి రాస్తున్నా!!

టి.వి.—నవీపేట (నిజామాబాదు)

ఆడది ఎంత చదివినా చివరకు తనయొక్క పతికి అణిగిమనిగి యుండ వలసినదే. మగని కన్న ఎక్కువ చదివినచో సంఘం వానిని గేలి చేస్తుంది. కాబట్టి అన్నిటికంటే ఆడదానికి విద్య అనవసరం అంటాను. దీనికి మీరేమంటారు?

అంత ఖచ్చితంగా మీరు చెప్పేస్తుంటే నేనేమంటాను చెప్పండి. మద్రాసు విశ్వవిద్యాలయం వారిచ్చిన డిగ్రీ కాగితం చింపి పారేద్దామనుకుంటున్నాను. అంతతో చదువు పోయినట్లేనా?! లేక ఏదైనా ప్రాయశ్చిత్తం చెప్తారా?

ఐ.వి ఆర్—అత్తిలి

ప్రశ్నావళిలో మీరిచ్చే సమాధానాలు చదువుతుంటే నవ్వాలనిపిస్తుంది. ప్రతి సమాధానం వెనుక మీ అహంభావం తొంగి చూస్తుంది హెం రిక్రియేషన్ క్లబ్‌లో. . .

ఏదైనా చదువుతూన్నప్పుడు ఒద్దనుకున్నా మీకు నవ్వాలనిపిస్తే అదే గుడ్ హ్యూమర్. ఇక నా సమాధానాల వెనక నాఅహంభావం కాక మీ అహం ఎలా తొంగి చూస్తుంది సార్, నా సమాధానాలు చర్చించండి చర్చ ఎప్పుడూ మెదడుకి పదును!

కె.వి.కె.ఆర్—కాకినాడ

ఏ పని చేయాలన్నా జరగదేమోనని అనుమానం. . .

జరుగుతుందా అంటూ పదేపదే ప్రశ్నించే అనుమాన పిడితులు ఏదీ సాధించడం జరగదు. చేస్తే— తప్పో, ఒప్పో— జరుగుతుంది!

ఎమ్.వి.ఎస్—మాల్కాజిగిరి

అక్కయ్యా: మన దేశంలో నవనాగరికత రోజు రోజుకు మితిమీరి పోతూంది. ఇదిలా పెరిగి పెరిగి ఏమవుతుంది?

ఏం మీ వూళ్ళో అప్పుడే "స్ట్రీకింగ్" వచ్చేసిందా ! మీరలా బెంగపడి పోకండి. . . ఎంత త్వరగా ఇవన్నీ వచ్చేస్తే— మనిషి అంత త్వరగా అవి దాటి ఎదిగి పోతాడు!

ఎ.ఐ.ఆర్—కాశీబుగ్గ

ప్రకృతికి ప్రేమకు గల సంబంధం ఏమిటి?

ప్రేమించిన వాళ్ల కంటికి ప్రకృతి కొత్తగా కన్పిస్తుంది. విరహికి లోకం మోడువారి కన్పిస్తుంది!

ప్రశ్నావళి ● ప్రశ్నావళి

...అందరిలో గుడివుంది!



కె.వి.కృష్ణకుమారి

'సరోజా! ఎప్పుడడిగినా క్షణం తీరిక లేదంటావ్. వద్దన్నా వచ్చిపడే నీ ఆదాయాన్ని తప్పుపట్టను. కానీ — దేముణ్ణి తల్చుకోటానికి కూడా తీరిక లేని వైద్యవృత్తి—నీకు విసుగ్గా లేదూ? లేదంటావని తెల్సు. ఐనా పిల్లల్ని ఇంట్లో అప్పగించి - నేనూ-శ్రీవారూ - మా కార్లో శరవేగంగా వస్తున్నాం-నీకోసమే- ఎందుకో తెల్సా. తిరుపతి దేముడి దగ్గర మా మొక్కుబడి తీర్చుకోటానికి. అలాగే తీరిక దొరకని నీకూ — కాస్త — రిలీఫ్— ఇంకాస్త పుణ్యం అంటగట్టటానికి - కేసూ గీసూ వుందని మామూలు పాట పాడక ఇదే ప్రోగ్రాం — - కుని రెడీగా వుండు—' నీ రాధ-

అలసిపోయిన సరోజ-అలసటగా ఉత్తరం ముగించింది. పెదాలమీదసన్నని నవ్వు వెలిగింది.

ఈసారి రాధ తనని వదలిపెట్టదు. ఎలాగైనా తనని తీసుకువెడుతుంది — వెళ్ళాలి తప్పదు. కానీ ఎలా ??

పిల్లల్ని కాబట్టి రాధ మరొకరికి అప్పగించి వస్తోంది. తన బాధ్యతని ఎవరికి అప్పగించటం ? బాధ్యతను అప్పగించినా తన భావాలను వారి పరం చెయ్యటం అసాధ్యం — మరెలా ?

రాధ పట్టు విడువదు. ఉపవాసాల్లో — పూజాపురస్కారాలలో, తలస్నానాలలో, పట్టు చీరెలలో - మునిగితేలే రాధ — నాటికి నాడు పాళ్ళా పుట్టించే ఆనవాయితీని పుణికి పుచ్చుకుంది.

అత్తింట్లో అక్షరాలా సాగిపోతోంది.

గీత చదవని వాడి బ్రతుకు వ్యర్థమంటుంది. పూజలు లేని కొంప స్మశానమంటుంది. దైవ పూజను మించిన ధర్మం మరొకటి లేదంటుంది. ఇంత చిన్న వయసులో—ఇంత దైవభక్తి వాడికి అబ్బటం —అదృష్టం అంటుంది.

రాధ గుర్తుకు వచ్చి సరోజ పెదాలు మధురంగా విచ్చుకున్నాయి. తన చిన్నతనమంతా చదువులోనే గడిచిపోయింది. డాక్టర్ కావాలనే కాంక్ష-కోరికా-దావానలంలా తనని చుట్టుముట్టి, నిర్విరామ కృషి ఫలితంగా తనని డాక్టర్ని చేశాయి—

డాక్టరవ్వాలన్న తపన అప్పుడు. డాక్టరై విధి నిర్వహణ ఇప్పుడు — ఎప్పుడూ తనకి క్షణం తీరికలేదు.

రోజులో కొద్దికాలమైనా భగవంతునికి కేటాయించాలన్న రాధ కోరికను తనెలా తీర్చగలదు ?

"మేడమ్ - ఆపరేషన్ కేసుకి — బి. పి. నార్మల్‌గానే వుంది—"

"ఓ.కే. ఇవాళంతా ఆ "కేస్"ని "వాచ్" చెయ్యాలి-"

నీరసంగా లేచిన సరోజ అప్రయత్నంగా వాచ్ చూసుకుంది. "అరే — నాలుగవుతోందే-"

ఆకలి చచ్చిపోయింది. తల దిమ్ముగా, కాళ్లు తేలిపోతున్నట్లు నీరసంగా వున్నది. కనులు మాత్రం ఎంతో తృప్తిగా వెలుగుతున్నట్టున్నాయి. తడారిన పెదాలు కూడా తృప్తిగా విచ్చుకునే వున్నాయి. ప్రొద్దుట్నుంచీ —మృత్యువుతో పోరాడి — ఒక అభాగ్యురాలిని రక్షించగలిగింది.

"తల్లీ కూటికి లేని పేదవాళ్ళం. మా ఇంటి లక్ష్మిని బ్రతికించినందుకు మా చర్మాన్ని చెప్పులుగా కుట్టినా మీ ఋణం తీర్చుకోలేం— పేదలని కనిపెట్టే చల్లని తల్లివని - నలుగురూ — అనుకుంటే — విని వచ్చాం — అదృష్టంకొద్దీ మీ చేతిలోనే పడ్డాం —

ఈ మొత్తం — మీకు చాలా తక్కువ... ఇవ్వటానికే సిగ్గుగా వుంది — ఐనా—!"

కళ్ళు మూసుకున్న సరోజ గుండె కలుక్కుమంది.

అతని చేతిలో వున్న పది రూపాయలనోటు వంక అయోమయంగా చూసింది

కరిగిన అతని కండలను పిండిన రక్త



పెరిగేవయస్సు
ఆరోగ్యవంతముగా
అవుతుంది-
ఇన్‌క్రిమిన్‌తో
బాల్యదశ
త్వరితంగా పెరిగే రోజులు!
ఈ రోజుల్లో పిల్లల శరీరం
పూవులాగా వికసిస్తుంది. వీరికి
ఇన్‌క్రిమిన్ సిరప్ తప్పక ఇవ్వండి
ఇహ చూడండి ఆహారము తినకుండా
మారాము చేసే పిల్లల ఆకలి ఎంత
పెరుగుతుందో—వీరు తినే, తాగే ఆహార
మంతా కూడా వంటికి బాగా పడుతుంది.
లాభదాయకమైన విటమిన్లు మరియు ఐరన్‌తో
పరిపూర్ణమైన ఇన్‌క్రిమిన్‌లో, ఆహారము యొక్క
అన్ని పోషక తత్వములను గ్రహించేందుకు
సహాయము చేసే విశేషమైన అమినో ఏసిడ్,
లైసిన్, కూడా ఉన్నాయి.
175 ml
Incremin syrup
VITAMINS B1 B6 B12
LYSINE
WITH IRON
TONIC APPETITE STIMULANT
ఇన్‌క్రిమిన్* టానిక్
డ్రాప్స్—శిశువులకు 2 నెలల నుంచీ 2 సంవత్సరాల వరకు,
సిరప్— 14 సంవత్సరముల వయస్సు వరకు పిల్లలకు
అధిక ఆహారాన్ని అధిక పెరుగుదలగా మారుస్తుంది తింటున్న ఆహారమంతా వంటికి
డాక్టర్లు విశ్వసించే పేరు— Lederle సయానమిడ్ ఇండియా లిమిటెడ్ వారి ఒక విభాగం
*అమెరికన్ సయానమిడ్ కంపెనీవారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు
Sista's INC 362 I/75 Tel

బిందువులతో – ఆ నోటు నెత్తుటిగా భయంకరంగా కన్పించింది.

ఎండిపోయిన అతని గుండెలో మండుతున్న – దారిద్ర్యం సెగతో పల్లబారినట్లు కన్పించింది.

సరోజ గుండెను చటుక్కారుతో నొక్కినట్లయింది —

సడెన్ బ్రేక్‌తో ఆగిన కారు కుదుపుకి ఉలిక్కిపడింది.

"ఏంలేదమ్మా – కుక్కపిల్ల అడ్డంగా వస్తేనూ..."

డ్రైవర్ సంజాయిషీ వింటూనే మౌనం వహించింది సరోజ.

"పాపం – అతను – ఆ పదిరూపాయల్తో పిల్లలకి ఏదైనా కొనిపెట్టి వుంటాడు—

లేకపోతే – ఆవిడకి హార్లిక్సైనా కొని వుంటాడు – కొంటే మంచిదని తను చెప్పినట్టు గుర్తు—'

తృప్తిగా ఇంట్లో అడుగు పెడుతున్న

....అందరిలో గుడివుంది!

సరోజ – అమాంతం తనని కౌగలించుకున్న రాధని చూస్తూనే బిత్తరపోయింది.

"రాణీగారికి సుస్వాగతం – తమరి సంగతి తెలిసే – మాకు మేమే వంట చేసుకుని తిని – నీ కోసం ఎదురు చూస్తున్నాం—"

తన నడుముని చుట్టుతున్న రాధ చేతిని మృదువుగా నిమురుతూ ఆపేక్షగా చూసింది ఆమె కళ్ళవంక –

"మంచిపని చేశావు...ఇందాకే నీ ఉత్తరం అందింది..."

"కానీ ఇవాళే వస్తావనుకోలేదా? నువ్వసలు ఉత్తరం సరిగ్గా చదివుండవ్ –, డేట్సు స్పష్టంగా వ్రాశానుకూడా - చూశారా? నేను చెప్పలేదూ? మా సరూకి పేషంట్సూ హాస్పిటలూ వుంటేచాలు దగ్గిర్లో పిడుగు పడ్డా చలించదు –!"

సరోజ అప్పుడే గుర్తించింది. తన ఎదురుగా రాధ భర్త భాస్కర్ కూడా వున్నట్టు –

"ఓ...మిమ్మల్ని చూడనేలేదు...!"

పలకరింపుగా ఆప్యాయంగా నవ్వుతున్న సరోజని చూసి ఆత్మీయతతో తలపంకించాడు భాస్కర్.

"పలకరింపులు తరువాత. పొద్దుట్నుంచీ తిండీ తిప్పలూ లేకుండా ఆపరేషన్లో పడున్నానని – కూరలన్నీ హాట్ – హాట్‌గా అట్టిపెట్టాను...!"

రాధ మాటను ఒక్క చిరునవ్వుతో తేల్చి పారేసింది సరోజ.

"ఆకలి చచ్చిపోయింది రాధీ ... ఇప్పుడు అన్నమేమిటి పాపూ" నీరసంగా కూర్చుంటున్న సరోజని జాలిగా చూసింది రాధ.

"పోనీ హాట్ కాఫీ–!"

"ఓ–కే–!"

రాధ పట్టుచీర గరగిర దూరమౌతుంటే చిన్నగా నవ్వుకుంది సరోజ.

"సారీ- మీ లెటరు చదివాను కానీ-డేట్ సరిగ్గా చూసుకోలేదు. పనిపిల్ల — మీకు కావల్సినవన్నీ అందించింది కదా ?"

సరోజ మాటల్లో ఆప్యాయత — నిస్స హాయత గుర్తించిన భాస్కర్ అభిమానంగా నవ్వాడు.

"ఆ విషయంలో మీరేమీ బాధపడక్క ర్లేదు-మే మొచ్చిన దగ్గర్నుంచీ, మీ ఇంటిని స్వంత ఇల్లులా వాడుకున్నాం-"

కాఫీ కప్పు అందిస్తున్న రాధని చూస్తూ చిలిపిగా నవ్వాడు భాస్కర్.

"పోన్లెండి-అదేనాకు కావల్సింది-"

కాఫీ కప్పును అందుకుంటున్న సరోజ కళ్లు తృప్తిగా నవ్వాయి.

"పిల్లల్ని వదిలి వచ్చారు కదా — బెంగ పెట్టుకోరూ ?" భాస్కర్ వంక తిరిగిన సరోజ కళ్లు రాధవైపు తిరిగి ఆగిపోయాయి.

"ఆ..రెండు మూడు రోజులకే-కొంపలేం -మునగవులేవే — మా ఆడబిడ్డ చుట్టపు చూపుగా వస్తే-పిల్లల్ని ఆవిడకి అంటగట్టే పచ్చేశాం-లేకపోతే తిరపతి వెళ్లాలంటే మళ్లీ పడుతుందా ? ... ఏనాటి మొక్కో ఈనాడు తీరబోతోంటే-!"

రాధ కళ్లు మిలమిల మెరుస్తుంటే — భాస్కర్ అల్లరిగా నవ్వాడు.

"అరె...ఇంకా మనం వెళ్లలేదుగా!"

"వెడలాంగా-!"

ధీమాగా అంటున్న రాధ చేతిని ఆప్యా యంగా నొక్కింది సరోజ.

"సరూ-రేప్పొద్దున్నే మన ప్రయాణం- అన్నీ సర్దేసుకో-"

."రేపా ? ... రేపేనా?-" ఆర్డర్ జారీ చేస్తున్న రాధ వంక అయోమయంగా చూసింది.

"ఊ...రేపే-రేపేనాఏమిటి? ఈ అయ్య గారిచేత మూడు రోజులు శెలవు పెట్టించే సరికి గగనమైంది-అక్కడ పిల్లల్ని కూడా వదిలి వచ్చానా మరి ?-త్వరగా వెళ్లివచ్చేస్తే తీరిపోతుంది-"

"ఏమిటి తీరిపోయేది ?"

భాస్కర్ కళ్లలో కొంటెతనం పదునుగా కన్పించింది.

"నీ తలకాయ్-ఇప్పుడు నీతో తర్కాలు పెట్టుకునే వ్యవధి నాకు లేదు — సరూ ఇక నువ్వు బయలుదేరాలంతే-!"

"ఇంత అనుకోకుండా ఎలాగే-!"

నీళ్ళు నములుతున్న సరోజని మందలింపుగా చూసింది.

"నిన్నిలాగే తీసుకువెళ్ళాలి — నెలరోజులు ముందుగా చెప్పినా నువ్వు చెప్పే సమాధానం ఇదే — మా పెళ్లికొస్తానన్నావ్ రాలేదు — తరువాత నీకోసం ఎన్ని ఫంక్షన్స్ పెట్టినా రాలేకపోయావ్. అబ్బాయి పుడితే తల నీలా లిస్తానని మొక్కుకున్నా — ఈసారి నువ్వు తప్పనిసరిగా రావల్సిందే- రేపు నీకు పెళ్లై, పిల్లా పాపా పుడితే అసలు రావటానికే నీకు వీలుండదు-"

రాధని నిస్సహాయంగా చూసింది సరోజ.

"బాబేడే వాడికి మొక్కు లేదా ?"

"చిన్న సన్యాసి వాడ్నిప్పుడే తిప్పటం ఎందుకూ ? ఐనా మొక్కు నాకేగానీ వాడికి కాదుగా-!"

ఆరిందాలా కళ్ళు తిప్పుతున్న రాధ, సరోజని బలవంతంగా లేవదీసింది.

"లే లే-కాస్త టిఫిన్ నోట్లో పడేసుకుని ప్రయాణానికి తయారవు. ఇరవైనాలుగ్గంటలూ రోగులతో చుట్టుకుంటే పుణ్యమా పురుషార్థమా ?"

. సోఫా వెనుకకు వాలిన భాస్కర్ రాధ పెద్దరికాన్ని చూడలేనట్లు కళ్ళు మూసుకున్నాడు.

"కష్టంరాధీ--ముందు నోటీస్ లేకుండా రెండు[illegible]లు హాస్పిటల్ వదిలి రావాలంటే"

"ఏమౌతుందేం—ఈ ఊళ్ళో నువ్వొక్కత్తెవే డాక్టరువా ? నువ్వు లేనప్పుడు జనాలు బ్రతకలేదా ? నువ్వు లేకపోతే బ్రతకరా ?"

"అదికాదే—!"

సరోజ మాటను మధ్యలోనే త్రుంచేసింది రాధ.


"అదీలేదూ ఇదీలేదూ—ఈ ఊబిలోంచి ఒక్కరోజైనా బైటకొచ్చి హాయిగా వుండా లని వుండదేం నీకు ? మనమెంత గొప్పవాళ్లమైనా దేముడి సహాయం మనకి వుండి తీరాలి" పట్టుదలగా అంటున్న రాధని మౌనంగా చూస్తూ వుండిపోయింది సరోజ.

"బాధ్యతలను వదిలి అంతదూరం తనని చూడటానికి వెడితేనేగాని దేముడి సహాయం మనకు వుండదంటావా రాధా!"

మనసులోని మాటని పైకి అనలేక పోయింది సరోజ. కదలక తప్పలేదు. రాధ కోరిక తీర్చటంలో న్యాయం వుందనిపించింది. తనతో వెళ్లాలని — ఎంతో దూరం నుంచి ఎంతో సరదాగా వచ్చిన రాధని—నిరాశ పరచటం అన్యాయంగా కన్పించిది.

ప్రతిదానికీ తనతో లంకె పెట్టుకునే రాధ కోరికల్ని పేటినీ తీర్చలేదు తను. ఎంతో నమ్మకంతో వచ్చిన రాధని భర్త ముందే చిన్నబుచ్చటం తన ప్రకృతికే విరుద్ధం.

అందుకే తనకు తెల్సిన డాక్టర్‌కి ఫోన్ చేసి ఇవాళ ఆపరేషన్‌చేసిన కేసునీ—తొందర లేని మరో మూడు కాన్పుకొచ్చిన కేసుల్ని వప్పచెప్పి నిశ్చింతగా బయలుదేరటానికి సన్నాహాలు చేసుకుంది సరోజ.



ఆ రాత్రంతా రాధ సరోజని నిద్రపోనివ్వ లేదు. భాస్కర్ మంచి తనాన్ని, పిల్లల అల్లరినీ, తన వైభవాన్నీ—దాన్ని సరోజ కూడా అలవర్చుకునే సూత్రాలనూ తెల్ల వార్లూ చెపుతూనే వుంది.

తెల తెల వారుతుంటే రాధా సరోజా ఉత్సాహంగా సామాన్లన్నీ కారులో చేరేసి మఫ్లరు చుట్టుకుని క్షణాలమీద తయారై పోయారు.

రాధ సంతోషం చూస్తుంటే సరోజ గుండెలు తృప్తితో నిండిపోయాయి.

సరోజ ఆనందం చూస్తుంటే రాధ హృదయం గర్వంతో ఉప్పొంగి పోతోంది.

ఇద్దర్నీ ముచ్చటగా చూస్తున్న భాస్కర్ స్టీరింగ్‌మీద చెయ్యి వేస్తూ నవ్వుతూ అన్నాడు.

"అంతా బాగానే వుంది కానీ స్నేహితురాళ్లిద్దరూ కలిసి నన్ను మర్చిపోయారంటే అసలే శలవు లేని మనిషిని అవుట్పై పోతుంది. మీ ఇద్దరికీ అంటే అడిగే బాస్ లేడు"

రాధ నవ్వుతో శృతికల్పిన సరోజ నోరు టక్కన మూతపడింది.

కను బొమ్మలు ముడిచిన రాధ చివ్వున వెనుకకు తిరిగింది. నడిచివస్తున్న శవంలాంటి ఆకారం చేతిలో చావుకి సిద్ధంగా వున్న స్త్రీ కళేబరం.

క్షీణించిన అతని గొంతులో అపశృతులు పలుకుతున్న గుండెనిండిన ఆవేదనా — గుండెలు చీల్చే మృత్యు భీతి—

బక్కచిక్కిన కుక్క పిల్లల్లా ఓపిక లేకుండా శోకాలు పెడుతున్న దరిద్రం ఈనిన పిల్లల ఆర్తనాదాలు.

వింటూనే—చూస్తూనే — చటుక్కున డోరు తెరిచి ముందుకు దూకింది సరోజ.

రాధ బిక్కమొహం వేసి, భాస్కర్ వైపు చూసింది.

"అమ్మా తల్లీ ఇంటిదాని పేనం. ఇంటి దీపం ఆరిపోతావుంది. రచ్చించు తల్లీ ... నాతల్లీ రచ్చించు—"

సరోజ పాదాలకు ఆ కళేబరం చల్లగా తగిలింది.

ముందుకు వొంగి ముంజేతిని అందుకున్న సరోజ, పరిస్థితిని అర్థం చేసుకుంది.

ఎక్కిళ్ళ మధ్య అతని కథనం వింటూనే సర్వం అర్థంచేసుకుంది. అమెకి కడుపులోనే ట్యూబ్ పగిలి గర్భం విచ్ఛిన్నమైపోయింది.

....అందరిలో గుడివుంది!

షాక్‌లో వున్న ఆమె చావుకి వెంట్రుకవాసి దూరంలో వుంది. ఏమాత్రం ఆలస్యం చెయ్యకూడని ఎమర్జన్సీ కేసది.

అయోమయంగా చూస్తున్న సరోజకు నిస్సహాయమైన ఆమె భర్త బీద చూపులు ఈటెల్లా గుచ్చుకుంటున్నాయి.

తల్లికోసం అలమటిస్తున్న ఆపసిపిల్లల చూపుల్లో వాళ్ళకేఅర్థంకాని తనపైని ఆశ—ఆరాధనా లీలగా కన్పిస్తూ సరోజ రక్తాన్ని మరిగిస్తోంది.

"అడుక్కునే పేదముండా వోళ్ళం- దర మాసుపత్తిరికి తూగలేనోళం, తల్లీ... పేనాల మీద తీసి అందరికీ వొకటే పేనాల విలువ అందరికీ వొకటే—పల్లని తల్లీవని నీ పాదాల కాడవేశాను ... నన్నూ, పిల్లలనీ రచ్చించు తల్లీ ...!"

ఇంటింటి చిట్కాలు

బట్టలమీద పొరపాటున 'పెయింట్' మరకలైతే వెంటనే టర్పెంటైన్ రుద్ది ఆనక సబ్బుతో ఉతకాలి

* * *

అరటికాయ ముక్కలు తరిగితే చేతులు నల్లగా అయిపోతాయి అని బెంగ పడకండి. చేతులకి 'నూనె' రాసుకొని తరగండి.

* * *

కందగడ్డ కూరకి దురద పోవాలి అంటే అరకిలో కందకి యాభై జామిఆకులు చొప్పున వేసి వుడికిస్తే సరి దురద పోతుంది అంటారు.

— ఎస్. భువనేశ్వరమ్మ.

అతని కన్నీళ్లు కాలిన ఇనుములా పాదాలను కాల్చేస్తున్నాయి.

పిచ్చిగా తలతిప్పి చూసింది సరోజ.

భాస్కర్, రాధల ఆకారాలు అస్పష్టంగా కన్పిస్తున్నాయి. స్పష్టంగా చూడలేని సరోజ తలవాల్చుకుంది. ఎంతో సరదా పడుతున్న ప్రాణమిత్రురాల్ని నిరాశపరచనా?

కటిక పేదల కన్నీళ్ళు తుడవనా?

ఈసారి వెళ్ళలేకపోతే మళ్ళీతనకీ అవకాశం రాదు. ఆలస్యం చేద్దామన్నా భాస్కర్‌కి శలవులేదు ఇప్పుడె వెళ్ళిపోవాలి.

కానీ—

ఏమాత్రం ఆలశ్యం చేసినా—నిండు పాణం దక్కదిక్కడ. పేలికలు వ్రేళ్లాడుతున్న వాళ్ళనుంచి — ఆశించే ప్రతి ఫలం మాట టుంచి— ఇప్పుడు జరగబోయే ఆపరేషన్‌కి—కొన్ని వందలు ఖర్చవుతుంది, రక్తంతో సహా.

అన్నీ తనే స్వయంగా పెట్టుకోవాలి. తప్పదు. అటు తన సుఖాన్ని వొదులుకుని—స్నేహితురాల్ని చిన్నబుచ్చి స్వంత డబ్బు కొన్ని వందలు పెట్టి...ఆపరేషన్ చెయ్యాలంటే!

సరోజ తల తిరిగి పోతున్నట్లనిపించింది.

"భగవాన్! ఏం చెయ్యను? ఏం చెయ్యను? ఇప్పుడేం చెయ్యాలి?"

పగిలిపోతున్న తలను అరచేతుల మధ్య నొక్కుతూ నిలబడిపోయింది.

"సరూ— ఏమిటింకా ఆలోచిస్తున్నావ్—ఊళ్ళో డాక్టర్లే లేరా? ఒక్కనిముషం ఆలశ్యంగా వాళ్లొచ్చారనుకో!"

"అప్పుడు ఇంటిదాని పేనాలే పోయేవితల్లీ—ఇంకే డాక్టరూ- ఈ యమ్మలా ఆలోసించదు. సూడదు. ఆ దేవుడే ఈ తల్లి రూపేనా సేనా మార్లు మమ్మలని-ఆదుకున్నాడు."

"ఆదేముడే...ఆ దేముడే—"

అస్పష్టంగా గొణుక్కుంటున్న— సరోజకి కర్తవ్యం స్ఫురించింది.

చావుకు దగ్గరౌతున్న ఆ అసహాయ శరీరంలో, తన లోనే దైవాన్ని వెతుక్కుంటున్న ఆ నిరుపేదల కళ్లలో దైవత్వం మెరుపులా కన్పించింది.

"ఇప్పుడు తిరుపతి వెళ్లినా—కొన్నివందలు ఖర్చవుతాయి— పోనీ ఆ డబ్బుతోనే ఈ ఆపరేషన్ చేస్తే...!"

ఒక నిశ్చయానికి వచ్చిన సరోజ కళ్ళు అంతులేని తృప్తితో వెలిగాయి. మస్తిష్కంలో పట్టిన మేఘాలు క్షణంలో పటాపంచలయాయి.

* * *

ఆపరేషన్ జయప్రదంగా పూర్తిచేసిన సరోజ తృప్తిగా టేబిల్‌మీద తల వాల్చుకుంది.

ఇప్పుడు తను ఖర్చుపెట్టిన డబ్బు సద్వినియోగమైనట్టు గుండెల్లో గంటలు —గుడి గంటల్లా మధురంగా మ్రోగుతున్నాయి.

"ఇంక సరూతో పయాణం పెట్టుకో కూడదు బాబూ- తనకి దేముడ్ని చూసే

దేశంలో తపాలా సౌకర్యాలు

మనకు స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత దేశంలో పోస్టాఫీసుల సంఖ్య అయిదురెట్లు పెరిగింది. స్వాతంత్ర్యం వచ్చినప్పటికి దేశంలో కేవలం 22,116 పోస్టాఫీసులు మాత్రమే ఉండేవి కాగా ఈ సంవత్సరం మార్చి 1వ తేదీ నరికి వాటి సంఖ్య 1,16,991కి పెరిగింది. వీటిలో 1,05,289 పోస్టాఫీసులు గ్రామ ప్రాంతాలలోను, 11,453 పోస్టాఫీసులు పట్టణప్రాంతాలలోనుఉన్నాయి. ప్రస్తుతం దేశంలో 18 సంచార తపాలా కార్యాలయాలుకూడా ఉన్నాయి. రాత్రివేళలలో పనిచేసే పోస్టాఫీసులు 131 ఉన్నాయి.


1947 లో ప్రతి 146 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంగల ప్రాంతానికి, 16,134 మంది జనాభాకూ ఒక పోస్టాఫీసు ఉండగా ప్రస్తుతం ప్రతి 27.37 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంగల ప్రాంతానికి, 4,687 మంది జనాభాకూ ఒక పోస్టాఫీసు ఉంది. 1947 లో సగటున 30 గ్రామాలకు ఒక పోస్టాఫీసుమాత్రమే ఉండగా ఇప్పుడు సగటున ప్రతి 6 గ్రామాలకు ఒక పోస్టాఫీసు ఉంది.

మన దేశంలో గల రాష్ట్రాలన్నిటిలోకీ పెద్దదయిన ఉత్తర ప్రదేశ్ పోస్టాఫీసుల సంఖ్యలో ప్రథమ స్థానం ఆక్రమించగా ఆంధ్ర ప్రదేశ్ ద్వితీయ స్థానం వహిస్తున్నది. ఉత్తర ప్రదేశ్‌లో 14,583, ఆంధ్ర ప్రదేశ్ లో 14,049, తమిళనాడులో 10,859, మహారాష్ట్రలో 9 413, బీహారులో 9,110 పోస్టాఫీసులు ఉన్నాయి. అయితేనేం ఉత్తరాలు ఆలస్యంగా అందటం రానురాను ఎక్కువై పోతున్నది కదా!

అదృష్టంలేదు...మనమెంత ప్రయాసపడితే మటుకు ఏం ప్రయోజనం ?

అన్నట్లు బుజ్జిగాడు పదినగార్ని ఏమేడిపిస్తున్నాడో ఏమిటో పసివాడికి నీళ్ళు కొత్తచేస్తాయని లేలేదుకానీ—పోనీ వాళ్ళి తీసుకువచ్చినా బావుండిపోను వింటున్నారా ?"

అం తిప్పని భాస్కర్ చేతిలో కాసు పెల్లగా దూసుకుపోతుంటే మౌనంగా కొంతసేపు చూసి ఇంక మాట్లాడేదేమీ లేనట్లు కళ్ళుమూసుకుని వెనుకకు వాలింది రాధ.



* దేవీ కటాక్షం *

దేవుని మనస్సు కంటే దేవి మనస్సు మెత్తనిది. ఎంతో సాధేయ పడితేనేగాని భగవంతుని మనస్సు కరగదు. కాని, భక్తుని ప్రార్థనకే దేవి మనస్సు నవనీతం వలె కరిగిపోయి, భక్తుని కోరికను సఫలం చేస్తుంది.

చెరలో యాతనలు పడుతున్న రామదాసు శ్రీరామునికి మొర పెట్టుకొనగా ప్రయోజనం కానరాలేదు తర్వాత సీతమ్మను ప్రార్థించగా, ఆమె మనస్సు కరిగి రాముని హెచ్చరించిన తర్వాతనే రామదాసుకు బంధన మోక్షం కలిగింది. శ్రీరామకృష్ణ పరమహంస దక్షిణేశ్వరంలో కాళీమాతను పూజించి, ఆమె అనుగ్రహం వల్లనే తన తపస్సాధనకు తగిన ప్రతిఫలాన్ని పొందినట్లు అందరికీ తెలుసును.

లోకంలోని పద్ధతి కూడా దీనికి అనుగుణంగానే ఉంటున్నది. ఏ విషయంలోనైనా సరే, పురుషునివల్ల కార్యం జరగకపోతే స్త్రీ మూలంగా దానిని సులభంగా సాధించవచ్చును. దీనికి ఒక ఉదాహరణం—

సంపన్నుడైన ఒక బట్టల వర్తకుడు ఉన్నాడు. వారి యింటి పురోహితుడు ఒక బీద బ్రాహ్మణుడు. ఒకప్పుడు ఆ పురోహితుడికి, తన విలువైన పుస్తకాలు కట్టుకోడానికి ఒక గజం గుడ్డ కావలసి వచ్చింది అతడు ఆ వర్తకుని యింటికిపోయి, ఆయనను అడుగగా లోభియైన ఆ వర్తకుడు "అయ్యా! ఒక గంటకిందట అడిగి వుంటే మీరు కోరిన గుడ్డ యిచ్చి వుండేవాణ్ణి. ఇప్పుడు అలాటి గుడ్డలు లేవు. ఉన్నప్పుడు తప్పకుండా యిస్తాను. అప్పుడప్పుడు జ్ఞాపకం చేస్తూ వుండండి" అని అంటూ తన అంగడికి వెళ్లిపోయాడు.

పురోహితుడు తనభర్తను ఏదో అడగటం, అతడు ఏదోచెప్పి అంగడికి వెళ్లిపోవడం వర్తకునిభార్య యింటిలోపలనుంచే గమనించి నిరాశతో వెళ్లిపోతున్న పురోహితుని పిలిపించి "స్వామి! మీరు వచ్చిన పని ఏమిటి ?" అని ప్రశ్నించింది అతడు తనకోరికనూ, వర్తకుని సమాధానాన్నీ తెలియజేశాడు. ఆమె "మీరు ఇంటికి వెళ్లండి. రేపు ఉదయానికి మీ యింటికి మీరు కోరిన వస్త్రం వస్తుంది" అని చెప్పి పంపివేసింది.

రాత్రి పొద్దుపోయాక కొట్టు మూసి ఆమెభర్త ఇల్లు చేరుకున్న వెంటనే ఆమె "నాకు మూడుగజాల మంచిగుడ్డ, విలువైన దోవతులు రెండు కావాలి. వెంటనే తీసుకు రండి" అన్నది. 'ఉదయాన్నే తీసుకువస్తాను' అని అతడు అంటే "వీలు లేదు. ఇప్పుడే కావాలి. ఇప్పుడు ఇవ్వకపోతే మరి అక్కరలేదు" అని గట్టిగా చెప్పింది. ఆమెమాటకు ఎదురాడలేని ఆ వర్తకుడు వెంటనే బజారు వీధికిపోయి, కొట్టు తెరిచి వాటిని తీసుకొనివచ్చి భార్యకిచ్చాడు. "ఎందుకు ?" అని ప్రశ్నించనైనా లేకపోయాడు.

వర్తకుని భార్య మర్నాడు ఉదయం వాటిని ఒక చీటీతో కూడా ఆ పురోహితుని యింటికి పంపింది. ఆ చీటిలో ఏమున్నదంటే — "స్వామీ! ఇకమీద మీకు ఏమి కావలసినా మా యజమానిని అడగవద్దు. నన్నే అడగండి. అడిగిన వెంటనే తప్పకుండా మీ కోరిక నెరవేరుతుంది" అని.

(గత సంచిక తరువాయి)

తను కలలోనైనా ఊహించని రీతిలో శ్యామల మాట్లాడుతూండటంతో అవాక్కయిపోయాడు ప్రకాష్ ... గోపాలరావుకు అంతా అగమ్యగోచరంగా ఉంది.

"ఇదే నీ నిర్ణయమా శ్యామలా ?" — ప్రకాష్ పౌరుషంగా లేచి అడిగాడు.

"బాగా ఆలోచించుకో అమ్మా ... ఇటువంటి విషయాల్లో తొందరపడితే తర్వాత జీవితాంతం బాధపడవలసి వస్తుంది..." గోపాలరావు హెచ్చరించాడు

అయినా చలించలేదు శ్యామల.

"ఈ విషయంలో నా నిర్ణయం మారదు ప్రకాష్...నాన్నగారూ, మీరిక నన్ను బలవంతం చెయ్యకండి... నేనూ ఒక వ్యక్తినే... నాకూ ఒక వ్యక్తిత్వం ఉంది... దాన్ని నిలబెట్టుకోవటం కోసమే నేనీ విధంగా ప్రవర్తించవలసి వస్తోంది.."

—శ్యామల చివరి మాటలు విని ఎవరికీ చెప్పపెట్టకుండానే వెళ్లిపోయాడు ప్రకాష్.

"అంది వచ్చిన చక్కటి అవకాశం వదులుకున్నావ్ శ్యామూ ... నీ కిక భవిష్యత్తు ఉంటుందని నేననుకోవటం లేదు...ముచ్చటగా ముగ్గురు మగ బిడ్డలనుకొంటే— నాకు మనశ్శాంతి లేకుండాచేసి తలోదారీ వెళ్లిపోయారు వాళ్లు...ఒక్కగానొక్క ఆడపిల్ల— నీ బ్రతుకేమో ఇలా తయారయింది...ఏదేమైనా నిన్ను తిరిగి కాలేజీకి పంపలేను ఈ పరిస్థితిలో... మరి నీ భవిష్యత్తు ఏమిటో నీవే నిర్ణయించుకో..." అన్నాడు గోపాలరావు కటువుగా. తనీవిధంగా అంటే శ్యామల ప్రకాష్‌నుగురించి పునరాలోచిస్తుందేమో, అది పట్టు వదిలితే తను వెళ్లి అతడికాళ్లు పట్టుకొనైనా పెళ్లికి వప్పించవచ్చుననుకున్నాడు లోలోపల.

"నన్ను కాలేజీకి పంపటం ఇష్టంలేకపోతే మానె, నా పెళ్లి చూడటమే మీకు ముఖ్యమనుకుంటేనూ మరో సంబంధం చూడండి. మిమ్మల్ని నా కన్నతల్లి దండ్రిగా గౌరవించే పక్షంలో ఏ రెండవ సంబంధం వాణ్నయినా చేసుకుంటాను ఆనందంగా." తన నిర్ణయం చెప్పి తండ్రి ముందు నిలబడలేక లోపలకు వెళ్లింది శ్యామల.

"ఏమిటే...వాకిట్లో అంత సేపు ఎవరు మాట్లాడుతున్నది... మన యింటికెవరైనా వచ్చి వెళ్ళారా?"—అంతకుముందే నిద్రలేచిన కామేశ్వరి అడిగింది.

ఈ సంఘంలో కుటుంబమే ఇది!

అన్నపూర్ణ

"ప్రకాష్‌వచ్చి వెళ్ళాడమ్మా" అంది శ్యామల. అంతకు మించి వివరాలు ఆమె అడగనూ లేదు ఆమె చెప్పనూ లేదు.

ఆ రోజు సాయంత్రం పని కట్టుకొని వచ్చాడు కోదండం గోపాలరావు ఇంటికి.

"ఏవోయ్ కోదండం... ఏమిటిలా పనిమీద వచ్చావ్?"—లేని ఉత్సాహాన్ని తెచ్చుకొని అడిగాడు గోపాలరావు.

"ఊరికే...ఎలా ఉన్నారో చూసిపోదామని" అంటూ ప్రక్కనే ఉన్న కుర్చీలో కూర్చున్నాడు కోదండం. తన మనసులో మాటను సమయం చూసి బయట పెట్టాలనుకున్నాడు.

తనని ఎంతో అభిమానించే ఒక్కగానొక్క కోదండంతో కాసేపు కబుర్లాడటానికి గోపాలరావు ప్రాణం లేచివచ్చింది.

వాళ్ళసంభాషణ మధ్యలో జరిగిపోయిన దుస్సంఘటనల ప్రస్తావన వచ్చింది. గోపాలరావు కంటనీరు పెట్టుకున్నాడు. కోదండం ఓదార్చాడు.

చివరకు తన కూతుర్ని ప్రకాష్ చేసుకోవటానికి పెట్టిన నిబంధనలు. అందుకుశ్యామల వ్యతిరేకించిన తీరు అంతా వివరించి చెప్పాడు గోపాలరావు కోదండాన్ని తన ఆత్మీయుడిగా భావించి.

"మీ అమ్మాయి మంచిపనేచేసింది గోపాలరావుగారూ!... తమ బిడ్డల అచ్చట ముచ్చట చూసుకోవాలని ప్రతి తల్లి దండ్రులకు, తమ అమ్మనాన్నలను చూసుకోవాలని బిడ్డలకు ఉండటం సహజం...అలాంటిది ఆ నిబంధన లేమిటి? అయినా మీరు పనికిరాని వాడికి మీ అమ్మాయి మాత్రం ఏలా పనికొస్తుంది వాళ్ళకు?" అంటూ శ్యామలనే సమర్థించాడు కోదండం.

అతడి ఆ మాట, మంచితనం, సహృదయత చూసిన తర్వాత గోపాలరావు మనసులో తళుక్కున మెరిసిందొక ఆలోచన.

"ఆ నాడు మీ యింటికొచ్చినప్పుడు నా కోటిచెప్పావు గుర్తుందాకోదండం?" అడిగాడు

"ఏమిటి?" తెల్లబోయాడు కోదండం.

"మళ్లీ వివాహం చేసుకుంటానన్నావ్...ఆ ప్రయత్నాలు ఎంతవరకు వచ్చాయ్?" కోదండం సిగ్గుగా తలవంచు కొన్నాడు.

"నాకు మళ్లీ పెళ్లి జరగటం—అది అనుకున్నంత తేలిక కాదనిపించింది."

"ఏం ?"

"మొన్న మొన్నటివరకు నా ప్రవర్తనే అందుకు కారణం... తెలియని వాళ్లు పిల్లని స్తామని వస్తున్నా నన్ను గురించి తెలిసిన వాళ్లు కాదని చెడగొడుతున్నారు..."

"నేను చెప్పేడు మాటలు వినను... ఒకళ్లను లక్ష్య పెట్టను... మా అమ్మాయి నిస్తాను చేసుకో కూడదూ ?"

కోదండం ఇది కలా నిజమా అన్న దిగ్భ్రమలో పడిపోయాడు.

గోపాలరావు అతడి వైపే చూస్తూ ఆలోచిస్తున్నాడు...

మొదటి భార్య మళ్లీ పెళ్లి చేసుకుందని చెప్పాడు కోదండం. ఆమెతో ఏ పేచీ లేదతడికి. అంత వయసు మీరినవాడూ కాదు... వెనకటి దిగుళ్లలో అతడు కొన్ని దురలవాట్లకు గురైనా ఇప్పుడవి తగ్గిపోయినయ్... హృదయమూ మంచిది. తన కుటుంబమంటే సాను భూతి. తనంటే గౌరవం—అమ్మాయికి నచ్చుతాడు కోదండం తప్పక...తమకుఇంతకు మించి కావలసింది మాత్రం ఏముంది ?

"ఏమంటావ్ కోదండం?"

"మీరు తెలిసీ తెలిసీ నాకిచ్చి చేయటానికి సిద్ధపడుతున్నారా మీ అమ్మాయిని ?"

"ఏం?నువ్వు మానవత్వం ఉన్న మనిషివి కోదండం... మా అమ్మాయి కోరుకొనే లక్షణాలు నీలో ఉన్నాయ్... మా శ్యామల కూడా నిన్ను తప్పక చేసుకుంటానంటుంది... నాకు నమ్మకమే..."

"ఆమె స్వచ్ఛందంగా అంగీకరిస్తే అలాగే. తప్పితే మీ అమ్మాయిని ఈవిషయంలో వత్తిడి చేస్తే నేను ఒప్పుకోను...ఎందుకు ఇంత నిక్కచ్చిగా మాట్లాడుతున్నా నంటే గతంలో ఒక అనుభవం పొంది ఉన్నాను నేను..."

"అలా నీవేం భావించుకోవద్దు... కావాలంటే మా శ్యామలనే పిలుస్తాను...నీముందే విషయం తేల్చేస్తాను..." అని శ్యామలను పిలిచాడు గోపాలరావు.

గది మొత్త దగ్గరే నిలబడి ఉంది శ్యామల అంతవరకు...కోదండం వచ్చింది మొదలు వాళ్లిద్దరి మధ్యజరిగిన సంభాషణ మొత్తం ఆమె వింది... అలాగే తండ్రి పిలవగానే అక్కడకు వచ్చింది.

కోదండం ముందే అతణ్ణి చేసుకోవటానికి ఒప్పుకొంది శ్యామల.

దానిమీద ఎవరూ ఇతరంగా ఏం మాట్లాడనవసరం లేకపోయింది.

చివరకు కోదండం. "అసలు నేనిక్కడకు

జరిగిన కథ: 8 గోపాలరావు కామేశ్వరిల సంతానం రాము, కృష్ణ, శ్యామల, మధులు. స్నేహితుల ప్రవర్తన వల్ల పేకాట మానుకుంటాడు గోపాలరావు. తన బాధ్యతారహితమైన ప్రవర్తన వల్లే పిల్లలు పెడ త్రోవ పట్టారని గ్రహిస్తాడు గోపాలరావు. తండ్రితో ఘర్షణపడి ఇంట్లోంచి వెళ్లిపోయిన రాముడు పాత పుస్తకాల షాపు పెట్టుకుంటాడు. శ్యామలని పెళ్లి చేసుకోవటానికి ప్రకాష్ అంగీకారంతెల్పుతాడు. తాను విప్లవవాదులతో కలిసి తిరగడం మానలేనని తండ్రికి తెలియచేస్తాడుకృష్ణ. రాము శాంత అనే సానిదాన్ని సర్వస్వంగా నమ్ముకున్నందుకు విచారిస్తాడు గోపాలరావు. ప్రకాష్ తండ్రి సుందరరావు వచ్చి శ్యామలకి వేరే సంబంధం చూసుకోమని చెప్తాడు. మధు ఇంట్లోంచి పారిపోతాడు. దోపిడి, హత్యానేరాలపై కృష్ణను అరెస్టు చేస్తారు. ప్రకాష్‌తో శ్యామల పెళ్లికి అంగీకరిస్తారు సుందరరావుగారు. శాంత మూలంగా హత్య చేయబడతాడు రాము. పెళ్లికి ప్రకాష్ పెట్టిన షరతులకు అంగీకరించదు శ్యామల.

వారఫలం

మహేష్

11-7 1975 శుక్రవారం మొదలు
17-7-1975 గురువారం వరకు

మేషం :— వృత్తిలో ఆదాయం బాగుంటుంది. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. పోటి వారితో మాటపట్టింపులు తగవు. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో మీ ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. దైవ కార్యాలు నెరవేరతాయి.

వృషభం :— ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు. స్త్రీలకు—బంధు మిత్రులను కల్సుకొంటారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

మిథునం :— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. మీ మంచితనమే మీకు యిబ్బందిని కలిగిస్తుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్త్రీలకు —ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

కర్కాటకం:— మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సానుకూల్యంగా ఉంటుంది. స్త్రీలకు- కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

సింహం :— వృత్తి వ్యాపారాల బాగుంటాయి. బంధు మిత్రులను కల్సుకొంటారు. ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. ప్రయాణాలు ఫలిస్తాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కన్య :- ప్రయోజనంలేని శ్రమకలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం మధ్యలో ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

తుల :— వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం మధ్యలో చికాకులు యేర్పడతాయి. వృత్తిలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు.. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల చెరిగి బాగుంటాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుండదు. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

వృశ్చికం — వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారం ఆఖరులో మీ ప్రయత్నాలకు **ఆటం**కాలు వస్తాయి. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

ధనుస్సు:— ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. ఉద్యోగంలో గౌరవం లభించగలదు. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. బంధువులకు సహాయం చేస్తారు.

మకరం :— మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. పోటివారిలో గౌరవం బాగుంటుంది.

కుంభం :- మీ ఆలోచనలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వారంమధ్యలో ఆందోళన కలుగు తుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం ఆఖరులో మీ కార్యక్రమాల్లో అనుకూలత లభిస్తుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. శుభకార్యాల విషయంలో అభివృద్ధిని సాధిస్తారు.

మీనం :— అనవసరమైన సందేహాలు కలుగుతాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం ఆఖరులో చేజిక్కిన అవకాశాలు. కూడా జారిపోవచ్చును. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు.

వచ్చిన విషయం వేరు'' అన్నాడు. అటుపై గోపాలరావు అడిగిన మీదట ఆ విషయం ఏమిటో బయట పెట్టాడు అతడు

అదేమిటంటే తమ ఆఫీసులో త్వరలో ట్రాన్స్‌ఫర్‌లు జరుగబోతున్నట్లు తెలియటం... ముఖ్యంగా గోపాలరావుకు స్థానచలనం కలగబోవటం.. అందును గురించి డైరెక్టరేట్‌లో ప్రయత్నాలు పెద్దగా జరగటం ...

ఇంత కాలమయింది తనీఊరు వచ్చి... ఇక్కడే తన బిడ్డలు పెరిగి పెద్దవాళ్ల య్యారు ... ఇక్కడే వాళ్లు తలోదారి అయ్యారు ... చివరకు ఇక్కడే తన కూతురు పెళ్లిచేసి — తను ఎక్కడికో వెళ్లిపోవటం...

అద్దె ఇల్లయినా ఇది స్వగృహంగానే ఉంది ఇంత కాలం ... ఇంటివారు హైదరాబాదులో ఉంటున్నారు ... ఏ నెలకి ఆ నెల అద్దె తను మనియార్డరు చేసేవాడు ... ఇటువంటి

ఈ సంఘంలో కుటుంబమే ఇది !

సౌకర్యం ఇంక మరో ఊళ్లో దొరుకుతుందా ?...శ్యామల కూడా దగ్గరలేకపోతే... రాముడు ... పరాయి చోట ... అదేమయి పోతుందో ?

— కోదండం వెళ్లిపోయాక కూడా ఆలోచిస్తూనే ఉన్నాడు గోపాలరావు.

*

రైల్వే ప్లాట్‌ఫారం జనం రద్దీతో కిటకిటలాడుతోంది.

''మిమ్మల్ని మరీ ఇంత దూరానికి వేస్తారని అనుకోలేదు మామగారూ. తీసుకువెళ్లి శ్రీకాకుళం వేశారు... మన బాస్‌కు మిమ్మల్ని వదులుకోవాలని లేదు... ప్రత్యేకించి ఈ పని మీదే ఆయన హైదరాబాద్ డైరెక్టరేట్‌కు వెళ్లి వచ్చారట ... అయితే అవతలవాళ్ల పలుకుబడే పనిచేసింది ... ఈ ఊళ్లో ఒక పెద్దమనిషే మీ బదిలీకి పట్టుబట్టిసట్లు చెప్పారట అక్కడవాళ్లు'' అన్నాడు కోదండం.

కామేశ్వరి, శ్యామల ఇద్దరూ రైల్లో కూర్చుని ఉన్నారు కోదండంతో శ్యామలకు పెళ్లయి దాదాపు ఒక నెల అయింది. ఆ కొత్త ఊరికి నాన్నవాళ్లలో వెళ్లి నాలుగురోజులు ఉండి వస్తాను అని శ్యామల అంటే సరే నన్నాడు కోదండం...గోపాలరావు ఇంకాప్లాట్ ఫారంమీదే ఉన్నాడుఅల్లుడితో మాట్లాడుతూ.

''ఈ ఊళ్లో నా బదిలీకి పట్టుబట్టిన పెద్ద ఎవరో నాకు తెలుసు కోదండం ... అతడు ప్రకాష్ తండ్రి సుందర్రావు...పోనీలే, ఏ దెందుకు జరుగుతుందో మనకు తెలియదు కద ? ... అమ్మాయిని తీసుకువెళ్లటానికి వచ్చేటప్పుడు మరీ రెండు రోజులే సెలవు పెట్టకు ... ఓ పది పదిహేను రోజులు

ర్యవధి తీసుకొని రా ... అక్కడ నేను చూసొచ్చాగా — మంచి సౌకర్యం కల ఇల్లే దొరికింది...'' అన్నాడు. అతడు ట్రాన్స్‌ఫర్ ఆర్డరు వచ్చాక శ్రీకాకుళం వెళ్లి అక్కడ ఆఫీసులో జాయినింగ్ రిపోర్టిచ్చి ఇల్లు వాకిలీ చూసుకొని ఫ్యామిలీని తీసుకొని వెళ్లటానికి వచ్చాడు. సామానంతా కట్టలు కట్టి పార్శిల్ వ్యానులో వేశారు ...

''అలాగే మామగారూ''అన్నాడుకోదండం.

''మన కృష్ణ విషయం ఏ సంగతీ ఉత్తరం వ్రాయి ... చచ్చిపోయాడనుకున్న ఆ భూస్వామి చివరకు బ్రతికాడట కద?... శిక్ష తగ్గవచ్చు'... కోర్టు విచారణ ముగిశాక మాత్రం నాకు తెలియబరచు ... నాకు కాక పోయినా ముఖ్యంగా మీ అత్తగారికి కొంత మనశ్శాంతిగా ఉంటుంది ...'' —

గోపాలరావు మాటలకు తల ఊపాడు కోదండం 'అలాగే' అన్నట్లు.

శ్యామల పెళ్ళయిన మర్నాడే జైల్లో ఉన్న కృష్ణను చూడటానికి వెళ్లారు. నవదంప తులతోపాటు కామేశ్వరి, గోపాలరావు కూడా.

అసలు గోపాలరావుకు అతడి ముఖం చూడటం ఇష్టంలేదు. అయితే పెద్దకొడుకు మగాన్ని కళ్లారాచూసి మతి చెదిరిఉన్న కామేశ్వరి మనశ్శాంతికోసం అలా వెళ్ళాడు.

కృష్ణలో అంత పరితాపం లేకపోయినా తరి కడుపుకోతను అర్థంచేసుకున్నాడు కొంత. తల్లితోపాటు తనూ కన్నీరు పెట్టుకున్నాడు అతడు ... చెల్లెలి పెళ్ళివార్తవిని తనూ సంతోషించాడు.

ఇపుడు కృష్ణ మురాపై డిస్ట్రిక్ట్ కోర్టులో విచారణ జరుగుతోంది...

రైలు యింజన్ కూతవిని తన కంపార్టు మెంటులోకి ఎక్కి డోరు దగ్గర నిలబడ్డాడు గోపాలరావు.

ట్రెయిన్ చివరి కంపార్టుమెంటు తనను దాటి వెళ్ళిపోయేవరకు చెయ్యి వూపుతూనే ఉన్నాడు కోదండం ... ఇక రైలులో—

రాముడు ఎలాగో లేడు. మధు పత్తాలేడు మిగిలినవాడు కృష్ణ... ఎప్పుడైనా తమ కళ్ళ క్కనిపించే మగబిడ్డ అతడే ... 'వాడికి తక్కువ జైలుశిక్ష పడేలా చూడు భగవాన్' —చట్టాలు అన్నీతెలిసి ఉండీ అవివేకంలోకి దిగజారుతున్నాడు గోపాలరావు. కడుపుతీపి అంటే అదేనేమో !

[అయిపోయింది]

పత్రికా డైరీ

జాతరలో కొట్లాట—9 మంది మృతి.

ఒంగోలుకు 50 కిలో మీటర్ల దూరంలో వున్న కనిగిరిలో మే 30 వ తేదీన హో అమ్మవారి జాతరలో రెండు పక్షాల వారికి జరిగిన ఘర్షణలో పోలీసు జోక్యం కలుగ జేసుకుని భాష్పవాయువు ప్రయోగించిందట. దాంతో ఆ రెండు పక్షాలూ ఒకపై పోలీసు మీద విరుచుకు పడ్డారట. ఆ దెబ్బకు తట్టుకోలేని కొందరు కానిస్టేబుల్సు, హో ఇనస్పెక్టరు, దేవాలయంలో దూరి, తలుపు వేసేసుకున్నారట. చేసేదిలేక జనం ఆ తలుపులకు నిప్పంటించే సరికి ఇద్దరు కానిస్టేబుల్స్ లోపల కాలి, మలమల మాడి చనిపోయారట. పోలీసుబలగం మరింతవచ్చి కాల్పులు సాగించిందట. మొత్తానికి హో ఏడుగురుజనం కాల్పులకు చనిపోయారట.

శ్రీనగర్‌లో అంజాన్ దొంగలు !

పెరిషియాకు చెందిన అంజాన్ అనే ప్రదేశం నుంచి హో ఇరవై ముగ్గురు పాకిస్తాన్‌లోంచి మన దేశంలోకి ప్రవేశించి, శ్రీనగర్‌లోని హో హోటలులో ''టూరిస్టులు''గా చేరారట మే నెలలో. వీరిలో చాలా మంది ఆడవారు, పిల్లలు కూడా వున్నారట. వీరంతా పెద్ద హోటళ్లలో ఇళ్లలో దొంగతనాలు చేసి టకటక పోగుచేస్తున్నారట. ఈ విషయం అనుమానం తగిలి శ్రీనగర్ పోలీసు ఆరా తీసిందట. డిప్యూటీ ఇనస్పెక్టర్ జనరల్ మొహమ్మద్ సుల్తాను ఆ హోటలుకు వెళ్లి హో లావుపాటి ఆవిడను అనుమానించి ప్రశ్నించబోయే సరికావిడ పొడుగుపాటి కత్తి, పరుగో కర్రలోంచి లాగి ఆయన మీద విరుచుకు పడిందట. సుల్తాను గారు లాఘవంగా తప్పించుకుని ఆమెను పట్టేసి అంతతో ఆగక, ఆ గ్యాంగు మొత్తాన్ని పట్టేసి అంతతోనూ ఆగక వారు తస్కరించిన మొత్తంవస్తువులన్నీ కూడా పట్టేశారట.

ప్రేమనాటకం !

అకోలాకు చెందిన షాలిగ్రాం అనే హో యువకుడు హో హరిజన యువతిని ప్రేమించినట్టు నాటకమాడాడట. ఆ అమాయకురాలి అన్నలిద్దరూ తమ చెల్లెలిని పెళ్లాడమని అడుగడానికి షాలిగ్రాం వద్దకు వెళ్లేసరికి ఆతను వారిద్దరి కళ్ళూ పూడపీకించి మరీ పంపాడు. ఈతడికి కోర్టు వారు రెండువేల రూపాయులు జరిమానా ఏడేళ్ళ శిక్షా విధించారట. ఇతనికి సాయపడ్డ సుందర ఏసమందుగురికి తలో మూడేళ్ల శిక్షా ఐదొందలపరాధం విధించారట. ఇంతేనా!

మేలో 8 తెలుగు సినిమాల విడుదల !


ఒక్క మే నెలలో ఎనిమిది తెలుగు సినిమాలు విడుదలయ్యాయట. అనగా వారానికి రెండు సినిమాలు విడుదలయ్యాయన్నమాట. ఈలెక్కన ఏటి పొడుగునా విడుదలవుతే పరిశ్రమ తమలో తమ పోటీకి తానే భరించలేదని ప్రేక్షకులు ఏ సినిమా చూడాలో నిర్ణయించుకునే లోపుగా వుప్పెనగా సినిమాలు కుప్పలుగాపడితే పరిశ్రమ నష్ట పోతుందని హో సినిమా శ్రేయోభిలాషి అన్నారట— బేహో !

బస్సుఆపి ముగ్గుర్నిచంపి పరారైన హంతకులు

తుమ్కూరుకు చెందిన వాలారులో హో వివాహానికి శ్రీరాములు అనే ఆయన, ఆయనతో ఆయన స్నేహితులు కొందరు 29 వతేదీరాత్రి బస్సులో బయలుదేరారట. మార్గం మధ్యలో శిద్దప్ప అనే ఆయన, ఆయన హితులు కొందరు కలిసి బస్సునాపి శ్రీరాములు మొదలైన వారిని దిగమని, తుపాకులతో కాల్చి చంపేశారట. వారు మొత్తం ముగ్గుర్ని చంపి పరారై పోయారట.

కుక్కవల్ల పోయిన అంధత్వం !

లండన్ మెయిడ్‌స్టన్‌లోని హో బ్యాంకులో టెలిఫోను విభాగంలో పని చేస్తున్న లారెన్సు అనే అతనికి ఏడేళ్ళక్రితం దృష్టి కొంచెం మందగించి, రానురాను తగ్గుతూ వచ్చి నాలుగేళ్ళ క్రితం పొంతంపోయిందట.ఆయన మేడమెట్లు దిగుతూండగా పెంపుడు కుక్కనాలుగోమెట్టులో కూర్చుని వుండేసరికి అది తగిలి క్రింద పడి ఆ నాలుగు మెట్లూ దొర్లి వెళ్లకిలా పడిపోయాడట.



ఫాలాక్షుని డైరీ

పడటంలో తలకు బలమయిన దెబ్బ తగిలి, బుర్ర దిమ్మెక్కి దిమ్మ తిరిగేసరికి చూపు వచ్చేసిందట డాక్టర్లాతని కళ్ళు పరీక్షించి వో నెల రోజులు దృష్టి నిలుస్తే, ఇహ జీవితాంతం అంధత్వం పోయినట్టే అని అన్నారట. ఇదివరలో ఆయన కళ్ళు పరిశీలించిన డాక్టర్లు ఇహ జీవితాంతం అంధత్వమే అని అన్నారటా రోజుల్లో. కుక్క వల్లాయనకి అంధత్వం పోయింది. డాగ్గిడ్ వాట్డాక్టర్స్ కుడ్నాడ్యూ— యా !!

మరణానంతరం ఆరునెలలు ఉన్నఅనాధప్రేతం

లండన్‌లోని వో పెద్ద భవనంలో పై అంతస్థులో పేజ్ అనే వో విధవరాలు చని పోయిన ఆరు నెలల వరకు ఆ విషయం ఎవరికి తెలియనేలేదట. పై అంతస్థులో వున్న గదిలో ఆమె చనిపోయి వుందట. సాంఘిక రక్షణసంస్థ యిచ్చే సౌకర్యాలను ఆమె పొందలేదేమా అని ఆ సంస్థతరపున వో వ్యక్తి వెళ్లి చూస్తే తలుపే తెరుచుకోలేదట. పోలీసులా తలుపుపగలేసిచూస్తే లోపలామె చనిపోయి వుందట.

కాపీ-అవమానం — ఆత్మ హత్య.

హైదరాబాద్‌కు చెందిన శంకర్ అనే ఇరవై యేళ్ల విద్యార్థి పరీక్షహాల్లో కాపీ కొడుతుండగా పట్టుబడిపోయి, తత్ఫలితంగా డిబార్ అయ్యాడట ఈ అవమానానికి తట్టుకో లేక అతను నల్లుల మందు త్రాగి, తనువు(29వ తేదీన)చాలించాడట.

కల్తీసారా మరణాలు !


జూన్ రెండో తేదీని మద్రాసులో కల్తీ సారాయి తాగిన కారణాన్న చనిపోయినవారి సంఖ్య 34కు ఎదిగిందట. ఇంకా సుమారు 30 మందికి పైగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో "తేలని పరిస్థితి"లో వున్నారట. ఈ కల్తీసారా "ఆర్.ఎస్. మిల్లి" అనేపేరుతో ఆంధ్రప్రదేశ్ నుంచి దొంగ రవాణా అయిందట. చనిపోయినవారిలో ఎక్కువ మంది రోజుకూలీలు, మిల్లుపనివారనూ వున్నారట—పరాడవారో !

తిరుత్తణి దక్షిణకాశీనా !

తిరుత్తణికి వచ్చి దేవస్థాన ధర్మ సత్రపులో వో గది తీసుకుని మురుగపిళ్లై అనే నలభై ఏళ్ళాయన, 30 ఏళ్ళ సీతాలక్ష్మి, 14 ఏళ్ళ ముత్తురామన్, పదహారేళ్ళ రాజగోపాలన్ అనే నలుగురూ విషంత్రాగి జూన్ 6వ తేదీన చనిపోయారట. తామంతా బుద్ధిపూర్వకంగానే యీపని చేసినట్లో ఉత్తరంవ్రాసి, వారంతా సంతకాలు చేశారట. తిరునల్వేలినుంచొచ్చారట వీరు. దేవస్థానంలో చనిపోతే భగవంతునిలో కలసిపోతారనే నమ్మకమేమైనా వుందా జనులలో! ఏమో పాపం !

యువతరం

"విద్యార్థులు రాజకీయ ఉద్యమాలలో పడి మోసపోయేకన్నా, సాంఘిక దురాచారాలు నిర్మూలించే ఉద్యమాలలో పాల్గొని తమ శక్తిని సార్థకం చేసుకోవడం మంచిదని అనుకుంటాను" అని రిసెర్చి స్కాలర్ శ్రీ బోడేపూడి భాస్కరరావు అన్నారు. శ్రీ భాస్కరరావు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎం. ఏ. (ఎకనమిక్స్), ఎం. ఎస్సీ (స్టేటిస్టిక్స్) ప్యాసు అయి, యూనివర్సిటీలో రీసెర్చి స్కాలర్‌గా ఉంటున్నారు. థియేటరు ఆర్ట్సులో డిప్లొమా కూడా పొందారు.



"విద్యార్థులకి సంఘపరమయిన అవగాహన లేకుండా ఏ ఉద్యమాలలో పాల్గొన్నా లాభించేది ఉండదు" అని అతని భావన. "హిందీ, ఉక్కు ఫ్యాక్టరీ, జై ఆంధ్రా ఉద్యమాలు ఎందుకు విఫలం అయ్యాయో విద్యార్థులు ఎప్పుడూ ఆలోచించలేదు. దీనినే అవగాహన లేకపోవడం అని అంటారు" అన్నాడు.

రాజకీయ ఉద్యమాలలోనూ, సాంస్కృతిక ఉద్యమాలలోనూ పాల్గొనే అలవాటు మొదటి నుంచి ఉంది. జై ఆంధ్రా ఉద్యమంలో సమగ్ర ఆంధ్రవాది, "ప్రత్యేకాంధ్ర వలన ప్రజలకి నిజంగా లాభం చేకూరుతుందని ఎవరయినా ఋజువు చేయదలిస్తే సజీవ దహనానికి సిద్ధం" అంటూ ఆనాడుపత్రికా ప్రకటన కూడా ఆయన చేశాడు. ఉక్కు ఫ్యాక్టరీ ఉద్యమంలో భీమవరంలో కొన్నాళ్ళు నిరాహార దీక్ష కూడా సాగించాడు, "రాజకీయ ఉద్యమాలను విడచి, "మద్యపాన నిషేధం, వ్యభిచార నిర్మూలన, వరకట్నాలవంటి సాంఘిక దురాచారాలు అరికట్టడానికి యువతరం ఉద్యమం సాగించాలి" అనే అభిప్రాయంతో ప్రస్తుతం ఉన్నారు.

శ్రీ బోడేపూడి భాస్కరరావు ఆంధ్ర విశ్వవిద్యాలయం తరపున ఒక బృహత్తర పథకాన్ని చేపట్టినట్లు తెలియజేశారు. "ఆంధ్ర దేశంలో వ్యభిచారం— దాని స్వరూప స్వభావాలు" అనే విషయం గురించి ఒక నివేదికను తయారు చేసే కార్యక్రమములో ప్రస్తుతం నిమగ్నులయి ఉన్నారు. భాస్కరరావు వయసు 28 సంవత్సరాలు. "సంఘానికి ఏదయినా ఒక విశిష్ట సేవ చేదాం అనే అభిప్రాయం నాకు ఉంది" అన్నారాయన. [జి.ఎస్.ఎస్.]

సినిమా ★★★



'ముత్యాలముగ్గు'లో ఆంజనేయుడుగా అర్జా, రాధ

రావు నటన అద్భుతం

నిర్మాత ఎమ్ వి ఎల్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన "ముత్యాల ముగ్గు" చిత్రం రావు గోపాలరావు నటజీవితంలో గొప్ప మలుపును తేగలదన్న ప్రచారం వుధృతంగా వున్నది కాంట్రాక్టరు పాత్రలో గోపాలరావు గొప్పగా రాణించినట్టు రూఢిగా తెలిసింది

విఖ్యాత రచయిత ముళ్లపూడి సృష్టించిన "ముత్యాల ముగ్గు" కథ ప్రేక్షకులచేత మోహింపబడగలదని చిత్రంచూసిన విమర్శకులు అభిప్రాయపడ్డారు

చిత్రం రమణీయంగా బాపు రూపొందించారని, ఇషాన్‌ఆర్యా, మహదేవన్ తమ మహాత్మ్యాన్ని చూపెట్టారని చెప్పడాన్ని నేను చెవులారా విన్నాను

"ముత్యాల ముగ్గు" చిత్రంలో శ్రీధర్, సంగీతల నడుమ సాగిన శృంగార దృశ్యాలు ప్రేక్షకుల డెందాల్లో ఆనందవర్షాన్ని కురిపిస్తాయన్న వార్త ప్రచారంలో వున్నది ఈ చిత్రంలో సూర్యకాంతం, మాడా, అర్జా జనార్దనరావు, కాంతారావు, సాక్షి, ముఖ్య పాత్రలను పోషించారు

అన్నపూర్ణా ఫిలింస్‌కు కీర్తికిరీటాన్ని, శ్రీరామ చిత్రకు శ్రీ ప్రాప్తిని "ముత్యాల ముగ్గు" తెచ్చిపెట్టగలదని ఆశిస్తున్నాను

జగపతిలో శివాజీ !

"మానవుడు–దానవుడు" చిత్రాన్ని, శివాజీ గణేశన్‌తో తమిళంలో నిర్మించిన వి. బి. రాజేంద్రప్రసాద్‌గారు యాతూరి "మంచిమనుషులు" చిత్రాన్ని, శివాజీతో తమిళంలో తలపెట్టారు.

కాశ్మీరు అవుట్‌డోర్

జగపతి స్టాఫ్ ఎంటర్‌ప్రైజస్ వారి "పిచ్చి మారాజు" చిత్రం యొక్క అవుట్‌డోర్ దృశ్యాలను కాశ్మీరులో చిత్రీకరించడానికిగాను సెప్టెంబరులో వెడుతున్నారు గనక, తమిళ చిత్రంలో చోటుచేసుకునే స్కేటింగ్ దృశ్యాలను అక్కడే పిక్చరైజ్ చెయ్యడానికి, జగపతి అధినేత నిర్ణయించారు. శివాజీతో మంజుల కథానాయికగా నటించే తమిళ చిత్రానికి వి. బి. రాజేంద్రప్రసాద్, ఎస్. వెంకటరత్నం, కె. వి. మహదేవన్ ముఖ్య సాంకేతిక శాఖలకు ఆధిపత్యం వహిస్తారు.

బిజీ మంజుల !

ఈనాటి ప్రేక్షకుల స్వప్నసుందరి ఎవరయ్యా అంటె, మంజుల పేరు చెపుతున్నారు. యువతీ యువకులను విశేషంగా ఆకర్షిస్తున్నది గాబట్టి, బిజీ స్టార్ అయ్యే యోగ్యతను పొందగలిగింది.

ఇప్పుడీమె నటిస్తున్న చిత్రాల లిస్టును చూస్తే, తెలుగులో ఎక్కువ అంగీకరించినది మంజులే అనిపిస్తుంది.

సమత ఆర్ట్స్ వారి "జేబుదొంగ", నవచిత్ర ఎంటర్‌ప్రైజస్ వారి "రక్తసంబంధాలు" విడుదలకు సిద్ధంగా వున్నాయి.

పూర్ణిమా పిక్చర్స్ వారి చిత్రం శ్రీ విజయభట్ ప్రొడక్షన్స్ వారి చిత్రం ఈ సంవత్సరాంతంలోగా విడుదలవుతాయి.



'చీకటి వెలుగులు'లో ఒక దృశ్యం



'ఆస్తికోసం'లో జయమాలిని

సినిమా



'పూజ'లో రామకృష్ణతో వాణిశ్రీ

కొత్త చిత్రాలు !

పల్లవీ ఇంటర్నేషనల్ వారి "ఇద్దరూ యిద్దరే", అంజలీ పిక్చర్ కంబైన్స్ వారి "మహాకవి క్షేత్రయ్య", జగపతి స్టాఫ్ ఎంటర్‌ప్రైజస్ వారి "పిచ్చిమారాజు" చిత్రాలలో మంజుల వైవిధ్యం వున్న పాత్రలను పోషిస్తున్నది

వనజ - గిరిజ

వింతపాత్రల చుట్టూ అల్లబడి, విచిత్రంగా మలచబడిన చిత్రమే వనజా మూవీస్ వారి "వనజ—గిరిజ" ఈ కథ మరు జన్మ వున్నదనే సిద్ధాంతాన్ని ధృవపరుస్తుంది

నావల్టీని కోరే ప్రేక్షకులకు, మ్యావేవ్‌ను ఆపేక్షించే వర్గీయులకు "వనజ—గిరిజ" చిత్రం సంతృప్తి నివ్వగలదు కథ, సినిమా అనువాదం, సంభాషణంతోబాటు దర్శకత్వాన్ని కూడా నిర్వహించారు పత్రికా రచయిత గౌతమ్

వనజగా జమున, గిరిజగా జమున అద్వితీయంగా నటించిన యీ చిత్రంలో రామకృష్ణ, చంద్రమోహన్, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రావుగోపాలరావు, పద్మనాభం, కృష్ణకుమారి, విజయలలిత, రమాప్రభ ప్రధాన పాత్రలను పోషించారు

సంగీతాన్ని చలపతిరావు సమకూర్చారు గాబట్టి సారస్యంగా వుండక తప్పదు ఈ చిత్రాన్ని ఇ కుప్పస్వామి నిర్మించారు

తర్వాతి చిత్రం !

"వనజ— గిరిజ" పూర్తయింది తర్వాతి చిత్రం ఎప్పుడు ప్రారంభిస్తారు అని వనజా మూవీస్ అధినేత కుప్పస్వామిని అడిగాను

లక్ష్మీ చిత్ర (పత్యానికి సంకెళ్ళు నిర్మించిన సంస్థ) దగ్గర్నుంచి "అక్కారై వచ్చై" హక్కులను కొన్నట్లు చెప్పారు

విక్టరీ - రామకృష్ణ

ఎన్నో విజయాలను చవిచూచిన వీరమాచనేని దర్శకత్వాన్ని అంగీకరించారు విజయం సాధిస్తున్న రామకృష్ణ కథానాయకుడుగా నటిస్తున్నారు కాంచన ఒక ముఖ్య భూమికను ధరిస్తున్నారు మిగతా పాత్రల ఎంపిక జరుగుతున్నది సెప్టెంబరు నుంచి షూటింగు వుండగలదు

తమిళంలో "అక్కారై వచ్చై" చిత్రం బహుళ ప్రజాదరణ పొందింది ఇద్దరు హీరోలు, యిద్దరు హీరోయిన్లు నటించారు (రవిచందర్—జయశంకర్, లక్ష్మి—జయచిత్ర)


తెలుగులో రవిచందర్ పాత్రను రామకృష్ణ, లక్ష్మి పాత్రను కాంచన పోషించగలరు

ఉషశ్రీ, విక్టరీ !

అర్హత, స్తోమత వున్న ప్రతిభావంతుడు గాబట్టే, చిన్నపరెడ్డి వరుసగా మూడు మంచి చిత్రాలను నిర్మించగలిగారు ఎవరు చెయ్యవలసిన పనిని వారికి అప్పగించియుంటె, ఉషశ్రీ అధినేత నేడు ఫ్రంట్ ర్యాంక్ నిర్మాతల లిస్టులో ఉండేవారు

ఉషశ్రీ నిర్మించిన మూడు చిత్రాలలో శోభన్‌బాబు నాయకుడు "మానవుడు—దానవుడు" శోభన్‌కు రాజయోగాన్ని ప్రసాదించిన నిజాన్ని ఎవరూ కాదనలేరు

'బతుకే మాయ' చిత్రంలో రాజకుమార్, ఉషా చౌదరి



కష్టాల్లోవున్న తన నిర్మాతకు శోభన్ అంగీకారాన్ని తెలిపారు శోభన్ సమ్మతించడం చిన్నపరెడ్డికి కోటిరూపాయ లార్జించినంత ఆనందాన్ని చేకూర్చింది

చిన్నపరెడ్డి నిర్మించబోయే ఈస్ట్‌మన్ కలర్ చిత్రం యొక్క షూటింగు డిశంబరులో ప్రారంభమవుతుంది విక్టరీ మధుసూదనరావు దర్శకత్వాన్ని అంగీకరించారు 'ఊర్వశి' శారద నాయికగా, ప్రభాకరరెడ్డి ప్రతినాయకుడుగా నటించగలరని తెలుస్తోంది

"మనిషిలో మనిషి !"

"పసిడి మనసులు" చిత్రానికి దర్శకత్వం వహించిన సుబ్రమణ్యం, అదే బాధ్యతను నిర్వహిస్తున్న చిత్రం పేరు "మనిషిలో మనిషి"

తన కుమార్తె సౌభాగ్యవతి మాధవి పేరిట చిన్నపరెడ్డి నిర్మిస్తున్న "మనిషిలో మనిషి" చిత్రంలో రంగనాథ్, ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, శ్రీవిద్య, హలం, మీనాకుమారి, ప్రసన్నరాణి, విజయభాను ప్రధాన పాత్రధారులు

గెస్టుగా కనిపించే పాత్రలను అల్లు రామలింగయ్య, రమాప్రభ పోషిస్తున్నారు ఒక ముఖ్య భూమికను కొత్త నటుడు రాజారెడ్డి ధరిస్తున్నారు

"నిజం ఎరిగిన మనిషి !"

ఉషశ్రీ చిన్నపరెడ్డికి పరిశ్రమలో బలే పలుకుబడి వుండేది ఒకప్పుడు అదేచోట కొంత మన క్లేశం ఏర్పడిందికూడా

పరిశ్రమలో తన హితైషులు ఎవరో తెలుసుకోగలిగారు చిన్నపరెడ్డి రాబోయే రోజులు బంగారు పంటను పండిస్తాయి ఒక్క హీరోను నమ్ముకోవడం అన్ని విధాలా మంచిది

క్షేత్రయ్య చిత్రానికి దాశరథి పాట

అంజలీ పిక్చర్ కంబైన్స్ వారి "మహాకవి క్షేత్రయ్య" వర్ణ చిత్రానికిగాను, జూన్ 12 న, కవి దాశరథి రాసిన పాటను, సంగీత దర్శకుడు ఆదినారాయణరావు, జెమినీ థియేటర్లో రికార్డింగ్ జరిపారు పాటయొక్క పల్లవి ఏమిటన

ఆమె జాబిల్లి చూసేను నిన్నూ నన్నూ ఓయమ్మ
నాకెంతో సిగ్గాయె, బావా, బావా,
నను వీడలేవా

అతడు పొదరిల్లు పిలిచేను నిన్నూ నన్నూ, ఓయబ్బో
నీకింత సిగ్గేల బాలా, బాలా, నను చేరరావా

అనెడి యీ పాటను రామకృష్ణ, సుశీల గానం చేశారు అమరగానం అంటారే, అలాంటిదే వినడం జరిగింది

చిరంజీవి రామకృష్ణకు యింత మంచి వాయిస్ నిచ్చిన భగవంతుడు, అదృష్టాన్నికూడా యిస్తే ?

ఈ పాటను క్షేత్రయ్య పాత్రధారి నాగేశ్వరరావు మీద, మేనకోడలు వేషధారిణి ప్రభమీద చిత్రీకరిస్తారు

జులై 15 న బెంగుళూరు చాముండేశ్వరీ స్టుడియోలో షూటింగు ప్రారంభం అయ్యే యీ చిత్రానికి ఆదుర్తి సుబ్బారావు దర్శకుడు



'పిచ్చిమారాజు'లో శోభన్, మంజుల

దేవుడున్నాడు... జాగ్రత్త

మనందరికీ కనిపించనివాడు, ప్రపంచాన్ని నడిపేవాడు, లోక కళ్యాణాన్ని కోరేవాడు ఒకడున్నాడు అనేడి భయం, భక్తి మానవుడికి వుంటె, చేసే పనిలో సత్ఫలితాన్ని అనుభవించగలడు. 'దేవుడున్నాడు... జాగ్రత్త' అని ఎవరికివారు అనుకుని ప్రవర్తిస్తే, దేశంలో కరువు—కాటకాలు, దోపిడీ దుండగాలు వుండవు. ఈ సూత్రంపైన చక్కటి కుటుంబ చిత్రంగా తయారవుతున్న మురళీకృష్ణా మూవీస్‌వారి "దేవుడున్నాడు... జాగ్రత్త" తెలుగు తెరకు నావల్టీ అవొచ్చు. (కారణం) ఏనుగులు... పులులు తదితర వన్య మృగాలు ముఖ్య పాత్రలను పోషించడం నావల్టీ గదా!

ఈ చిత్రంలో రంగనాథ్, ప్రభాకరరెడ్డి, కాంతారావు, గిరిబాబు, దేవిక, సుమిత్ర, భీమరాజు, జయమాలిని ప్రధాన పాత్రధారులు.

కె. ఎస్. ఆర్. దాస్ దర్శకత్వం, లాల్ ఛాయాగ్రహణ చాతుర్యం యీ చిత్రానికి యుస్సెట్ కాగలవు. నిర్మాత ఎం. కె. రాధ తలపెట్టిన యీ వినూత్నమైన చిత్రానికి తారకరామా ఫిలింస్ వంపిణీదారులు.


అక్కాతమ్ముల కథ

అన్నదమ్ముల పైన, అక్కాచెల్లెళ్ల పైన చిత్రాలెన్నో వచ్చాయి. శ్రీ విజయ వినాయక ఆర్ట్ ఫిలింస్‌వారు నిర్మిస్తున్న చిత్రానికి "అక్కాతమ్ముల కథ" అని పేరు పెట్టారు. ఈ చిత్రం షూటింగు గుంటూరులో ప్రారంభమైంది. ప్రముఖ దర్శకుడు ప్రత్యగాత్మ షూటింగుకు అంకురార్పణ చేశారు.

ప్రత్యగాత్మగారి వద్ద శిష్యరికం చేసిన బి.ఎస్. రెడ్డిని దర్శకుడైనందుకు, గురువు ఆశీర్వదించి, షూటింగును మొదలెట్టారు. కథా రచయిత కూడా రెడ్డిగారే.

ఈ చిత్రానికి సంబంధించిన ఏడు పాటలు రికార్డ్ చెయ్యబడ్డాయి. మొదటి షెడ్యూలు పక్షం రోజులు జరిగింది. తారాగణంలో పాతవాళ్ల ఎవరూ లేరు. కొత్త నటీనటులతో, సరికొత్త కథా సంవిధానంతో తయారవుతున్న యీ చిత్రాన్ని జె. స్వరాజ్యమ్మ నిర్మిస్తున్నారు. దర్శకత్వానికి సంతానం — బాలిరెడ్డి సహాయపడుతున్నారు. సంగీతానికి సత్యేంద్ర, కళకు రంగారావు, ఛాయకు బాబురావు, కూర్పుకు ప్రకాశం అధిపతులు.

'జఖ్‌మే'లో హెలెన్, రీనారాయ్





'లక్ష్మణరేఖ'లో జయసుధ, దూరంగా ఛాయాదేవి



డ్రమ్ డ్యాన్స్

జెమినీవారి "చంద్రలేఖ" చిత్రంలోని డ్రమ్ డ్యాన్స్‌ను యిప్పటికీ మరువలేరు ప్రేక్షకులు



మద్రాస్ అడయార్ 'కళాక్షేత్ర'లో నృత్య శాస్త్రం అభ్యసించి పోస్టు గ్రాడ్యుయేట్‌లయిన కుమారి సీతారావమ్మ, శ్రీ వేంకటాచలపతి జూన్ రెండోవారంలో విజయవాడలో అద్భుతంగా భరత నాట్యం, కూచిపూడి నృత్య రీతులలో తమ విద్యను ప్రదర్శించారు ఈ యువ నృత్య కళాకారులు లోగడ పశ్చిమ జర్మనీ, ఫ్రాన్స్, స్పెయిన్, హంగేరీ మున్నగు దేశాలలో కళాక్షేత్రం నుంచి వెళ్ళి పర్యటనలు చేసిన బృందాలలో సభ్యులుగా వుండి మంచి మన్ననలు పొందారు ఆంధ్రులు కూచిపూడి రీతులలో ప్రత్యేక ఆసక్తి కలవారు అయినా వీరి ప్రదర్శనలకు నట్టువాంగం శ్రీ భాగవతుల సీతారామశర్మ [కళాక్షేత్ర సంగీతం అధ్యక్షులు] శ్రీమతి పి సి సీత, శ్రీ టి ఎన్ స్వామినాధ్‌ల సాయంతో నిర్వహించారు

సినిమా

అలాంటి అపురూపమైన నృత్యం యిటీవల వచ్చిన ఏ చిత్రంలోనూ లేదు

నటుడు కృష్ణంరాజు "భక్త కన్నప్ప"గా నటిస్తున్న వర్ణ చిత్రంలో డ్రమ్ డ్యాన్స్ కని, విని, ఎరుగని విధంగా వుండగలదని, గోపీకృష్ణామూవీస్ అధినేత సూర్యనారాయణరాజు చెప్పారు

దైవాన్ని దూషిస్తూ, మానవత్వాన్ని ప్రచారం చేస్తూ, పరమ భక్తుడిగా మారిన కన్నప్ప జీవిత చరిత్రను "నభూతో నభవిష్యతి"గా నిర్మించడానికి తగిన సన్నాహాలను పూర్తిచేశారు రాజు

ఈ చిత్రానికి విక్టరీ దర్శకుడుగా, స్వామి ఛాయాగ్రహకుడుగా, వాలి కళాదర్శకుడుగా, ఆదినారాయణరావు – సత్యం సంగీత దర్శకులుగా ఆయత్తమవుతున్నారు అగ్రనటి వాణిశ్రీ నాయికగా నటిస్తారు

పౌరాణిక జానపదాల నాయకుడు

ప్రజలలో హీరోవర్‌షిప్ వున్నది అయిదుగురికే అని నేను పేర్కొన్నాను పౌరాణిక, జానపద చిత్రాలకు నూరుశాతం నరితూగే కథానాయకుడు రామకృష్ణ ఒక్కడే (యువతరంలో) అనెడి అభిప్రాయం ప్రేక్షకులకు ఉండడంవల్ల, లోగడ రాసిన అయిదుగురిలో రామకృష్ణను జతచెయ్యలేదు

క్యారెక్టర్ రోల్స్‌లాంటి [సాంఘికం, పౌరాణికం, జానపదం,] వేషాలను వెయ్యడానికి అనువైన పర్సనాలిటీ రామకృష్ణకు వున్నది

ఇప్పుడు రామకృష్ణ వాల్గయిదు పౌరాణిక చిత్రాలలో రాముడు, కృష్ణుడు పాత్రలను పోషించడానికి అంగీకరించారు రెండు జానపద చిత్రాల్లో నాయకుడు అయ్యారు.

రోజులు మారేకొద్దీ, ప్రజల అభిరుచులు, అభిమతాలు మారుతూ వున్నాయి నేటి యువతరం రామకృష్ణను కృష్ణుడుగా, రాముడుగా చూడడానికి విముఖతను చూపెట్టడం లేదు

పరిశ్రమకువచ్చి 15 ఏండ్లు గడిచిన తరువాత, రామకృష్ణను అదృష్టదేవత వరించింది ప్రతిభ వున్నవాడికి, అదృష్టం తోడయ్యింది గాబట్టి, రామకృష్ణకు రాజయోగం తథ్యము అనిపిస్తున్నది


తెలుగు నిర్మాతల సంఘం

తెలుగు చిత్ర పరిశ్రమను పతనావస్థ నుండి పరిరక్షించాలన్న పరిశుభ్రమైన పథకాన్ని ప్రిపేర్ చేశారు మన నిర్మాతలు పెరుగుతున్న నిర్మాణపు ఖర్చును తగ్గించడం ఎలా ? నిర్మాతలమధ్య సంఘీభావం వచ్చేది ఎలా ? విడుదల తేదీలను ఆరోగ్యవంతంగా పెట్టుకొనేది ఎలా ? అనెడి సమస్యలను పరిష్కరించాలన్న సత్సంకల్పంతో "తెలుగు నిర్మాతల సంఘం" ఏర్పడింది

ఈ సంఘానికి డి వి ఎస్ రాజుగారు అధ్యక్షులుగా, రాజేంద్రప్రసాద్ – త్రివిక్రమరావు గార్లు ఉపాధ్యక్షులుగా, పూర్ణచంద్రరావు – హనుమంతరావుగార్లు కార్యదర్శులుగా, రాఘవ కోశాధికారిగా ఎంపిక అయ్యారు కమిటీ సభ్యులుగా ప్రముఖులు వున్నారు

జూన్ 19 న యీ సంఘం ప్రత్యేకమైన భవంతిలో ఆఫీసును ప్రారంభించింది

నిర్మాతలు తలపెట్టిన యీ మంచి కార్యానికి పరిశ్రమలోని అన్ని శాఖలవారికి సహకారం ఎంతేని అవసరం (పాత్రికేయుల సలహాలుకూడా)



కొత్తవాళ్ళు వస్తున్నారు వర్త వున్న వ్యక్తులను ప్రోత్సహించడానికి పరిశ్రమ ఎప్పుడూ వెనకాడలేదు ఈనాడు వెలుగులో వున్న నాగేశ్వరరావు, రామారావు, శోభన్‌బాబు, కృష్ణ, కృష్ణంరాజు, రామకృష్ణ ఒకనాడు కొత్తే కదా!

ఈ ఫోటోలో అగుపిస్తున్న యీ అందగాడు "వయసు – మనసులు" చిత్ర కథానాయకుడుగా నటిస్తున్నాడు ఇతగాడు నాయకుడు అయిన సంఘటన చివరి క్షణంవరకు తనకే తెలియదంటాడు

ఈమధ్య యితగాడు మదరాసు "సుధారా" హోటల్‌లో 'వయసు–మనసులు' చిత్ర దర్శకుడు అయిన ఏ గోవిందరావు ద్వారా నాకు పరిచయం అయ్యాడు

కళాశాల రోజుల్లో నాటకాల్లో వైవిధ్యం వున్న పాత్రలను పోషించేవాడని హైదరాబాద్‌లో వున్నప్పుడు అనేక సాంస్కృతిక సంఘాలు నిర్వహించిన నాటిక, నాటకాల్లో వెరైటీ భూమికలను ధరించి, ఎందరినో మెప్పించాడన్న విషయాన్ని గ్రహించాను

పేరు ప్రభాకర్ అని, పుట్టింది గద్వాల్ అని, ప్రస్తుతం వెల్లూరు కెనరా బ్యాంకులో వుద్యోగం చేస్తున్నానని తెలియచేశాడు

భాగ్య నగరంలో వుండగా, శ్రీ నాగేశ్వరరావు,



'సోగ్గాడు'లో

శ్రీ డి. మధుసూదనరావుగార్లతో ఎక్కువ "క్లోజ్"గా వుండేవాడని, తనకు సినిమాల్లో నటించాలన్న కోర్కెను వాళ్లతో చెప్పియుంటె, ఏనాడో వెండితెరకెక్కే యోగ్యతను పొందియుండేవాడని ప్రభాకర్ చెప్పినప్పుడు, నిజమేమరి అనిపించింది.

హైద్రాబాద్ స్క్రీన్ విలేఖరి శ్రీ గోవిందరావు ప్రభాకర్‌లోని కళాపటిమను వృధాపోనివ్వరాదని నిశ్చయించి, తను దర్శకత్వం నిర్వహిస్తున్న "వయసు—మనసులు" చిత్రంలో అన్ని టెస్టులు తృప్తినిచ్చినతరువాత, హీరోపాత్ర నిచ్చారన్న నిజాన్ని పాఠకులకు తెలపమన్నాడు, చిరంజీవి ప్రభాకర్.


స్నేహితుల ప్రోద్బలం వల్ల, తప్పుడు మార్గాన్ని అనుసరించి, తప్పు తెలుసుకుని నవ్యమార్గాన్ని అవలంబించిన యువకుడి పాత్రను ప్రభాకర్ చాలా చక్కగా చేసినట్టు, దర్శకుడు గోవిందరావు చెప్పినది అక్షరాలా నిజము అని రషస్ చూచినప్పుడు అనిపించింది.

తనకు సీరియస్ రోల్స్ అంటె యిష్టమట. మనిషిని చూస్తే, ప్లెజెంట్‌గా కనిపిస్తున్నారు, మరి సీరియస్ రోల్స్‌మీద అంత ఆసక్తి ఎందుకు అని ప్రశ్నించాను.

డ్రామాల్లో అలాంటివి ఎక్కువగా వేసేవాడ్ని. అంతేగాని, తలిమ్మా పాత్రలను చెయ్యకూడదంటూ ప్రతిన బూనలేదే అన్నారాయన.

ఒక నటుడికి కావలసిన అందం, నటనా ప్రాభవం, వాయిస్, కల్చర్ ప్రభాకర్‌కు వున్నది వాస్తవం కాబట్టి, వర్థి పర్సన్‌కు ప్రోత్సాహం వుంటుంది కాబట్టి, యీ ఫోటో వ్యక్తి పరిశ్రమలో నిలబడగలడు.

— శ్రీనివాస్





సీరియల్

గాజుమేడ

పోలాప్రగడ రాజ్యలక్ష్మి


ప్రారంభం



ఉష, ఇంటి పనులన్నీ చక్కబెట్టి, తండ్రికి సాయంత్రం ఇవ్వవలసిన మందు ఔన్సు గ్లాసులో పోసి అందిస్తూ "నాన్నా-నువ్వీమందు తాగాక, ఒక్క క్షణం ఈ వీధి గుమ్మంలో కూచో - ఇక్కడున్నట్టుగా వచ్చేస్తాను చెరువుకి వెళ్లి మంచినీళ్లు పట్టుకుని" అంది.

"చీకటి పడుతోందమ్మా - ఉన్న నీళ్లతో ఈ పూటకి ఎలాగో సర్దుకుని ప్రొద్దుట వెళ్లకూడదూ?" అన్నాడు భద్రయ్య చేదుగా ఉన్న మందుని అయిష్టంగా మింగి, అది పొలమారడం వల్ల ఇబ్బందిగా దగ్గుతూ. ఉష, తండ్రి గుండెలు నిమిరి "ఎంత నాన్నా! ఇప్పుడు వచ్చెయ్యనూ? అన్నయ్య వస్తే మళ్లీ ఎక్కడికీ వెళ్లొద్దను. పెందరాళే భోజనాలు చేసెయ్యొచ్చు" అంటూ మిద్దె గదిలోకి వెళ్లి అద్దంలో ముఖం చూసుకుని, బొట్టు సరిచేసుకుని నుదుటి మీద పడుతూన్న ముంగురుల్ని వెనక్కి తోసుకుంటూ పడమటింట్లో ఉన్న బిందె తీసి చంకన పెట్టుకుంది.

తియ్యని ఊహతో మనస్సు మేఘాల మీద తేలిపోతూంటే, కన్నెవయస్సులోని కోరికలు గుండెల చుట్టూ వెచ్చగా పరుచుకుంటూంటే చీరకొంగు బొడ్డులో దోపుకొని, పైట ఒకటికి రెండు సార్లు సర్దుకుంటూ, నడి మీద ఉన్న బిందెచుట్టూ య్యారంగా చెయ్యి వేసి పరధ్యానంగా వెళుతూన్న ఉషని "ఏమే చెరువుకి ఇంత చీకటి పడి వెళుతున్నావు? ఇప్పటిదాకా ఇంట్లో పనులు తీరలేదా ఏమిటి?" అంటూ యధాలాపంగా పలకరించింది వీధి చివర కామాక్షమ్మ. పరధ్యానంగా ఉన్న ఉష వెంటనే సమాధానం చెప్పలేక ఆమెకేసి చూసింది వెంటనే, చంకమన్న చంటాడికి గోరుముద్దలు తినిపించబోయి "అవున్నే ఇంట్లో ఒక్కదానివి పాపం అన్ని పనులు నువ్వే చూసుకోవాలి... ఆఁ ఆఁ 'అమ్మ' ను...లేకపోతే ఉష తినేస్తుంది ... ఏమే ఉషా...నువ్వు తినేస్తావు కదూ?" అంది కామాక్షమ్మ నవ్వుతూ.



గాజు మేడ

"అవును పిన్నీ...నాకు పెట్టోయి...నేను తినేస్తా" నంది ఉష కూడా, ఆ నవ్వులో నవ్వు కలుపుతూ అది చూసి కామాక్షమ్మ కొడుకు, మారాం చేయ్యకుండా నోరు జాపాడు. కామాక్షమ్మ మధ్య మధ్యలో గుజ్జుగా పిండి కొడుక్కి గోరు ముద్దలు పెడుతూ, "ఏమే ఉషా బూరె ముక్క ఎప్పుడు పెట్టేస్తావు ?" అంది.

ఉష ముఖం సిగ్గుతో ఎర్రగా మారి పోయింది. "ఫో పిన్నీ!" అంటూ, చెరువు కేసి తడబడుతూ బయలుదేరింది.

"ఉండవే!"... పెళ్ళి అనగానే ఎంత సిగ్గో పిల్లకి! మీ నాన్నేం పెళ్ళి సంబంధాలు చూడడం లేదుటే! అవున్లే! పెళ్ళికొడుకుని మీ నాన్న కష్టపడి వెదకడం ఎందుకూ? ఆ అదృష్టవంతుడెవరో నిన్ను వెతుక్కుంటూ నీ దగ్గిరకే వస్తాడు నీ లాంటి బంగారపు బొమ్మ వాడికి దొరకొద్దూ? చెంపకి చేరడేసి ఆ కళ్ళూ, చంద్ర బింబంలాంటి ఆ ముఖం, నల్లత్రాచులా ఇటూ అటూ ఒయ్యారంగా ఊగుతున్న ఆ బారు జడా, ఆ ఒంపూ, సొంపూ, ఒయ్యారం, అచ్చం సత్యభామలా ..."

"ఫో...పిన్నీ...నువ్వు మరీను' అంటూ ఓ చేత్తో ముఖం కప్పుకొని సిగ్గుతో వెళ్ళిపోతూన్న ఉషని చూసి, కాసేపు నవ్వుకొని, ఆ తర్వాత నిట్టూర్చి "పాపం వాళ్ళమ్మకి చూసుకోడానికి లేదుకదా ?" అనుకుంటూ కామాక్షమ్మ కొడుకుని తీసుకుని లోపలికి వెళ్ళిపోయింది.

కామాక్షమ్మ అలా తన అందాన్ని పొగిడేటప్పటికి తల మునకలుగా సిగ్గువచ్చి. దాంతో బాటు ఉక్కిరిబిక్కిరిగా ఆలోచనలు కూడా రాసాగాయి ఉషకి. "అవును నిజమే అందరూ అంటారుతనని అందమైనదని. కాని ఇప్పుడు ఎవరికి కావలసి వస్తోంది అందం? అన్నయ్య తనకోసం అని ప్రయత్నించిన ఆ రెండు సంబంధాలూ ఎందుకు పోయాయి ? ఈ రోజుల్లో చదువురాని పిల్లల్ని ఏం చేసుకుంటామండీ! అధమం మెట్రిక్యులేషన్ అయినా లేనిదే అక్కర్లేదని ఒకళ్ళూ, అయిదు వేలూ ఆపైన ఆడబడుచు లాంఛనాలూ, ఈ మాత్రం అయినా లేకపోతే ఎందుకు, కాని పెళ్ళి చేసుకుంటున్నట్లు, సర్లెండి అంటూ మరొకళ్ళూ వెళ్ళిపోలేదూ ? ఇంకీ పరిస్థితిలో తనకి పెళ్ళి అవుతుందా ? పూట గడవడమే కష్టంగా ఉంటే, నాన్న తనకి కట్నం ఇచ్చి పెళ్ళి చేయగలడా ? చదువు సంగతి ఇంక చెప్పనే అక్కర్లేదు. ఈ ఊళ్ళో మగపిల్లలకే చదువు అంతంత మాత్రం. పొరుగూరు వెళ్ళి చదుకోవాలి. ఇంక ఆడపిల్లలని పొరుగూరు పంపి చదివిస్తారా ? చెరువుకి నీళ్ళకని ఇంకోమాటు వెళ్తేనే దవళ్ళు నొక్కుకుంటారే! ఏమిటో ఇంక ఇంతే !"

ఇలా ఆలోచిస్తూ నెమ్మదిగా చెరువు గట్టుని ఉన్న పావంచాలు దిగి, నీటిలో బిందె ముంచబోతున్న ఉషకి, చెరువు గట్టుకి అవతల ఎదురుగుండా అస్తమిస్తున్న సూర్యుడు, ముసలిముత్తైదువ పెట్టుకున్న పెద్ద కుంకుమ బొట్టులా గంభీరంగా కనిపించాడు. సూర్యకాంతిపడి ఎర్రగా మెరుస్తున్న చెఱువు నీళ్ళు, అప్పుడే గృహప్రవేశం చెయ్యబోతూన్న వెన్నెల పెళ్ళికూతురు పారాణి పాదాలు కడిగిన నీళ్ళలా, కొద్దిగా కదులుతున్నాయి. అటు తగ్గిపోతూన్న ఎర్రని రంగూ. ఇటు చిక్కబడుతూన్న తెల్లని కాంతీ ఆకాశం పందిట్లో పగలూ రాత్రీ పోసుకుంటూన్న ముత్యాల కెంపుల తలంబ్రాలులా ముచ్చటగా ఉన్నాయి. గూళ్ళకి పోతూన్న పక్షుల ధ్వనులు, సంధ్యా సుందరి పెళ్ళికి ఏర్పాటుచేసిన మంగళ వాయిద్యాలులా మధురంగా ఉన్నాయి అందమైన దృశ్యాలతో, ఆహ్లాదకరమైన శబ్దాలతో, ప్రకృతి అంతా అపూర్వమైన కళ్యాణ వేదికలా కనిపించి నిలువెల్లా పులకించి "అబ్బా! ఈ అందమైన దృశ్యాన్ని అన్నయ్య చూస్తేనా? అద్భుతమైన చిత్రం గీస్తాడు. రేపు అన్నయ్యని ఇక్కడికి తీసుకువచ్చి ఈ అందాలు చూపించాలి" అనుకొంది ఉష.

పది పదిహేను నిముషాలు అలా తన్మయత్వంలో ఉండిపోయి, ఆ తర్వాత నీటిని బిందెతో రెండు మూడుసార్లు తట్టి, ఉన్న నీరు, కెరటాలు కెరటాలుగా పోగా, తేట నీటిని బిందె నిండా నింపుకొని, పావంచాల మెట్లు ఎక్కుతూంటే ఉషకి చటుక్కున భయం వేసింది. తను వచ్చి చాలాసేపైంది. చీకటి పడిన సంగతి కూడా తెలియలేదు. చెరువుగట్టుని జనం కూడా ఎవళ్ళూ లేరే ! భయంతో గుండె దడ దడ లాడుతూంటే

(32వ పేజీ చూడండి)



హిందూస్తాన్ లీవర్ లిమిటెడ్ వారి ఒక నాణ్యమైన తయారు.

యుగసంధి

'విశాఖ'

(గత సంచిక తరువాయి)

6

తను కొనాలనుకున్న వెస్పా బుక్‌చేసిన కొన్నిఏళ్లకి అది వచ్చినట్లు వేణు వ్రాయటం డబ్బు ఇవ్వ డానికని డ్రాఫ్టు తీసుకుని ఆ సాకులో యీ పల్లెటూరినుంచి బయటపడవచ్చుకదా అని సుందరం తనే స్వయంగా వెళ్లి యిస్తానని తాతగారితో చెప్పాడు. ఒప్పుకునేసరికి మెల్లగా బట్టలు సర్దుకుని బయల్దేరాడు. మెడ్రాసులో వేణుతో కల్సి తిరగవచ్చు కదా అని ఆశ. నిజానికి వూరునుంచి మెడ్రాసుకి వస్తే సుందరం బందిఖానా నుంచి బయటపడ్డట్లు స్వేచ్ఛావాయువులు పీలుస్తూ ఆనందిస్తాడు పిన్నీ, బాబాయికూడా సుందరాన్ని ఏమీ అనరు. వాళ్ల ప్రకారం సుందరం బుద్ధిమంతుడు. పెద్దవాళ్లని ఎదురించడు. పల్లెటూళ్లో వ్యవసాయం చూసు కుంటూ తండ్రీ తాతలమాట ప్రకారం నడుచు కుంటున్నాడు ఏదో పాపం సరదాగా ఊరు చూస్తాడు సినిమాలు చూస్తాడు వాళ్ల వూరికెళ్లితే ఏం వుంటుంది కనుక అని వూరుకుంటారు.

మెడ్రాసుకి వచ్చి మూర్తిబాబయ్య ఇంట్లో దిగాడు సుందరం. వేణు సుందరంకోసం కాచుకుని వున్నాడు. ఆరోజు ఆస్పత్రిలో డ్యూటీకి సెలవు పెట్టాడు. ఇద్దరూ కల్సి వెళ్లి వెస్పాని యింటికి తెచ్చారు. ఇద్దరూ మధ్యాహ్నం కొత్త వెస్పానెక్కి సినిమాకి వెళ్లివచ్చారు. అప్పుడే సుందరంకి గుర్తు కొచ్చింది, మాధవిని చూడనేలేదని. వేణు స్నానం చెయ్యడానికి వెళ్లినపుడు మేడమీదకి వెళ్లి మాధవి గదికి వెళ్లాడు. ఒకమూల చీకటి పడుతున్నా మాధవి దీపం వేసుకోలేదు. కిటికీ ప్రక్కన కుర్చీలో కూర్చుంది.

"మాధవీ! నేను సుందరాన్ని" అన్నాడు.

మాధవి తలెత్తి చూసింది

"రా అన్నయ్యా! రా" అంది.

సుందరం లోపలకి వెళ్లాడు మాధవి చిక్కి శల్యమైంది. కళ్లు లోపలకి వెళ్లిపోయాయి. చూస్తూంటే సుందరం హృదయం ద్రవించింది. ఈ మాధవిని చూస్తే బాబయ్యకి జాలివెయ్యదూ?

"ఎలావున్నావు మాధవీ!" అన్నాడు.

"ఇంకా బ్రతికేవున్నాను అన్నయ్యా."

"ఛా! అలా మాట్లాడకు మాధవీ. వేణు నీతో మాట్లాడడా?"

"మాట్లాడకేం! కానీ వేణు ఇంట్లో వున్నప్పుడే మాట్లాడుతాడు. వేణు వుండేదే తక్కువ. ఇంక నాతో వెళ్లెళ్లీ మాట్లాడుకోవటం లేదు. ఎవరు వాదగ్గర్నుంచి గోపాలుకి ఉత్తరాలు ఆవీ చేరవేస్తారో అని నాన్న భయం. అందుకే ఈ కట్టడి."

"పెళ్లిమాట ఏం చేశారు?" అన్నాడు సుందరం.

"నా సంగతి తెలవక పూర్వం డబ్బుతో అల్లుడిని కొనాలిగేవారేమో. మొన్నమధ్య రెండు మూడు సంబంధాలు తెచ్చారు. తెచ్చాంటే ఏం పోయింది. పిన్నా వద్దంటూ [illegible] పెళ్లిచూపు లకి కూర్చున్నాను. వాళ్లతో [illegible] ఈ అంటా మమకునేలోగా నాన్నకే నా విషయం చెప్పినవాళ్ళు,

పెళ్లివారికీ ఈ సంగతి చెప్పారు. దాంతో వాళ్ళు వద్దన్నారు. ఇంక నాన్న అగ్గయిపోయేరు అనుకో ఆనాటినుంచీ నేనూ ఎదిరించి పెళ్లి చూపులకి కూర్చోననేసాను. నేనేమైనా బజారులో అమ్మబడే వస్తువునా? అంతగా పిల్లని చూసుకోవాలంటే కావాల్సినవారింటిలో పెళ్లిళ్ళలో, పేరంటాలలో కాస్త ఒకసారి చూస్తే చాలదూ ఇంటికొచ్చి చూసి యక్ష ప్రశ్నలు వెయ్యకపోతేను" అంది కోపంగా మాధవి

"అలా అయితే నీ భవిష్యత్తేమిటి" అన్నాడు నేరుగా సుందరం.

"అది ఒకటే అంధకారం నాకేం తోచటం లేదు" అంది మాధవి.

బాబయ్య వస్తున్నట్లు కారుహారన్ విన్పించి సుందరం క్రిందకి వెళ్ళాడు భోజనాలయ్యాక పిన్నితో చెప్పి వేణుతో కల్సి బీచికి వెళ్ళాడు.

బీచిలో వేణుతో సుందరం మాధవి సంగతే మాట్లాడాడు.

"వేణు నువ్వన్నా చూడకూడదుటరా! మాధవి లలా ఉంటుంటే"

"నేనేం చెయ్యగలనురా! గోపాలుకి వేరే ఉద్యోగం రావాలి. మధ్యలో ఒక ఇంటర్వ్యూకి వెళ్ళాడు అందులో సెలక్టయితే ఎలాగైనా మనం కల్సి ఆ పెళ్లి చేయించవచ్చును. కానీ నేను గోపాలు నింతవరకూ కల్సుకోడు. ఆ ఇంకో ఉద్యోగం వచ్చిందా అన్న సంగతి తెల్సుకోవాలి అది అవుతే బెంగుళూరుకి వెళ్ళిపోతాడు. అప్పుడు అన్ని ప్లాను చెయ్యవచ్చుకదా అని ఊరుకున్నాను" అన్నాడు వేణు.

సుందరంకి వేణుని చూస్తే ఆశ్చర్యం వేసింది. వేణు ఎంత ఎదిగిపోయాడు. ఎంత కార్యశూరత. తను ఊరికే జాలిపడటమేగాని కార్యరూపంలో ఏమీ ఆచరించలేదు. అందరూ అన్నట్లు తను తన తండ్రి పోలికేను. తండ్రి మాలక్ష్మత్తయ్య విషయంలో ఏం చేసాడు. చూస్తూ చూస్తూ బలి చేసెయ్య

> **జరిగిన కథ 2:** పూర్వకాలం మునిసి యాబాలుగారి సంతానం శాస్త్రి, మూర్తి, వెంకటలక్ష్మి, మహాలక్ష్మిలు. సుందరం, వేణు, మాలతిలు శాస్త్రిగారి సంతానమైతే మాధవి, రేవతులు మూర్తిగారి కూతుళ్లు. మాలతి బాల్యవితంతువు. గుమాస్తా గోపాలం మాధవిల వివాహానికి అటంకంగా నిలుస్తారు మూర్తిగారు. శ్రీను, సుజాత వెంకటలక్ష్మి పిల్లలు. శ్రీను స్నేహితుడు అశోక్ మహమ్మాలీ. అశోక్, సుజాత పెళ్లి చేసుకోవాలనుకుంటారు. మహాలక్ష్మి కొడుకు రామూనికి మాలతంటే ఇష్టం.

లేదు. అసలు మావయ్యకి ఉన్న వ్యసనాలెన్ని? వాటికో అంతుండిందా? అత్తయ్యని వావకొట్టి నగలన్నీ పట్టుకుపోయేడే. అప్పుడంతా నాన్న ఏంచేసాడు? తాత గారు ఆడపిల్లల స్థానం అత్తారింట్లోనే అన్న అభి ప్రాయం కలిగినవారని అత్తయ్యని పుట్టింటికి తేలేదు రామం ఎన్నిమార్లు వచ్చి నాన్నతో వాళ్లింట్లో జరిగే అత్యాచారాలు చెప్పలేదు. కానీ నాన్న ఎప్పుడూ ధైర్యంచేసి అత్తయ్యని తీసుకురాలేదు. అత్తయ్యకి మావయ్యవల్ల రాకూడని రోగాలు వచ్చి చాలా సీరియస్‌గా అయినపుడే మెడ్రాసుకి తీసుకువచ్చారు. ఆఖరుకి జనరల్ ఆస్పత్రిలో పోయింది. కొన్ని కొన్ని విషయాలని నిర్లక్ష్యం చేసిననూ, చెయ్యాల్సిన సమయంలో చెయ్యకపోయిననూ, ధైర్యంలేక పూను కోకపోయిననూ పరిస్థితులు విషమించి చేయిదాటి పోతాయి. ఆ తర్వాత విచారించి లాభంలేదు చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లేను అందు వల్ల వేణు చెప్పినట్లు, గోపాలుతో అన్నీ సరిగ్గా ఆలోచించాలి అని నిర్ణయించుకున్నాడు సుందరం

ఇద్దరూ వేణు భవిష్యత్తు గురించీ అదీ మాట్లాడుకుని మెల్లగా పదిన్నరకి యింటికి చేరు కున్నారు. మరునాడు బాబాయి ఆఫీసుకి వెళ్లాక మాధవిని చూసి గోపాల్ అడ్రసు అడిగాడు, సాయంత్రం వెళ్లి చూద్దామని.

సాయంత్రం వేణు ఆస్పత్రి నుంచి వచ్చాక యిద్దరూ కలిసి గోపాల్ యింటికి వెళ్లారు. ఇల్లు చిన్నదైనా చక్కగా వుంది ఇంటిముందరి వున్న జాజి పందిరి, బంతిపూలూ చూడగా మన తెలుగు వాళ్లదేనని యిట్టే తెల్సిపోతోంది. గుమ్మందాకా వెళ్లి తలుపు దగ్గర వున్న బెల్లుని కొట్టాడు. ఒక మధ్యవయస్సున్న అతను తలుపు తెరిచి లోపలకి రమ్మన్నారు.

"గోపాలున్నారా?" అని వేణు అడిగాడు

"గోపాల్ గోపాల్!" అంటూ పిల్చి కూర్చో మని వేము కుర్చీని చూపించాడతను

వేణు లోపల్నుంచి వచ్చిన యువకుడ్ని చూసి "హాయ్ గోపాల్!" అన్నాడు.

సుందరం ఆ అబ్బాయిని చూసాడు. ఆ గోపాల్ మాట్లాటానికి అదీ శ్రీనులాగే వున్నాడన్పించింది.

"నమస్కారం. మీ అన్నయ్యా వేణూ?" అని ప్రశ్నించాడు సుందరాన్ని చూస్తూ.

"అవును. గ్రామంలో వుంటున్నాడు."

"రండి కూర్చోండి. వేణూ నాకా బెంగు ళూరులో సెల్సు రిప్రజెంటేటివ్ ఉద్యోగం వచ్చింది. ఇవాళ పోస్టులో వచ్చింది. ఆఫీసువాళ్లే కారు యిస్తారుట, టూరింగు వుణ్ణందువలన. అది స్వంతం కాదనుకో. ఈ నెల మొదటి తారీ ఖున చేరమనిచ్చారు. ఇవాళే మీ అంకుల్‌కి రిజిగ్నే షను వ్రాసియిచ్చేసాను" అన్నాడు.

సుందరంకి చెప్పవలవికానంత సంతోషం వేసింది. తలపెట్టిన కార్యానికి శుభశకునంలా వుందనుకున్నాడు. ఇంక అసలు విషయానికి వద్దా మని గోపాలుని కదిపాడు. గోపాల్ అప్పింటికే సరే నన్నాడు. వాళ్ల నాన్న పోయినందువలన తన చిన్న మావయ్యే అన్నింటికీనని అతనితో మాట్లాడ మన్నాడు.

"మావయ్యా! వీళ్ళిద్దరూ మూర్తిగారి అన్న

కొడుకులు. నీతో చెప్పేనే మాధవని. వాళ్ళ కజిన్సు, నీతో మాట్లాడుతారుట" అన్నాడు.

గోపాల్ మావయ్య సుందరంతో మాట్లాడాడు. ఎలాగూ రిజిస్ట్రారు ఆఫీసులో అప్లికేషను పడేసి వుందువలన రిజిస్ట్రరు పెళ్ళే జరిపిద్దామన్నారు. పెళ్లి జరిగాక గోపాల్‌తో పంపేసేద్దామని, అన్నీ ఒక్క రోజే జరగాలనీ నిర్ణయించుకున్నారు. సుందరం వాళ్ళని బెంగుళూరు రైలు ఎక్కించి మరీ రాత్రి సర్కారు ఎక్స్‌ప్రెస్ ఎక్కుతానన్నాడు. ఆ తర్వాత కాస్సేపు అందరూ మాట్లాడుకుని వేణూ సుందరాలు ఇంటికి వెళ్ళిపోయారు. మర్నాడంతా ఆఫీసులకీ అదీ వెళ్ళాక సుందరం మాధవి దగ్గరకి వెళ్ళి అన్నీ చెప్పాడు. ఇంక రెండు రోజులున్నాక పెళ్ళి చేసుకుని బెంగుళూరుకి వెళ్ళిపోవచ్చుననీ చెప్పాడు.

మాధవికి ఆనందం చెప్పనేరనంత. ఎలాగైతేనేం వాస్తవానికి వచ్చి "నన్నేం చెయ్యమంటావు ?" అని అడిగింది.

"నీకు్కావాల్సినవి చిన్న సూటుకేసులో సర్దుకో, డబ్బు అదీ నే యిస్తాలే" అన్నాడు.

"అన్నయ్యా నువ్వెంత మంచివాడివి. దీనికి తాతగారూ వాళ్ళూ నిన్ను చంపెయ్యరూ." అంది.

"దీనికంతా కారణం వేణు ఆలోచన. తాత గారికీ అదీ మేమే చేయించామని తెల్సినపుడు చూద్దాంలే. కానీ నీలోని మార్పు పైకి చూపకు. బాబయ్యకి తెల్సిపోతుంది. సరేనా మధూ !"

"అలాగే అన్నయ్యా !" అంటూ మాధవి హాయిగా నవ్వింది.

ఆ నవ్వే సుందరానికి తాను చేస్తున్నది తప్పు కాదన్న ధైర్యాన్నిచ్చింది.

అదృష్టవశాత్తు మూర్తిగారిని ఆఫీసులో అర్జంటుగా బొంబాయికి వెళ్లమన్నారు

సుందరం మెల్లగా పిన్నితో అసలు విషయం చెప్పేసాడు, ఆవిడ సహకారం కోసమని. ఆవిడ మొదట చాలా భయపడింది. ఆ తర్వాత పిల్ల భవిష్యత్తుని ఊహించుకుని వూరుకుంది.

"వాయనా యిది నాకు తెల్సినట్టు బయటకి రానీయకు. నేను మధ్యాహ్నం నిద్రపోతుండగా వీధి తాళాలు తెర్చుకు వెళ్లండి. నాది మొద్దునిద్రన్న విషయం మీ బాబాయికి తెలుసులే." అంది.

అలాగే యింక రెండురోజులకి మొదటి తారీఖు అనగా మాధవిని తీసుకుని రుక్మిణిపిన్ని నిద్ర పోతుండగా గోపాలుతోవెళ్లి రిజిస్ట్రారు ఆఫీసులో, గోపాలు మావయ్యా వాళ్ళ స్నేహితులిద్దరూ, గోపాల్ మావయ్యా సాక్షి సంతకాలు చేసాక గోపాల్‌కీ మాధవికీ పెళ్లి జరిపించారు. వాళ్ళిద్దర్నీ బెంగుళూరు మెయిలులో కూర్చోపెట్టారు. గోపాల్ మావయ్యకూడా వెళ్ళి ఇల్లూ అదీ చూసి వస్తా నన్నాక సుందరంకి మనస్సు స్థిమితపడింది.

"వేణూ బాబాయిని నువ్వే చూసుకోవాలి. ఇలా మాధవి వెళ్ళిపోయిందని తెలిస్తే ఎటాక్ రాగలదు. జాగ్రత్తగా చూసుకో. మరి నే వెళ్తాను." అంటూ సుందరం రైలెక్కాడు.

"నీకేం భయం లేదన్నయ్యా ! భయపడ్డకొద్దీ ఈ పెద్దవాళ్ళు మనల్ని నొక్కేస్తారు. కాస్త ఎదురించేసరికి ఎలాగైనా పోనీ అని వదిలేస్తారు. నీమీద మాట రానీయనులే. నాపైనే ఆ అభాండం రానీయి నేనే చేసానంటే పోతుంది."

"అలా ఎందుకు నేనూ వున్నానంటే తీరి పోతుంది."

"వద్దులే అన్నయ్యా. తాతగారి ప్రకారం నువ్వు బుద్ధిమంతుడివి చెప్పిన మాట వినే రకానివి. నువ్వూ ఇందులో వున్నావంటే అతనికది పెద్ద ఎదురు దెబ్బ. అందువల్ల నే చెప్పినట్టు చెయ్యి. నీకూ దీనికీ ఏవీ సంబంధం వున్నట్లే తెలువవద్దు నేనే అంత అభాండాలనీ తలమీద వేసుకుంటాను. నే నెలాగూ చెడ్డవాడినేగదా ! నువ్వెనా మంచి బాలుడివిగా వుండు." అంటూన్న తమ్ముడి విశాల హృదయాన్ని మెచ్చుకున్నాడు సుందరం. ప్రేమగా చెయ్యిని తన చేతిలో తీసుకుని గట్టిగా నొక్కి

"సరే ! నీయిష్టం. నువ్వెలా చేసినా సరేను. ఏ విషయమూ ఉత్తరంమాత్రం వ్రాయి ! మరి నేవెళ్తాను" అంటూ వేణు దగ్గర సెలవు తీసుకున్నాడు.

స్టేషను నుంచి యింటికొచ్చిన వేణు రేవతి నిద్రపోతూందని చూసి పిన్నిని పిల్చి అన్నీ సవ్యంగా జరిగాయని చెప్పాడు.

"ఏవో నాయనా ! ఈ విషయం తెలిస్తే ఈయన ఏమయిపోతారోనన్న క్రొత్త భయం పట్టుకుంది నన్ను. నువ్వే చూసుకోవాలి అన్నీను. రేపు ప్రొద్దున్న వస్తారు, ప్లేనులో. ఇక్కడకి మరి మధ్యాహ్నంకి వస్తారేమోను. రేపు నువ్వు మరి ఆస్పత్రికి వెళ్లక బాబూ !" అంది.

"అలాగే పిన్నీ" అంటూ పిన్నికి ధైర్యం చెప్పి తన గదిలోకి వెళ్లిపోయాడు వేణు ఆ రాత్రి రుక్మిణి పిన్నికి శివరాత్రే అయింది అంటే అతిశయోక్తి కాదు.

7

వేణు పిన్నికి మాట ఇచ్చినట్లే మర్నాడు సెలవు పెట్టి ఇంట్లోనే ఉండిపోయేడు. మధ్యాహ్నం బొంబాయి నుంచి ప్లేనులో వచ్చి ఆఫీసు కారులో ఇంటికి వచ్చిన బాబాయిని చూసిన వేణు, వచ్చిన వెంటనే చెప్పటం ఎందుకని, లోపలికి వెళ్ళిపోయాడు. రుక్మిణికయితే భర్త కెదురుగా రావటానికి ధైర్యం లేకపోయింది. అందువల్ల వంటింట్లోనే ఉండి పోయింది. ఎదురుగా ఎవరూ రాకపోవటంతోనే మూర్తిబాబాయికి అనుమానం వేసింది. ఇంట్లో ఏదో మామూలుగా లేదని.

అలవాటుకి వ్యతిరేకంగా గట్టిగా "రుక్మిణీ. ఏమే ! ఎక్కడున్నావు ?" అంటూ నేరుగా లోపలికి వెళ్ళి వంటింట్లోకి తొంగిచూసాక రుక్మిణి బయటకి వచ్చింది.

"ఏం జరిగిందే. మాట్లాడవేం. బెల్లంకొట్టిన



రాయిలా నిల్చుంటావేం ?'' అంటూంటే

''మీరు మొదట వెళ్ళి స్నానం చేసిరండి. భోజనం చేద్దురుగాని.''

''అది తర్వాత చూద్దాంలే! ఇంట్లో ఏదో తేడా ఉంది ఏం జరిగింది ? చెప్పవేం ?'' అంటూ కోపంగా అడిగేసరికి రుక్మిణికింక తప్పలేదు.

''అది వెళ్ళిపోయిందండీ'' అంది.

''ఎవరు. మాధవే? ఎలా వెళ్ళింది. నువ్వు ఎలా ఊరుకున్నావు ?''

''నేను నిద్రపోతూంటే వెళ్ళిపోయివుంటుంది.''

''వాడితో లేచిపోయిందంటావా ?''

రుక్మిణి ఏం మాట్లాడలేదు.

''ఉండు. ఆఫీసుకి ఫోనుచేసి కనుక్కుంటాను'' అని వెళ్లి ఆఫీసుకి ఫోనుచేసి తన పర్సనల్ సెక్రటరీని పిల్చి గోపాలు ఆఫీసుకి వచ్చాడా అని అడిగేసరికి ఆ సెక్రటరీ ఫోనులో ''మీరు మర్చిపోయారేమో సార్ గోపాల్ యింక మన ఆఫీసు కాదు. అతను రిజైనిచ్చేసాడు.''

''ఏ కంపెనీలో చేరాడో తెల్సా ?''

''తెలీదు సార్. ఏవీ ఇన్‌ఫర్‌మేషన్ తెలీదు.'' అంది అవతలి గొంతుక.

''దట్సాల్‌రైట్'' అంటూ ఫోను పెట్టేసి కాలుకాలిన పిల్లిలా యిటూ అటూ పచార్లుచేసారు. ఆ తర్వాత వెంటనే కారు వేసుకుని గోపాల్ యింటి కెళ్లి చూసేసరికి యిల్లు తాళంవేసి వుండడంతో ఏం చెయ్యాలో తెలవక మళ్లీ యింటికే వచ్చేసారు ఇంటిలో రుక్మిణిమీద అరవటం మొదలుపెట్టారు.

''ఎంత అప్రతిష్ఠ! యాజులుగారి మనవరాలు ఇలా పెళ్లి చేసుకోకుండా యిల్లువిడిచి వెళ్లిపోయిందంటే ఎంత అవమానం. ఛీ! ఛీ! సిగ్గులేకపోతేసరి. ఎంతకి తెగించింది'' అంటూ రంకెవేస్తూంటే వేణు వచ్చాడు.

''బాబయ్యా! మాధవి లేచిపోలేదు. అది పెళ్లి చేసుకునే వెళ్లింది. గోపాల్‌కి బెంగుళూరులో మంచి ఉద్యోగం వచ్చింది మాధవీ, గోపాలూ రిజిస్ట్రారు ఆఫీసుకి వెళ్లి పెళ్లి చేసుకున్నారు. గోపాలుకి భార్య అయ్యాకే వెళ్లింది. అందువల్ల అది లేచిపోవటంకాదు'' అన్నాడు వేణు.

''నీకు తెలుసా ఏమిటి?'' అంటూ నోరు తెరచి అలాగే బొమ్మలాగ నిలబడిపోయారు అతను

''నేనూ మాధవితో వెళ్లాను.''

కోపంతో మూర్తి ముఖం ఎర్రగా కందగడ్డలా అయింది ఏవి అని వేణుని బాధపెట్టడమా అని ఆలోచిస్తూ రెండు నిముషాలు ఆగారు

'అయితే పెళ్లిపెద్దవయ్యావన్నమాట! ఈ సంగతి నాన్నకీ తాతగారికీ తెలిస్తే ఏం జరుగుతుందో తెలుసా ?''

''మీరన్నట్లే వాళ్ళూ అంటారు నేనూ యిప్పుడు యిచ్చిన జవాబే యిస్తాను'' అన్నాడు వేణు తాపీగా.

''తాతగారంటే కూడా నీకు భయంలేదూ!'' అని ఆశ్చర్యంగా అడిగిన బాబయ్యకి వేణు జవాబిచ్చాడు.

''తప్పు చేస్తేగదా భయానికి మీరెప్పుడైనా మాధవి భవిష్యత్తు గురించి ఆలోచించారా ? యిలా

యుగసంధి

పెళ్లవకుండానే వుంటే దానికి చదువుకూడా ఆట్టే చెప్పించలేదుకదా దాని భవిష్యత్తేమిటి ? యిలాగే కన్యగానే వుంటే చాలా ? జీవితంలో ఇంకేవీ అక్కరలేదా ? యింట్లోనే యావజ్జీవ కారాగార వాసం చేయించుకుందామనా మీ ఉద్దేశం ?''

ఈ ప్రశ్నలకి జవాబివ్వక మూర్తి ఆవేశంగా ''వుండు ఇప్పుడే పోలీసులకి ఫోను చేస్తాను.'' అంటూంటే.

''ఏమని ఇస్తారు. బాబయ్యా పోయినవారంతో దానికి ఇరవైఒక్క ఏళ్ళు నిండాయి. పోనీ డబ్బు ఎత్తుకుపోయిందని అందామా అంటే చెవులనున్న దుద్దులు తప్ప వేరే నగలు వేసుకోలేదు. చీరలైనా ఖరీదైనవి తీసుకెళ్ళలేదు. ఏమని ఫోను చేస్తారు ? ఏమని కంప్లయింటు ఇస్తారు ?'' అని అడిగాడు వేణు.

తన నిస్సహాయతకి విసుగుపుట్టిన మూర్తిగారికి కళ్ళు ముఖం తిరిగాయి. అలాగే కుర్చీలా కుర్చీలో కూలిపోయారు. రుక్మిణి గబగబా వచ్చి భర్తని ఆదుకుని వేణుకేసి చూస్తూ.

పై వారమే!

'అవనిలో అతివల ప్రజ్ఞ'

''నాయనా! చూసావా ? ఏవైనా అవకుండా చూడు బాబూ త్వరగా డాక్టరుని పిల్చుకురా!'' అని దీనంగా వేడుకుంది.

''మరో డాక్టరెందుకమ్మా పిన్నీ. నేనే చూస్తాను.'' అంటూంటే రుక్మిణి చల్లటి నీళ్ళతో భర్త ముఖాన్ని తుడిచింది. వేణు ఇంజెక్షనిచ్చి కాస్త వేడిగా హార్లిక్సు కలిపి తీసుకురమ్మని ఇచ్చాడు.

తెలివి వచ్చాక బాగా విశ్రాంతి నిచ్చి మెల్లగా వేణు నచ్చచెప్పాడు. పేపర్లో ప్రకటించి మాధవికీ గోపాల్‌కీ పెళ్ళయిందని తెలియపర్చి చిన్న రిసెప్షన్ ఇవ్వమని. మొదట ససేమిరా ఇవ్వనని మొరాయించినా రెండో కూతురిని గురించి ఆలోచించి సరేనన్నారు. ఈ విషయాలన్నీ వేణు సుందరానికి రాసి తెలియపర్చాడు.

క్లుప్తంగా పిల్చి మాధవినీ గోపాల్‌నీ రమ్మని చెప్పి ఉడ్‌లాండ్స్‌లో చిన్న తేనీటి విందుని ఏర్పరచి వాళ్ల వివాహాన్ని నల్గురికీ తెల్పి తమ బాధ్యత తీరిపోయిందనుకున్నారు. రుక్మిణి మాత్రం కూతుర్ని పిల్చి నగలూ అవీ యిచ్చింది. కానీ మాధవి తీసుకోలేదు. డబ్బుకోసం పెళ్లాడాడని తన గోపాల్‌కి నింద వస్తుందేమోనని మాధవికి భయం బట్టలుమాత్రం తీసుకుంది. తండ్రితో చెప్పితే ముఖం తిప్పేసుకున్నా కాళ్లకి నమస్కరించి మరీ బయల్దేరింది. వాళ్లు మళ్లీ బెంగుళూరు వెళ్లిపోయారు.

వేణుకి అర్ధంకానిదల్లా ఒక్కటే. పరువు ప్రతిష్ఠ అని యిలా ప్రాకులాడుతూ స్వంత పిల్లల్ని బాధపెట్టడానికికూడా వెనుతీయడంలేదే ఈ పెద్దవాళ్లు. సమాజం, సంఘం అంటూ ఏవో కొన్ని నియమాలని సృష్టించుకుంటున్నారే ? రేపు వీళ్ల ముసలాళ్ళయితే ఎవరు చూస్తారు ? పిల్లలే కదా! వాళ్ల భవిష్యత్తుని చూడకుండా అర్ధంలేని మూర్ఖపు ఆచారాలతో ఎందుకిలా తమకీ పిల్లలకీ మధ్య తేడాని పెద్దది చేసుకుంటారు ? పిల్లలని అర్ధంచేసుకోవడానికి ప్రయత్నించరెందుకని ? పిల్లలకి మంచి చెడ్డలని చెప్పాలి. విచ్చలవిడిగా వదల కూడదు. కానీ అనవసరంగా, అడుగడుక్కీ ఆంక్షలు విధించడ మెందుకని ?

శాంతంగా ఆలోచించి మాధవిని ఆ గోపాల్ కిచ్చి మొదటే చేసివుండొచ్చుకదా! అలా అయితే మాధవి యిలా పెళ్లి చేసుకోవాల్సిన అగత్యం కల్గేది కాదు. అనవసరంగా గొడవపెట్టి ఆఖరుకి తనవల్లే తనకి నష్టం తెచ్చుకున్నారు.

మాధవి ఏదైనా అకారణంగా పెళ్లి ప్రేమాగీమా అందా ? లేదే? గోపాలంతట గోపాలే స్వయంగా వచ్చి నిన్ను పెళ్లాడతానంటే మొదట బాబయ్యకే చెప్పింది. ఒప్పుకునివుంటే ఈ రహస్య వివాహం వుండేది కాదుగదా! పోనీ అంటే తను స్వయంగా కూతురుకి వరుడ్ని తేనూలేదు. అటు వంటప్పుడు జైలులో పెట్టినట్లుంచితే ఎన్నాళ్లని ఆ పిల్ల అలా జీవించగలదు అందుకే వేణు తనే స్వయంగా సహాయం చేశాడు. ఆ పెళ్లి జరిపించి మాధవికి చెరసాల నుంచి విముక్తి కల్గించాడు. బాబయ్యకి కోపంవచ్చినా సరేనని చేసాడు.

8

మాధవి సంగతి తెల్సాక యాజులుగారికి సుందరాని కెలాగైనా పెళ్లి చేసెయ్యాలన్పించింది. ఏ నిముషానికేం వస్తుందో! ఏ జాతి కానిదాన్ని చేసుకుంటానంటాడోనని, జాతకాలు తెప్పించి అందులో తనకి నచ్చిన పిల్లలని ముందరే స్వయంగా కొడుకుతో వెళ్ళి చూసొచ్చి అందులో నరసాపురం సంబంధం నచ్చడంతో సుందరాన్నీ వెళ్ళి చూడ మన్నారు సుందరం పిల్లని చూసాడు. జానకి చూడగానే నచ్చింది. మరేమీ అభ్యంతరం తెలుపకుండా తాతగారి మాటే తన మాటన్నాడు. ఎలాగైనా సుందరం నా సుందరమేనంటూ ముసలాయన ఉప్పొంగిపోయి, వైశాఖమాసంలో పేరూరులో జానకి (మాతామహులు) తాతగారింట వివాహం జరిపించమనీ, అయిదు రోజుల పెళ్లి జరగాలనీ కోరారు వాళ్ళు సరేననగానే తాంబూలాలు పుచ్చుకుని కలకత్తాకీ కాకినాడకీ మద్రాసుకీ ఉత్తరాలు వ్రాసేరు.

క్రిస్టమస్ సెలవులకని రామం తాతగారింటికి వచ్చాడు. సుందరాన్ని పొలానికి తీసుకెళ్ళి వంటరిగా తాటి ముంజెలు తింటూ మెల్లగా ప్రారంభించాడు ''సుందరం! మాలతి గురించి ఆలోచించావా ? దాని ఫ్యూచర్ గురించి. రేపు నీకు పెళ్లయి వచ్చిన పిల్లతో మాలతికి పడలేదనుకో.''

''ఛా! ఛా అలా ఎందుకవుతుంది ?'' అన్నాడు సుందరం.

(ఇంకా వుంది)


HONEY BEE
మీరు చవిచూసే ప్రతి హనీ బీ బ్రాంది
గుటకలోనూ ఫ్రాన్సు యొక్క చిన్న భాగం ఉంది
ఏరికోరిన ఫ్రెంచి, భారతదేశపు ద్రాక్షపళ్ళ బ్రాందీలలోంచి ఉత్కృష్టంగా బ్లెండు చేయబడినది.
హనీ బీ బ్రాందీ చవిచూడండి
ఒక్క సారి ఫ్రాన్సుకి వెళ్ళిన అనుభవాన్ని పొందండి
హనీ బీ
బ్రాంది
ఆ ఫ్రెంచి అనుభూతి కోసం!
"మార్కెట్ చేయువారు హెర్బర్ట్ సన్స్ లిమిటెడ"
"బాటిల్ చేయువారు మేక్‌డావెల్ డిస్టిలరీస్"
DCP/HBB/10 Tel.

తడబడుతూ అడుగు కదిపింది. రెండు అడుగులు వేసిందో లేదో, వెనక నుంచి విజిల్ వినిపించింది. వెంటనే పక్కనున్న చెట్టు మాటు నుంచి ఎవరో గుర్తు తెలియని ముగ్గురు నలుగురు యువకులైతే వచ్చి ఉషని చుట్టుముట్టారు. హఠాత్తుగా జరిగిన ఆ సంఘటనకి ఉష పై ప్రాణాలు పైకి పోయాయి. కెవ్వున అరవబోయింది. కాని కంఠం బిగుసుకుపోయి శబ్దం గొంతు దాటి బయటకురాలేదు. చైతన్యం లేకుండా కట్టె బొమ్మలా నిలబడి పోయింది ఉష.

"బస్తీలో సూసిన బైస్కోపు బొమ్మనా వుందిరో..." అంటూ కటువుగా అరిచాడు అందులో ఒకడు.

"ఏం పిల్లా ! సీకట్లో ఎక్కడికి పోయి వస్తున్నావ్ ?"

"నాకాడ నించే వస్తాందిరా !"

"సరయితే నా కాడకి కూడా రా" అంటూ వాళ్లల్లో ఒకడు, ఉష చంకని ఉన్న బిందె మీద చెయ్యి వేశాడు.

దాంతో ఉషకి అప్పటిదాకా ఉన్న భయం బెదురూ పోయి, ఓ రకమైన తెగింపూ పౌరుషం వచ్చాయి కళ్లు ఎర్ర చేస్తూ, అవమానంతోనూ కోపంలోనూ వళ్లంతా సెగలూ పొగలూ కక్కుతూ ఉంటే, "ఎవ్రరా మీరు ? ఏం? ఎవళ్లతో మాట్లాడుతున్నారో నన్ను తెలియడంలేదా?" అంటూ అరచింది.

వాళ్లంతా పగలబడి నవ్వి "ఓయబ్బో ! కొరుకుతుంది కామోసురోయ్ !" అన్నారు అవ

గాజు మేడ

(26వ పేజీ తరువాయి)

హేళనగా ఉషకి ఏంచెయ్యాలో పాలు పోలేదు. ఇంతలో ఒకడు కొంగు పట్టుకున్నాడు. ఉష కెవ్వున అరిచింది. అంతే, ఇంతలో ఎక్కడ నుంచి వచ్చాడో అంకరాజు వచ్చి, ఒక్క ఉదుటున వాళ్లమీదపడి, చేతికర్ర గిరగిరాతిప్పుతూ వాళ్ళనిబెదిరించి తరిమేశాడు. ఆ తరమడంలో అతని కర్ర, వాళ్లల్లో ఒకడి నుదుటికి తగిలి చర్మం పగిలి నెత్తురుకూడా వచ్చింది.

అంతా పారిపోయాక, ఆయాసంతో వగరుస్తూ, "ఎవరు నువ్వు ? భద్రయ్యగారి అమ్మాయివా? అసలు చీకట్లో ఎందుకొచ్చావు ఇలా? సమయానికి నేను రాకపోతే ఏమయేది? సరే...నడు...ఇంటిదాకా వచ్చి దిగబెడతాను" అన్నాడు రాజు. "ఇతను ఎంతమంచివాడు !" అనుకొంది ఉష. "ఇవాళ బట్వాడా రోజు. మిల్లుదగ్గర కూలీలకి వాళ్ళకీ డబ్బుపంచేటప్పటికి ఈవేళ అయింది. ఇదే మామూలు రోజు అయితే నాపాటికి వెళ్లిపోయి ఉండేవాడిని తెల్సా ? నిన్ను వీళ్ళు ఇంక ఎంతైనా అల్లరి పెట్టి ఉందురు" అంటూ అంకరాజు కాలరు సవరించుకొనేసరికి ఉషకి చిరాకేసింది.

"నిజమే ! సమయానికి వచ్చి రక్షించాడు. అందుకు కృతజ్ఞతలు తను చెప్పాలి కాని, అతను ఏక తనగొప్పలు చెప్పకుంటాడేవిటి?" అనుకుంది.

"అయినా నీ లాంటి అందమైన అమ్మాయిలు ఇలా ఒంటరిగా రాకూడదు అందులో ఇలాంటి సమయాల్లో"

ఈ మాట ఉషకి నిజంగా అసహ్యమే వేసింది. ఇక్కడ తన అందం ప్రస్తావన ఎందుకు? అయినా, ఏదో రక్షించాడు బాగానే ఉంది. మళ్ళా పదేపదే 'చూశావా నేనెంత గొప్ప పని చేశానో'అన్నట్టు ఆ సంగతే ప్రస్తావిస్తాడెందుకు, అసలే తను జరిగిన సంఘటనతో అవమానం పొంది మనసంతా వికలం అయిన పరిస్థితిలో ! ... ఇద్దరూ ప్రక్క ప్రక్కనే నడుస్తున్నారు. ఇతన్ని ఎంత చప్పుని వదుల్చుకుందామా అని ఆలోచిస్తోంది ఉష.

మొగ దగ్గరికి రాగానే "ఇంక నేను వెళ్ళగలను. పాపం ఇప్పటికే మీరు చాలా శ్రమ పడ్డారు"అంది.

"శమ ఏం ఉంది ? ఫరవాలేదు...ఇంటిదాకా వస్తానులే"అన్నాడు అంకరాజు. "వదిలేలా లేడురా భగవంతుడా" అని ఉష అనుకుంటూన్న సమయంలో ఎదురుగుండా వస్తూన్న సీతాలు ఆగి "అయ్య బాబోయ్ !" ఎవరూ? అంకరాజుగారా ? మీ కోసం పట్నం నుంచి ఎవరో ఆఫీసరుగారు వచ్చారు మిల్లు దగ్గర ఉన్నారు" అని చెప్పాడు. ఆఫీసరు అనగానే అంకరాజు ఒక్కమారు గతుక్కుమన్నాడు "ఆ !... ఆఫీసరా ?... లేబర్ ఇనస్పెక్టరా ? తాసీల్దారా ? ఎవరూ ? సేల్సుటేక్సు ఆఫీసరు కాబోలు ! చచ్చాంరా దేవుడా !" అనుకుంటూ "వస్తా ఉషా...తర్వాత! కనిపిస్తాలే!"అంటూ సమాధానం కోసం అయినా ఆగకుండా, ఊడిపోతూన్న పంచెని బిగించి కట్టుకుంటూ గబగబా వెళ్లిపోయాడు అంకరాజు.

అతణ్ణి బాగా దూరం పోనిచ్చి పకపకా నవ్వాడు సీతాలు. ఉష తెల్లబోయి "ఏవిటి సీతాలూ అలా నవ్వుతావు?"అంది. "లేకపోతే ఏవిటమ్మా నీ వెనకాల పడ్డాడు ! ఈ గుంటనక్కకి ఆడపిల్ల కనిపిస్తే చాలు వెనకాల పడడమే పని. అందుకే ఆపీసరు వచ్చాడని చెప్పి పంపించాను"అన్నాడు సీతాలు."నిజంగా రాలేదా?...భలే వాడివే! ... సరేనడు...నాకు ఇంటి దాకా సాయం వద్దుగాని" అంటూ అడుగు కదిపింది ఉష. వెనకాలే గట్టిగా లొల్లాయి పదాలు పాడుకుంటూ, ఆ చీకట్లో ఉష వెనకాలే రాసాగాడు సీతాలు.

"ఏవిటమ్మా ఇంత ఆలశ్యం అయింది ?" అని అడిగాడు భద్రయ్య బిందెతో లోపలికి వస్తూన్న కూతుర్నిచూసి. మొదట ఉష యేం




దోమలు జీవితాన్ని
దుర్భరం చేస్తాయి
మీకు కావాలి
ఓడోమాస్
అత్యధికంగా
దోమల నివారిణి
odomos
MOSQUITO REPELLENT
odomos
MOSQUITO REPELLENT
ओडोमॉस
मच्छर का दुश्मन
BALSARA
లక్షలాది ప్రజలు నమ్మకంతో వాడేది ● పసిపాపలకు కూడా నిరపాయకరమైనది
బల్సారా
—సౌఖ్యమైన జీవనానికి
అధునాతన సాధనాలు
BALSARA
బల్సారా అండ్ కంపెనీ (ప్రై) లి.
CHAITRA BLS 45 TEL

వి. వి. ఎస్ — కొల్హాపూరు.

నా కుమారుని వయస్సు 18 సం లు వానికి చిన్నతనము నుండి కాళ్లు చేతులు బిరుసుగా వుంటున్నవి, చర్మముపై గీతలుగాను గరుకుగాను వుండి తెల్లగా పొట్టు లేస్తూ వుంటుంది. నూనెతో మర్దన చేసినతరువాత మళ్లీ రెండు రోజులలో యథాస్థితికి వస్తుంది.

చర్మం నున్నగా ఉండటానికీ, తగినంత 'మెరుపు' కలిగి ఉండటానికీ కొన్ని 'అమైనో యాసిడ్'లు (ప్రొటీన్లు శరీరంలో జీర్ణమైనతర్వాత ఏర్పడేవి) విటమిన్ ఎ. డి. మొదలయినవి చాలా అవశ్యం. క్రొవ్వు పదార్థాలు తగినంతగా వాడకపోవటం లేక మితిమించి ఎక్కువగా వాడటం, పైన వ్రాసిన వాటి లోపం (ఆహారములో) చర్మం తన సహజ స్థితి పోగొట్టుకోవటానికి ముఖ్య కారణాలు.

పై విషయాల దృష్ట్యా ఆహార విధానాలలో మార్పులు, విటమిన్ 'ఎ' మాత్రలు లేకపోతే క్యాప్సూల్స్ వాడితే తగిన ఫలితం కనిపిస్తుంది.

ఎమ్. ఎమ్ — చిత్తూరు

మా పాప వయస్సు 10 సం. లు. ముఖమంతా చిన్న చిన్న గుల్లలు వున్నవి. దురదఏమీలేదు. చీము కూడా రావట్లేదు. ముఖము వికారముగా వున్నది.

చర్మంలో 'గుల్లలు' ఏర్పడటం అనేది చర్మం లోని స్వేద గ్రంధులు వాటి నాళములు, వీటిని చుట్టుకొని ఉన్న "సెబేషియస్" గ్రంధులు మొదలయిన వాటిలో 'చీము' వంటిది చేరి, ఆ

డాక్టర్ సలహాలు

గ్రంధుల నాళములలో అడ్డుపడటం వలన లవు తుంది. ఈ చీము చేరటం, ఈ 'చీము' సూక్ష్మ క్రిములు చర్మంలోనిపైన చెప్పిన గ్రంధుల నాళముల ద్వారా లోనికి ప్రవేశించి వాటిలో అడ్డుపడి, ఆ నాళం లీసుకొని వచ్చే ద్రవ పదార్థాలను ఆహారంగా ఉపయోగించుకొని, చర్మంలో వాయులు లేక గుల్లలు లాగా తయారవుతాయి.

చదువు ఎక్కువగా వచ్చేవారికి యిలా తరచూ రావటం సహజం. ప్రతి రోజూ ఉదయం, సాయం

గా జు మే డ

సమాధానం చెప్పలేదు. కాని వెనకాలే వచ్చి చీడీల దగ్గర ఆగిపోయిన సీతాలు. "ఆ మరేం లేదండి...ఆ అంకరాజు లేడండీ..." అంటూ ఏదో చెప్పబోయే సరికి ఉష తొట్రుపడుతూ "ఆ...ఏం లేదు నాన్నా...దార్లో ఏదో కామాక్షమ్మ పిన్ని పలకరిస్తేనూ...ఆ...ఏమిటి ఇంకా అన్నయ్య రాలేదా?" అంటూ మాట తప్పించింది. జరిగిన సంఘటన ఏదైనా, తెలిస్తే. ఆవయసులో ఆయన బాధపడతారు. 'ఎందుకు వచ్చింది పోనిద్దూ' అనుకొంది. సగ్గా అదే జరిగింది ఏమంటే, సీతాలుకి చెరువు దగ్గర జరిగిన సంఘటన తెలియదు. అందువల్ల ఏం మాట్లాడకుండా ఊరుకున్నాడు. భద్రయ్య కూడా కూతుర్ని ఏం ప్రశ్నించకుండా "ఏరా సీతాలూ! ఏవిటీ మధ్య కనిపించడంలేదు! ఎక్కడేనా స్థిరపడ్డావా? లేక ఇంకా ఊరంతా బలాదూరు తిరుగుతూనే ఉన్నావా ?" అంటూ సీతాల్ని పలకరించాడు.

సీతాలు సిగ్గుతో మెలికలు తిరిగిపోతూ "అదేవిటి బాబయ్యా! నేనిప్పుడు ఉద్యోగం చేస్తూంటేనూ ?" అన్నాడు,

భద్రయ్య నవ్వి "ఏవిట్రా?...నువ్వు ?... ఉద్యోగం చేస్తున్నావా ?... నీ కెవడిచ్చాడురా ఉద్యోగం?" అన్నాడు. సీతాలు ఏదో చెప్పబోయాడు. ఇంతలో మురళి ఎక్కడినుంచో విసురుగా లోపలికివచ్చి "ఉషా...నిన్నే ఇలారా" అంటూ గట్టిగాపిలిచాడు. వంటింట్లోపీటలు వాల్చి కంచాలు పెడుతూన్న ఉష "వచ్చావా అన్నయ్యా...బట్టలు మార్చుకొని కాళ్లు కడుక్కో. అన్నం వడ్డిస్తాను" అంది. "అన్నం సర్లే - ముందిటురా!" అంటూ అరిచాడు మురళి "ఏవిట్రా?...ఏమైంది ?...ఏవిటా కేకలూ, అరుపులూను?" అన్నాడు భద్రయ్య విసుగ్గా కుక్కిమంచం మీంచి లేచికూర్చుంటూ. వీధి వసారాలోకి వస్తూన్న ఉషకేసి కోరగా చూస్తూ "చెఱువుగట్టు మీద ఏం జరిగింది? చెప్పు ఏం జరిగిందో ను...నిన్నే" అంటూ గద్దించాడు మురళి.

"అప్పుడే వీడికెలా తెలిసింది ?" అంటూ మొదట ఉష కళవళపడింది తర్వాత హరికేన్ లైటు వెలుగులో, అన్నగారి ముఖంలోకి చూసింది. భద్రయ్యకేం అర్థంకాక కొడుకూ కూతురూకేసి మార్చి మార్చి చూడసాగాడు. సీతాలు ఇంకొంచెం దగ్గరగా గుమ్మం దగ్గరికి వచ్చాడు

"నలుగురు రౌడీ వెధవలెవర్నో చెఱువు గట్టున నీ చెయ్యి పట్టుకున్నారటగా ?"

భద్రయ్య కంగారుగా "ఏవిట్రా నువ్వంటున్నది?" అన్నాడు మురళి మాతం తండ్రికి సమాధానం చెప్పకుండా చెల్లెల్ని నిలదీసి అడిగాడుమళ్లీ "అప్పుడు అంకరాజు వచ్చి అడ్డుకున్నాడటగా ?" అంటూ ఉష అవునన్నట్లు తల ఊపింది.

'ఇదంతా ఎప్పుడు జరిగింది ?" అన్నాడు భద్రయ్య తల బాదుకుంటూ. అప్పటిదాకా వింటూ నిల్చున్న సీతాలు, ఇంక అప్పుడు జోక్యం చేసుకోకుండా ఉండలేకపోయాడు. "ఏవిటయ్యా ఇద్దరూ కలిసి ఆ పిల్లని అలా ఆరాతీస్తూ నిలబెట్టేస్తారు? ఇప్పుడేమంత ప్రమాదం జరిగిందని ?" అన్నాడు.

"జరక్క ?... ఈ ఇంటి ఆడబడుచుని నలుగురు అటకాయించడం, అంకరాజు వచ్చి రక్షించడమూ నా? మా నాన్న, మా తాతయ్య, అంటే ఈ ఊళ్లో ఎలాంటి బతుకు బతికారని ?"

"అవునయ్యా—నిజమే—ఈ రోజుకి కూడా మీ నాన్నగారంటే ఊరు అశేష జనానికీ గౌరవమే — కాదన్నానా ? ... కాని, ఎవరో తెలివితక్కువ వాళ్లు తాగి కళ్లు మూసుకుపోయి వెధవపని చెయ్యబోతే, ఆ అమ్మాయి ఏంచేస్తుంది ? అంతలో మీ కుటుంబ గౌరవానికి మాత్రం వచ్చిన లోటేవిటి ?" అన్నాడు సీతాలు.

"ఒరేయ్ సీతాలు — నీకు తెలియదు నువ్వుపో" అన్నాడు భద్రయ్య చికాకుగా. తర్వాత చాలాసేపటివరకూ భద్రయ్యా, మురళి చెరోపక్క తలలు పట్టుకుని కూర్చున్నారు కాస్సేపు నిశ్శబ్దంగా నిలబడి ఆ తర్వాత నిట్టూరుస్తూ సీతాలు వెళ్లిపోయాడు. తనకి అలా అవమానం జరగబోయి నందుకు నాన్నా అన్నయ్యా బాధపడుతున్నారు. నిజానికి తన మనస్సు కూడా మండిపోతోంది. కాని ఇందులో తన తప్పేం ఉందో ఉషకి అర్థం కాలేదు. తనతోటి మాట్లాకుండా, అధమం, తనకేసి అయినా చూడకుండా, భోజనాలు మానుకొని ఇలా కూర్చున్నారంటే ఎవరిమీద కోపం !...

కాస్సేపయ్యాక దీర్ఘంగా శ్వాస వదిలి "ఇవాళ మనం ఆస్తి అంతాపోయి దరిద్రులం అయ్యాంకనుక. అలుసు ఏర్పడిందన్నమాట!" అన్నాడు భద్రయ్య మనస్సులో మంటల్ని కళ్లల్లో కనబరుస్తూ.

"నువ్వు ఎంత బతుకు బతికావు అని ఎవరు చూస్తారు? ఇవాళ నీ బ్రతుకేవిటి అనే చూస్తారు జనం. అసలు పూర్వపు పరిస్థితే ఉంటే, ఇవాళ చెల్లాయి చెఱువుకి వెళ్లి నీళ్లు తెచ్చుకోవలసిన ఖర్మేంఉంది ? ఇంటి నిండా నౌఖర్లూ చాకర్లూ, బిలగాళ్లూ..."

త్రం సెనగపిండి లేక సీకాయ పొడి వాడి, స్నానం చేయించడం, బయట తిరిగి వచ్చిన వెంటనే పై వాటినే వాడి ముఖం కడగటం చేస్తే ఇలా రావటానికి అవకాశం ఉండదు. ఈ లోపునే 'మాండ్రిబాన్' మాత్రలు రోజుకి 2 వంతున 7 రోజులు వాడాలి.

ఎమ్. వి. ఆర్ — హుజూర్‌నగర్

నాకు 16 సం. లు. నేను 8 వ తరగతి చదువుతున్నాను. నాకు జ్ఞాపకశక్తి లేకుండావున్నది. ఏ మందులు వాడాలి ?

ఇటువంటి ప్రశ్నకు లోగడ సమాధానం వ్రాసినట్లు గుర్తు. కాని ప్రతిసారీ వచ్చే ఉత్తరాల కట్టలో ఇటువంటి ప్రశ్నలు ఎక్కువగా ఉండటం చేత తిరిగి చివరిసారిగా వ్రాస్తున్నాను.

చదివే సమయంలో, చదువుతున్న దాని మీద దృష్టిని కేంద్రీకరించక, ఆ సమయంలో ఆటల మీద, సినిమాలలోని హిరో(యిన్ల) మీద, కుటుంబ వ్యవహారంలో తమ ఉత్సాహాన్ని, అమూల్య కాలాన్ని వ్యర్థం చేయడంవల్ల, కళ్లు మాత్రమే పుస్తకంలోని పంక్తులమీద కేంద్రీకృతమై వుండటం, దాని ఫలితంగా ఏం చదువుతున్నామో చివరికి వెనువెంటనే కూడా చెప్పలేకపోవటం, ఈ రోజుల్లో సర్వసాధారణం. జ్ఞాపక శక్తికంటూ ప్రత్యేకంగా మాత్రలు, మందులు లేవు.

కె. — కరీంనగర్

నా వయస్సు 13 సంవత్సరాలు కూర్చొని లేచినా, కుర్చీలో కూర్చొన్నా మోకాళ్ళ నెప్పివచ్చి బాధగా ఉంటుంది. ఇలా రావటం ప్రారంభమయి 3 నెలలు అయింది. 5 వ సంవత్సరమునుంచీ నాట్యం చేయటం అలవాటు.

మీరు ఆటలు ఆడినప్పుడు లేక నాట్యం చేసినప్పుడు, మోకాలి వద్ద సున్న కండరములు, కీలుకి సంబంధించిన 'లిగమెంట్స్'గాని కొద్దిగా క్రమం తప్పి ఉండవచ్చును. కొన్ని రోజులు మీరు వ్రాసిన ఆటలు మొదలయినవి మానితే వాటంతట అవే పోతాయి. ప్రత్యేకమైన వైద్యం అవసరంలేదు.

— డా॥ కె. వెంకటేశ్వరరావు

"ఏంజేస్తాం ? దాని అదృష్టం, మన అదృష్టం ఇలా ఉంది ?"

"అదృష్టంట అదృష్టం ! చేజేతులా చేసుకుని అదృష్టం అంటావెందుకు ? సీ. దానాలూ, ధర్మాలూ. సంతర్పణలూ, అడ్డమైనవాళ్లనీ కష్టాల్లో ఆదుకోడాలూ, ఈ లోకసేవ అంతా లేకపోతే, ఆస్థి అంతా అమ్ముకునే ఉండకపోనా...?"

భద్రయ్య తల వంచుకుని కూర్చున్నాడు.

"ఆరోజున గొప్పకోసం ఖర్చు పెట్టడం. ఇవాళ కర్మ అంటూ కూర్చోవడం"

"అన్నయ్యా!"

"అననీ అమ్మా...అననీ..."

"పోనీ నాన్న అంతా ఖర్చుపెట్టేశాడు. నువ్వేం చేశావు? చదువుకోరా అంటే చదువుకోలేదు ఆ బొమ్మలు గియ్యడం అంటూ ఒకటి పెట్టుకుని చదువు మానేశావు. అటు బొమ్మలూ కూడు పెట్టడం లేదు... ఇటు ఉద్యోగం చేద్దామా అంటే ఉద్యోగం లేదు. నువ్వు చేస్తూన్న ఘనకార్యం ఏమిటి ?"

ఉష ఇలా రుణాయించి మాట్లాడ్డంతో అటు మురళీ, ఇటు భద్రయ్యా కూడా తెల్లబోయి చూశారు.

"నువ్వేదైనా చిన్నఉద్యోగం చూసుకుంటె మన బాధలు కొన్ని తప్పనైనా తప్పతాయి. రోజుకో ఇత్తడి గిన్నీ రోజుకో కర పెట్టీ అమ్ముకొనితీనే అవస్థైనా పోతుంది"

కొంతసేపటివరకూ ఎవళ్లూ మాట్లాడలేదు.

ఆ తర్వాత నెమ్మదిగా లేస్తూ "నిజమే.. కాని నా చదువుకి; అందులో ఈ పల్లెటూళ్ళో, ఏం ఉద్యోగం దొరుకుతుంది. ఇంక చేరితే పౌరుషం అభిమానం చంపుకొని ఆ అంకరాజు దగ్గిరే గోడౌన కీపరుగా చేరాలి!" అంటూ గొణుక్కున్నాడు మురళి. దాంతో భద్రయ్య ఉలిక్కిపడి "ఏమిటి అంకరాజు దగ్గర ఉద్యోగం చేస్తావా? వాడు మన దగ్గర చేతులు కట్టుకుని నిలబడవలసిన వాడురా..." అన్నాడు.

"అలా లేనిపోని పౌరుషాలు పెట్టుకుంటే ఎలా నాన్నా" అంది ఉష "రోజుకో వస్తువు అమ్ముకుని బతకడం కంటే అదేం హీనం కాదులే నాన్నా" అన్నాడు మురళి బాధగా.

భద్రయ్య ఏం మాట్లాడలేదు.

భోజనాలయ్యాక, రాత్రి చాలా పొద్దుపోయేదాకా మురళి మంచం నడుం ఎక్కి కూర్చుని ఏదో ఆలోచిస్తూనే ఉన్నాడు. రెండు మూడు మాట్లు మెళుకువ వచ్చినప్పుడు చూసింది ఉష. కోడిగుడ్డు లాంప్ వెలుగులో అన్నయ్యేదో దీర్ఘంగా యోచిస్తూ కనిపించాడు. చివరకి ఉండబట్టలేక "ఏవిటా అన్నయ్యా, నిద్దర పట్టలేదా? ఏవిటి ఆలోచిస్తున్నావు ?" అంది

అహ ! ... వచ్చే దసరాకి ఢిల్లీలో జరగబోయే అఖిలభారత చిత్రకళా పోటీలకి ఏదైనా బొమ్మగీసి పంపించా లనుకుంటున్నాను ... ఏం గియ్యడమా అని ... ? "

"అన్నట్టు అన్నయ్యా ... నేనొక మంచి ప్రకృతి దృశ్యం చూశాను. సంధ్యాదేవి కళ్యాణ వేదిక-ఆకాశంలో సాయం సూర్యుని, బాలచంద్రుని కాంతి సమ్మేళనం, పక్షుల కళ్యాణ గీతులూ – పొలాలనుండి ఇళ్లకు పోతూన్న పల్లె పడుచుల పదాలూ – వాళ్ల తలలపై పచ్చగడ్డి మోపులూ, చేతుల్లో కొడవళ్ళూ వాళ్ళు కట్టుకున్న ముదురు రంగు ముతక చీరెలూ, దివాణం గోడమీద కూర్చుని 'కయ్' మని అరుస్తూన్న నెమలి ఎర్రని సూర్యకాంతి పడి తళ తళ్ళాడుతూన్న చెరువునీరు .. అబ్బ .. నువ్వు చూస్తే రా!"

"నిజంగా ? ... ఆ దృశ్యం అంత అందంగా ఉందా ? అయితే రేపు సరిగా ఆ వేళకే అక్కడికి వెళదాం ... ఏం అలా చూస్తావు?...ఓ...అదా ?...నేనుండగా నీకు భయం ఏమిటి ? ఇద్దరం వెళదాం ... " అన్నాడు మురళి. ఉష 'అలాగేలే' అని తల ఊపింది. తను వెయ్యబోయే చిత్రం గురించి ఊహించుకుంటూ మురళి సన్నగా నిద్ర పోయాడు. 'మా అన్నయ్య పసివాడు' అని నవ్వుకుంది ఉష.

2

ఎత్తైన మెట్టుమీద కూర్చుని, కాళ్ళని పిక్కలదాకా చెరువునీళ్ళల్లో ముంచి, కాళ్ళు ఇటూ అటూ విలాసంగా ఆడిస్తూన్న ఉషకి, చిన్న చిన్న నీటి అలలు వచ్చి మృదువుగా ముద్దెట్టుకుంటూ, పులకింతలు కలిగిస్తున్నాయి. పైన ఆకాశమూ, కింద చెరువు నీరూ, మొత్తం అంతా అస్తంగత సూర్యుని అరుణకాంతితో గులాబీల తోటలా మారిపోతే, ఆ తోటలో అక్కడక్కడ తలెత్తిన మల్లె మొగ్గల్లా అటు తెల్లని కొంగలూ ఇటు తళుక్కుమనే చేపలూ, ఇట్టే కనిపించి అట్టే మాయమౌతున్నాయి. ఉండుండి దివాణం నుంచి నెమలి కేంకారము ఒళ్ళు జలదరించేలా వినిపిస్తోంది. పొలాల్నుంచి కాబోలు ఇళ్ళకి పోతూన్న పల్లెపడుచుల పదాలు, దూరం నుంచి ఒకగొంతు చెబుతూంటే పదిమంది అందుకొని పాడుతున్నట్లు వినిపిస్తోంది. మనోహరమైన దృశ్యాల్నీ. మధురమైన శబ్దాల్నీ కళ్ళతోటీ చెవులతోటీ గుండెల నిండుగా అనుభవిస్తూ, మైమరచిఉన్న ఉషకి, ఎంతసేపటికోకాని మురళి వేస్తూన్న కేకలు వినిపించలేదు.

"ఏం ఉషా! వినిపించడంలేదా?" అంటూ అరిచాడు మురళి ఉష ఉలిక్కిపడి నీళ్ళల్లో సగం మునిగిఉన్న మెట్టుమీంచి పావంచాల మీదికి ఒక్క ఉరుకు ఉరికి, పావంచాలన్నీ గబగబా ఎక్కేసి గట్టుమీదికి వచ్చింది.

గా జు వే డ

అప్పటికే మురళి ఈజిల్‌మీద ఉన్న (డ్రేప్ తీసి చేత్తో పట్టుకున్నాడు. వస్తూనే అన్నగారి చేతిలోఉన్న (డ్రేప్‌లోకీ, అందిమీద వేసిన పెన్సిల్ స్కెచ్‌లోకీ చూసి, పకపకా నవ్వింది ఉష.

"ఏం నవ్వుతావేం?" అన్నాడు మురళి కనుబొమ్మలు ముడివేస్తూ.

"అదికాదు అన్నయ్యా! ఈ పిచ్చి పిచ్చి

గీతలేవిటి ఇదేనా అందమైన ప్రకృతిబొమ్మ! సంధ్యాదేవి కల్యాణవేదిక ఎలా వెయ్యాలి! ఇంత సౌందర్యవంతమైన దృశ్యాన్ని చూసి, నువ్వుగీసిన చిత్రం ఇదా? ఇందాకటిమంచీ నువ్వింకా ఏదో అందమైన బొమ్మ వేస్తున్నా వనుకొన్నాను నేను!"

ఈమాటు మురళి నవ్వాడు

"పిచ్చి చెల్లాయ్! ఇది ఇంకా బొమ్మ కాదు. ఉత్త పెన్సిల్ స్కెచ్చే ఇంటికి వెళ్ళాక దీన్ని జాగత్తగా దిద్ది ఎక్కడెక్కడ ఏయే రంగులు వెయ్యాలో వేస్తే అప్పుడు అందమైన బొమ్మ అవుతుంది తెల్సా?"

"అలాగా? .. అయితే సరే"

"ఈ ఫ్రేమ్ పట్టుకో.... ఈజిల్ నేను తీసుకొస్తా"

ఇలా అన్నగారూ చెల్లెలూ, ఈజిల్ ఒకళ్ళూ, ఫ్రేమ్ ఒకళ్ళూ పట్టుకొని ఆ సంధ్యవేళలో చెఱువు గట్టుమీంచి ఇంటికి వస్తూంటే, వాళ్ళ వెనకాలే, గూడెంలో రోగుల్నిచూసి స్టెతోస్కోపు చేత్తో విలాసంగా ఊపుకుంటూ వస్తున్న ప్రభాకరం వచ్చి కలిశాడు. ఇద్దర్నీ చూస్తూనే నవ్వి "ఇదేవిటి మురళీ, కాశీ కావిడిలాగ ఈజిల్ మోసుకుంటూ నువ్వూ, 'కాశీపట్నం చూడరబాబూ' అన్నట్లు ఆ ఫ్రేమ్ పట్టుకొని ఉషా, ఎక్కడి నుంచి వస్తున్నారు?" అంటూ పలకరించాడు.

వెనకనుంచి అలా హఠాత్తుగా వచ్చి ప్రభాకరం పలకరించేసరికి, మొదట ఉషా, మురళీ ఉలిక్కిపడ్డారు. తర్వాత అతని పరిహాసానికి మురళి నవ్వి ఊరుకున్నాడు. ఉషమాత్రం పౌరుషపడి "ఓ...డాక్టరుగారా! కాశీపెట్టె వెనకాల నిలబడి, పొడుగాటి పురి కొసకి రెండువేపులా కట్టిన ఇత్తడి చాళం జతలు చేత్తో పట్టుకున్నట్లు, ఆ స్టెతస్కోపు అలా పట్టుకున్నా రేవిటి?" అంటూ అతణ్ణి ఎగతాళి చేసింది.

ప్రభాకరం అయితే ఆ ఎగతాళికి నవ్వుకున్నాడు కాని, మురళిమాత్రం మందలింపుగా "ఉషా!" అన్నాడు గట్టిగా. "ఏం? ... డాక్టరుగారికి కోపం వస్తుందనా? ... అందించినవారు అందుకో డానికి ఆమాత్రం సిద్ధంగా లేకపోతే ఎలా?" అంది విసురుగా. "తిరిగి పరిహాసం చేసే టప్పుడు పెద్దా చిన్నా తారతమ్యం చూసుకో నక్కర్లేదూ?" అంటూ చెల్లెల్ని చివాట్లు పెట్టబోయాడు మురళి. ప్రభాకరం ఇంకా నవ్వుతూనే "మనలో మనకి పెద్దా చిన్నా ఏవిటోయ్! అయినా ఏమంత పెద్ద! నువ్వు ఉషకంటే నాలుగైదేళ్ళు పెద్దఅయితే, నేను నీమీద ఇంకో నాలుగేళ్ళుంటాను. పదేళ్ళు తేడా; ఓ పెద్దకాదు. ఏమంటావు ఉషా" అన్నాడు. ఉష యేం మాట్లాడలేదు.

"పెద్దరికం ఒక్క వయస్సులోనేనా?"

మురళి అలా అనడంతో ప్రభాకరం నవ్వడం మానేసి సీరియస్‌గా ముఖం పెడుతూ, "మురళీ నీకు ఎన్ని మాట్లు చెప్పినా ఈ అంతరాలు మరిచిపోవడంలేదు. అయినా నాఆస్తీ నా సంపాదనా ఇదంతా, మీ నాన్నగారు ఒక్క ఏడాదిలో చేసిన దానా లంత ఉండదు. అమ్మ అదే అంటుంది అప్పుడప్పుడు" అన్నాడు. ఉష ప్రభాకరం ముఖం లోకి చూసింది.

"ఉషా! నాన్నగారికి ఎలా ఉంది? ఇవాళ మందుకి ఎవళ్లనీ పంపించినట్లు లేదే?"

"ఆయనసలు మందు తాగితే నా? బలవంతంచేసి ఇవ్వవలసి వస్తోంది. నిన్నటివి రెండు మోతాదులు అలానే ఉన్నాయి."

"నో...నో...మందు రెగ్యులర్‌గా పుచ్చు కోవాలి ... నేను వచ్చి చెప్తానుండు...ఇంతకీ ఆయన చుట్ట కాల్చడం తగ్గించారా?"

"ఏం తగ్గించడం? ఆయన జాలిగా ముఖం పెట్టడం, ఇదిగో ఈ సుపుత్రుడు రహస్యంగా కొనుక్కొనివచ్చి ఆయనకి అందివ్వడం – ఎప్పుడేనా నాకంటబడితే "అబ్బే నేనెక్కడ తెచ్చానని ఈయనా. నే నెక్కడ కాల్చానని ఆయనానూ"

"ఏం మురళీ?"

మురళి తప్పు చేసినవాడిలా తల వంచుకొని "మరేం చెయ్యమంటావు చెప్పు? అంత బతుకు బతికిన మనిషి 'ఒరేయ్ అబ్బాయ్ దవళ్లు పీకుతున్నాయి. ఒక్క చుట్ట తెచ్చి పెట్టరా' అని జాలిగా అడిగితే, లేకుండా ఎలాగ ఉండడం" అన్నాడు.


ప్రభాకరం నిట్టూర్చి "ఊ ... సరే నడవండి...నేనలా పక్కవీధిలో పేషెంట్‌ని చూసుకొనివచ్చి ఓ మాటు ఆయన్ని చూసి వెళ్తాను" అంటూ స్టెతోస్కోపు బుజాల మీంచి వచ్చేలా మెడచుట్టూ వేసుకొని వెళ్లి పోయాడు.

మురళీ ఉషా ఇంటికి వచ్చేటప్పటికి ఇంట్లో అంకరాజు కాబోలు భద్రయ్యతో మాట్లాడుతున్నాడు. ఉషని చూస్తూనే అంకరాజు కళ్లు గుండంగా అటు తిరిగి, ఆబగా ఆమెని వెంబడించాయి. "చెల్లాయి వెళ్లినదిక్కే 'ఏవిటా వెధవచూపూ వీడూను" అంటూ మనస్సులో అసహ్యించుకొన్నాడు మురళి. కాని ఇంతలో తండ్రి అన్న మాటతో మురళి ఆలోచన చెదిరిపోయింది. "అదిగో వాడే వచ్చాడు. వాడి ఇష్టం" అన్నాడు భద్రయ్య. "ఏవిటి?" అన్నట్లు మురళి అటు తండ్రికేసీ ఇటు అంకరాజు వేపే చూశాడు.

"అదికాదు మురళీ! ఎన్నాళ్ళీ పాతరసా మానూ, కుర్చీలూ బల్లలూ, అమ్ముకుంటూ రోజులు గడపడం? ఇంత బతుకూ బతికి ఇలా ఉన్నారంటే నా మనస్సు బాధపడు తోందనుమా? నా దగ్గర పని చెయ్యడానికి నీకేవిటి అభ్యంతరం? నిన్ను తక్కువ పని

మినీ ఇంటర్వ్యూ

కుమారి సౌభాగ్యవాణి, మెడికల్ కళాశాల గుంటూరు విద్యార్థిని అయినా లలిత కళల్లోనే ఆమెకు చాలా టాలెంట్ వున్న



ట్లుంది ఈఅమ్మాయి నృత్యం గాక, సంగీతాది పోటీలలో ప్రయిజులు కొట్టడంలో ఏదైనా ఒక ప్రత్యేకమైనకిటుకు కనిపెట్టినట్లుంది. ఆమధ్య ఢిల్లీలో జరిగిన యింటర్ మెడికల్ కాలేజియట్ పోటీలలో, వీణ, పాశ్చాత్య సంగీతం, నృత్యం యీ మూడు పోటీలలోను పాల్గొని ప్రయిజులు సంపాదించానని చెప్పింది. వాళ్ల కాలేజీ సహచరులతో బృందగానం చేసింది. ఈ బృందానికి మొదటి బహుమతి లభించిందట. ఇంకా డ్రామాలలోను, 'మిమిక్రీ' ప్రదర్శనలలో కూడా ప్రవేశం కలిగి బహుమతులు చూరగొన్నానని చెప్పిన సౌభాగ్యవాణి, యిదంతా, మనం మనకున్న ఖాళీ సమయాలని ప్రతీక్షణం అమూల్యమైనదిగా వాడుకుంటే కష్టం కాదని చెప్పింది. పైగా తల్లిదండుల ప్రోత్సాహం వుంటే యిక పిల్లలకి రానిదేముంటుంది? అంటుంది కుమారి సౌభాగ్యవాణి

[గి ఫీ.]

గా జు వే ద న

వాళ్ళలా ఎందుకు చూస్తాను. వ్యాపారంలో నువ్వు నాతో సమానంగా ఉంటావు. వంద కాకపోతే నెలకి నూటపాతిక తీసుకో జీతం, నేను వద్దన్నానా...''

ఇలా అంకరాజు చెప్పుకు పోతుంటే మురళి ''నిజమే! అనవసరమైన పౌరుషానికి పోయి కాళ్ళ దగ్గిరికి వచ్చిన అవకాశాన్ని వదులుకోవడం ఏమంత తెలివైన పని!''అనుకున్నాడు. తండ్రికేసి చూస్తే ''సరే-నీ ఇష్టం ఎలా అయితే అలా కానియ్యి''అన్నట్లున్నాయి అతని చూపులు. వంటింట్లోకి చూశాడు. 'ఒప్పుకో'

అన్నట్లు సంజ్ఞ చేసింది ఉష. దాంతో 'సరే!' అన్నాడు మురళి.

అంకరాజు వెంటనే సంతోషంతో ''ఏమిటి? ఒప్పుకున్నట్లేనా ? ... అదీ అలా ఉండాలి... రేపే వచ్చి పనిలో జేరు. శుభస్య శీఘ్రం అన్నారు...ఇదిగో ఈ వంద రూపాయలూ అడ్వాన్సు జీతం అనుకో... దగ్గర ఉంచు... అబ్బ ఉంచవయ్యా అంటూంటే... పోనీ భద్రయ్యగారూ! ''మీ దగ్గర ఉంచండి'' అంటూ పది పదిరూపాయల నోట్లు దిండు మీదపెట్టి ''ఇంకనేను వెళ్ళొస్తాను హమ్మయ్య ఇప్పుడు నాకు ఎంత ఆనందంగా ఉందని?... ఓ మంచిపని చేస్తే ఇంత హాయిగా ఉంటుందన్నమాట!...అమ్మాయ్ ఉషా కొంచెం మంచి నీళ్ళు తెచ్చిపెట్టు''అంటూ కేకేశాడు.

ఉష చేతిలో గ్లాసు అంకరాజు అందుకోబోయాడు. కాని ఉష మంచినీళ్ళగ్లాసుని నేల మీద పెట్టింది. నిరుత్సాహంతో ఒక్క గుక్కెడు తాగి 'మరినేను వస్తాను' అంటూ లేచాడు అంకరాజు.

తలుపు వేద్దాం అని వెనకాలే వచ్చిన ఉషకేసి వెనక్కి తిరిగి ''ఏం? మళ్ళీ చీకటిపడ్డాక చెఱువుకి వెళుతున్నావా?'' అంటూ నవ్వుతూ పలకరించబోయాడు. కాని ఉష సమాధానం ఏం చెప్పకుండా అతని మొహం మీదే తలుపు వేసెయ్యబోయింది విసురుగా.

సరిగ్గా అదేసమయంలో ప్రభాకరంలోపలికి రావడానికి చీడీలు ఎక్కుతున్నాడు. వెళుతూన్న అంకరాజూ, వస్తూన్న ప్రభాకరం. ఒకళ్ళ నొకళ్ళు చూసుకున్నారు. అంకరాజేంమాట్లాడకుండా వెళ్ళిపోయాడు. ప్రభాకరం అతణ్ణి ఒకమారు ఎగా దిగా చూసి ఇటు తిరిగేటప్పటికి అప్పుడే ఉష తలుపు వేసేస్తోంది.

''ఏం ఉషా! లోపలికి రానియ్యవేమిటి? తలుపు వేసేస్తున్నావు!'' అన్నాడు నవ్వుతూ ప్రభాకరం.

''ఓ...మీరా...అబ్బే...అదేం లేదు... మిమ్మల్ని చూడలేదు...అంతే...రండి...లోపలికి రండి...నాన్నా! డాక్టరుగారు వచ్చారు'' అంది ఉష తత్తరపాటుతో''ఆయన ఏమను కున్నారో ఏమో... చూసుకోకుండా తలుపు వేసెయ్యబోయానునేను''అని నొచ్చుకుంటూ.

''ఎవరూ? ప్రభాకరమా? ...రాబాబూ! ఒరేయ్‌మురళి ఆ కుర్చీ అలా వెయ్యి''అన్నాడు భద్రయ్యవస్తూన్న దగ్గు ఆపుకొనివగరుస్తూ.

(ఇంకా వుంది)

నేను రోజూలాగే బద్ధకంగా వళ్లు విరుచుకుంటూ మంచం మీద నుండి నిద్ర లేచాను. కిటికీ లోంచి ఎండ మంచం మీద పడ్తోంది. అంటే టైమ్ ఏడున్నర అయిందన్నమాట. కిటికీలోంచి బయటకు చూస్తున్న వాడినల్లా ఒక్క క్షణం ఆగిపోయాను. ఎదురుగుండా ఎవరో అమ్మాయి తల చిక్కు తీసుకుంటోంది. "ఆ అమ్మాయి ఎవరబ్బా ?" అన్న అనుమానం వచ్చింది. ఎందుకంటే నిన్నటి వరకూ ఆ యిల్లు ఖాళీగానే ఉంది. "ఎవరో క్రొత్తగా అద్దెకు వచ్చి ఉంటారు" అని మనసులో అనుకుంటూ మొహం కడుక్కోవటానికి దొడ్లోకి నడిచాను. మొహం కడుక్కున్నాక వంటింట్లోకి వెళ్లి—

"అమ్మా తొందరగా కాఫీ ఇవ్వు" అడిగాను.

ఫ్లాస్క్‌లోని కాఫీని గ్లాసులోకి పోసి ఇచ్చింది మా అమ్మ.

"అమ్మా! ఎదురుగుండా ఇంట్లోకి ఎవరైనా క్రొత్తగా వచ్చారా ?"

"అవునురా! ఎవరో ఒక అమ్మాయి వచ్చి దిగింది. ఆ అమ్మాయికి ఇక్కడ ఏదో స్కూల్లో క్రొత్తగా ఉద్యోగం వచ్చిందిట"

"టీచర్‌గానేనా ?"

"ఏమో టీచర్‌గానే అయ్యుండవచ్చు"

నేను మాట్లాడకుండా అక్కడి నుండి నా గదిలోకి వెళ్లి కిటికీ దగ్గర నుంచున్నాను. కాఫీ తాగుతూ ఎదురింటి వైపుకే చూస్తూ నించున్నాను. ఇంతలో ఆ అమ్మాయి లోపలి నుండి ముందు గదిలోకి వచ్చింది. ఒకసారి రోడ్డు వైపు అటూ ఇటూ చూసి లోపలికి వెళ్లబోతున్నదల్లా మళ్లీ వెనక్కి తిరిగింది. తిన్నగా ఆమె చూపులకు కిటికీ దగ్గర నుంచుని చూస్తున్న నేను చిక్కుకుపోయాను. ఆ అమ్మాయి అలాగే నన్ను చూస్తూ నించుంది. నేను ఆ అమ్మాయి కళ్లలోకి సూటిగా చూడలేకపోయాను. మెల్లిగా కిటికీ ప్రక్కనుంచి తప్పుకుని వంటింట్లోకి వెళ్లిపోయాను.

* * *

రోజూకంటే ఆరోజు తొందరగానే ఆఫీసు నుండి ఇంటికి వచ్చాను. మంచం మీద కూచుని బూట్లు విప్పుకుంటూండగా మా ప్రక్కింటి అబ్బాయి వాసు రివ్వున పరుగెత్తుకుంటూ లోపలికి వచ్చాడు.

"ఎందుకు వచ్చావురా ?" సాక్స్ విప్పుకుంటూ అడిగాను.

"మా టీచర్‌గారు ఏమన్నా పుస్తకాలు ఉంటే ఇమ్మన్నారు"

"ఎవర్రా మీ టీచర్ ?" కనుబొమ్మలు చిట్లిస్తూ అడిగాను.

"మరే ఎదురుగుండా ఇంట్లోకి కొత్తగా రాలే ఆవిడ !"

"ఓహో ! ఆవిడ మీకు టీచరా ?"

"అవును ఈ రోజే మాకు కొత్తగా వచ్చారు."

"మీ క్రొత్త టీచరుగారు నన్నే అడిగి పుస్తకాలు తీసుకు రమ్మందా ?"

"ఊఁ" అన్నాడు వాసు.

తర్కిగొయ్య ఎంత ధైర్యం! ఇవాళకాకనిన్న వచ్చింది. నేను ఎవరో ఆ అమ్మాయికి తెలియకుండానే, కనీసం మాట పరిచయం కూడా లేకుండానే పుస్తకాలు తెమ్మని పంపిస్తుందా! ఛస్ పుస్తకాలు లేవూ గిస్తకాలులేవు అని చెప్పమందామనుకున్నాను. కాని నా మనస్సు అందుకు ఒప్పుకోలేదు. "పాపం!ఆ అమ్మాయికి క్రొత్త ప్రదేశం కావటం వల్ల ఏం తోచటం లేదేమో ? పోనీ ఈ ఒక్కసారికి పుస్తకం ఇస్తే పోలే" అనిపించింది. చెయ్యి అనుకోకుండానే టేబుల్ మీద ఉన్న రెండు రోజుల క్రితం తెచ్చిన యువను తీసి ఇచ్చింది.



మా ఎదురింటి అమ్మాయి

వాసు పుస్తకం తీసుకుని పరుగెత్తు కొంటూ వెళ్లిపోయాడు.

* * *

మర్నాడు నేను ఆఫీసునుండి ఇంటికి వచ్చే టప్పటికి ఎనిమిదయింది. బట్టలు విడిచేసి లుంగీ షర్ట్ వేసుకుని మంచంమీద పడుకొని కాలక్షేపానికి ఇంట్లో ఉన్న పాత నవలను తీసి చదువుతున్నాను. "ఏమండీ!" ఎవరో బయట నుంచి పిలిచారు.

ఆ పిలిచిన పిలుపును బట్టి ఎవరో ఆడ వాళ్లే అయ్యుంటారని నేను మెల్లిగా మంచం దిగి కర్టెన్ తీసి చూశా. ఒక్కసారి నాగుండెలు దడదడ కొట్టుకోవటం మొదలెట్టాయి.

ఆ వచ్చింది ఎవరో కాదు మా ఇంటి ఎదురుగుండా ఇంట్లోకి క్రొత్తగా వచ్చిన అమ్మాయి.

"ఏం కావాలండీ" అని అనబోయి "ఎవరు కావాలండి" అని తొందర్లో అనేశాను.

"ఏం లేదండీ! నిన్న మీరు పంపించిన యువ పుస్తకం ఇదిగో నండీ" అంటూ చేతికి ఇచ్చింది.

"వాసు చేత పంపిస్తే పోయేది కదండీ" అన్నాను నేను.

"వాసు నిద్దర పోతున్నాడండి! లేకపోతే వాసుచేతే పంపిద్దును" అంది ఆ అమ్మాయి. నేను ఏమాట్లాడలేదు.

"ఇంకేమైనా పుస్తకాలుంటే ఇవ్వండి" అడిగింది.

అల్మారాలోకి ఒక పాత యువతీసి ఇచ్చాను. నేను పుస్తకం ఇచ్చేటపుడు ఆ అమ్మాయి కావాలనే నా చేతి వ్రేళ్లకు తన చేతి వ్రేళ్లను తగిలించిందో, నా చేతి వ్రేళ్లే ఆ అమ్మాయి వ్రేళ్లకు తగిలాయో కాని నా కాళ్లలోమాత్రం వణుకు పుట్టింది.

ఆ అమ్మాయి వెళ్లాక కాని నా గుండె దడ దడా కొట్టుకోవడం తగ్గలేదు. "అసలు ఈ ఆడవాళ్లు ఏమైనావస్తే నా గుండె ఎందుకో ఇలా దడ దడ లాడుతుంది. ఈసారి ఏమైనాసరే ఆ అమ్మాయి వచ్చి నపుడు గుండె దడ దడ లాడకుండా దిటవు చేసుకోవాలి" మనసులో అనుకున్నాను.

"ఒరే అబ్బాయి భోజనం వడ్డిస్తున్నారా! రా!" వంటింట్లోంచి పిలిచింది అమ్మ.

చేతిలో ఉన్న పాత నవలను టేబుల్ మీద పడేసి వంటింట్లోకి వెళ్లాను.

* * *

ఆరోజు ఫస్టుతారీఖు నేను షర్ట్ తొడు క్కుంటూ ఉండగా "ఇదిగోరా పుస్తకం. ఆ అమ్మాయి నిన్న తీసుకువచ్చి ఇచ్చింది" అంటూ టేబుల్ మీద పెట్టి లోపలకు వెళ్లి పోయింది మా అమ్మ.

అప్పటికి ఆ అమ్మాయి మా ఎదురు గుండా ఇంట్లోకివచ్చి నెల దాటింది. నేను పుస్తకం ఎవరికైనా ఇస్తే, మళ్లా వాళ్లు తిరిగి ఇచ్చాక లోపల పేజీలు సరిగా ఉన్నాయో లేదో చూసుకోవటం నాకు అలవాటు. ఆ ఉద్దేశ్యంతోనే నేను టేబులు మీద ఉన్న పుస్తకాన్ని లోపల పేజీలు సరిగ్గా ఉన్నాయో లేదోఅని చూస్తున్నాను. పుస్తకాన్నిచూస్తున్న నాకళ్లు ఒకపేజీ దగ్గర ఆగిపోయాయి. కారణం! ఆ పేజీలో ఎర్రటి కాగితం మడత

పెట్టి ఉంది నేను కాగితాన్ని తీసి మడత విప్పి చూశా!

"డియర్ రమేశ్"

ఉత్తరంలోని ఆ సంబోధన చూశాక ఇది కొంపదీసి లవ్‌లెటర్ కాదు కదా నాకు అనుమానం వచ్చింది.

తరువాత చదివాను.

మీరు అడిగినప్పుడల్లా నాకు పుస్తకాలను ఇస్తున్నందుకు నేను మీకు ఎలా కృతజ్ఞత చెప్పుకోవాలో నాకు తెలియటంలేదు. రమేష్ మీరు ఇస్తున్న పుస్తకాల్లోని కథల్లో హీరోల మాదిరిగా మీరు ఎంతో అందంగా వుంటారు. రమేశ్ నిజం చెప్తున్నా! నేను మిమ్మల్ని గాఢంగా ప్రేమిస్తున్నాను. మీరు కూడా నన్ను ప్రేమిస్తున్నారనే నేను అనుకుంటు న్నాను. నా యీ ప్రేమ ఉత్తరానికి వెంటనే జాబు రాస్తారని ఆశిస్తూ—

మీ ప్రేయసి.

క్రింద పేరు రాయలేదు.

నా గొంతులో తడారిపోయింది.

అది చలికాలం అయినా నేను వేన్నీళ్లతో అంత క్రితమే స్నానం చేసినా నా మొహం అంతా చెమట పట్టేసింది. భూమిగుండ్రంగా తిరుగుతున్నట్లు అనిపించింది.

"అమ్మా! మంచినీళ్లు" గట్టిగా అరిచాను.

గ్లాసు నీళ్లు తీసుకుని ఏమయ్యిందా అని మా అమ్మ పరుగెత్తుకుంటూవచ్చింది.

నేను గ్లాసు నీళ్లు అందుకొని గడగడా తాగేశాను. అప్పటికి నాలో కాస్త వణుకు తగ్గినట్లు అనిపించింది.

"ఏమిటిరా! ఏమయ్యింది" కంగారుగా అడిగింది మా అమ్మ.

"అబ్బే...ఏంలేదు. కాస్త కళ్లు తిరిగినట్లు అనిపించాయి" ఏం చెప్పాలో తెలియక అన్నాను.

"ఉండు కాఫీ పెట్టి యిస్తాను" అంటూ లోపలికి వెళ్లింది.

నేను మెల్లిగా వెళ్లి కుర్చీలో కూర్చు న్నాను. నా కాళ్లలో ఇంకా వణుకు తగ్గలేదు

"పోరా పోనీగదా అని పుస్తకాలు రెంట్ లేకుండా ఫ్రీగా సప్లై చేస్తూ ఉంటె నాకే ప్రేమ లేఖ వ్రాస్తుందా. ఇంతా కథల్లో మాదిరి హీరోల్లా నేను అందంగా ఉన్నానా! అంటే కథలో హీరో ముష్టి వెధవ అయితే నేనూ ముష్టి వెధవననే కదా అర్థం. అయినా ఆ అమ్మాయి ప్రేమలేఖ నాకు రాసిందంటే ఎంత ధైర్యవంతురాలనిచెప్పుకోవాలి! ఇన్నాళ్లు నేను లవ్‌లెటర్స్ మొదట మొగాళ్లే ఆడవాళ్లకు రాస్తారని అనుకున్నాను కాని ఆడ వాళ్లు కూడా మొగాళ్లకు రాస్తారని నా అనుభవ పూర్వకంగా ఇప్పుడే తెలుసుకున్నాను."

"నా జీవితంలో నేను ఎవరికీ లవ్‌లెటర్ రాయలేదు కాని నేను మొదటి సారిగా లవ్ లెటర్ అందుకున్నది ఇదే. అయినా ఆ అమ్మాయికి నా పేరు ఎలా తెలిసినట్లు? ఈ వాసు వెధవే చెప్పి ఉండాలి. లేకపోతే ఎలా తెలుస్తుంది. ఛీ! ఆ అమ్మాయికి మాత్రం సిగ్గు ఉండక్కర్లే. ఏదో పుస్తకాలు ఇస్తున్నాను కదా అని ఆ చొరవతీసుకుని ప్రేమలేఖ రాస్తుందా! నాన్సెన్స్! ఐ డోంట్ లైక్ హర్"

'ఇదిగోరా కాఫీ" అన్న అమ్మ మాటకు ఆలోచనలోంచి బయట పడ్డాను.

చిత్రం

ఆమె తోటలో
పూలు కోస్తోంది — ఆమె శకుంతల
అతని చేతిలో
పూలు ఉన్నవి — అతడు దుష్యంతుడు
అతని చేతి పూల కంటె —
ఆమె పూవులు వాడి.
అక్కడొక స్వప్నం నిండింది.
అతడు మృగాల్ని వేటాడాడు
ఆ మృగ నయన! అతన్ని వేటాడింది.
అతనికి దప్పిగా వుంది.
ఆమె నీటి కలువల్ని,
శరీరమంతా ధరించింది.
ఆ కుండలో నీరు ఒలికిపోతున్నది.
ఆమె కనుల నుండి ప్రేమ తొణికిందిచూడు
అతడు దప్పి తీర్చుకోవటానికి
ఆమెను సమీపించి అడిగాడు
హే నీరజముఖి! నా దప్పి తీర్చు.
ఆమె కనులతోనే జవాబిచ్చింది.

— కాణిపాకం లింగన్న.

కాఫీ తాగాక నాలో వణుకు, నాకు పట్టిన చెమటలు తగ్గినట్లు ఫీలయ్యాను.

షర్ట్ గుండీలు పెట్టుకుని, తల దువ్వుకొని ఆఫీసుకు బయలు దేరాను.

గేటు దాటబోతూ తలఎత్తి చూశాను.

అంతే!

నాలో మళ్లీ వణుకు ప్రారంభమయ్యింది.

ఎదురుగుండా ఆ అమ్మాయి తలుపుకు ఆనుకుని వయ్యారంగా నుంచుని నన్నే చూస్తోంది.

నేను తల వంచుకుని వేగంగా ముందుకు కదిలాను.

* * *

ఆ అమ్మాయి నాకు లవ్‌లెటర్ రాసినా, నేను మామూలుగానే ఆ అమ్మాయి అడిగినప్పుడల్లా పుస్తకాలు పంపించినందుకు, మొదటి ప్రేమలేఖ పంపించిన పది రోజులకు "మీ దగ్గరనుండి జాబు రాలేదంటూ" మరో ఉత్తరం పంపించింది.

ఇంత జరిగినా నేను మాత్రం కాగితం మీద నా కలం పెట్టి ఆ అమ్మాయికి ఉత్తరం రాయలేదు అసలు ఎందుకు రాయాలి? రాయవలసిన అవసరం నాకులేదు. ఆ అమ్మాయికి సిగ్గు లేకపోతే నాకు లేదేంటి?

కాని రెండో ఉత్తరం నేను కాస్త ధైర్యంగా చదివేననే చెప్పాలి ఉత్తరంచివర ఆ అమ్మాయి "మీ ప్రేయసి 'గీత'" అని పేరు కూడా రాసింది. మొదటి ఉత్తరంలో రాయకపోయినా రెండో ఉత్తరంలో పేరు రాసినందుకు సంతోషించాను. నాకు ఆ అమ్మాయి రాసిన ప్రేమ లేఖలు ఎక్కడ పొరపాటున బయటపడి నానా రభసా అవుతుందోనని నేను వాటిని నా పెట్టిలో అట్టడుగున దాచేశాను. ఆ అమ్మాయి ధైర్యంగా నాకు ప్రేమ లేఖలు రాసిందంటే (నేను ఆ అమ్మాయికి రాయలేకపోయినా) నా మనసులో ఆ అమ్మాయిని నేను హర్షించలేకుండా ఉండలేక పోయాను.

* * *

ఆ రోజు ఆదివారం కదా అని తీరిగ్గా నేను తొమ్మిదింటికి లేచాను. మొహం కడుక్కుని స్నానం చేస్తూ ఉండగా—

"టెలిగ్రామ్ సార్" అరుపు వినిపించింది.

స్నానం చేస్తున్న వాడినల్లా వంటినున్న వదిలీ వదలని సబ్బు నురుగను కూడా గబగబా తుండుతో తుడిచేసుకుని ముందు గదిలోకి వచ్చాను. సంతకం పెట్టి టెలిగ్రామ్ అందుకున్నాను. అమ్మ నా పక్కనే నుంచుంది

టెలిగ్రామ్ చింపుతున్నప్పుడు నా చేతులు కాస్త వణికాయి.

లోపల ఏం వార్త ఉందో అనే భయం!

తెరిచి చదివాక నాలో వెయ్యి ఏనుగుల బలం వచ్చింది.

"అమ్మా! నువ్వు బామ్మవయ్యావు" గట్టిగా సంతోషం పట్టలేక అరిచాను.

"ఏమిటరా నువ్వనేది" కంగారుగా అడిగింది.

"నిజం అమ్మా! నువ్వు బామ్మవయ్యావు సరూకు మొగపిల్లాడు పుట్టాడు"

"నిజంగా" మా అమ్మ నమ్మలేనట్టు అడిగింది.



—మొదట్నుంచి చివరివరకు హీరోయిన్ని నగ్నంగా చూపెట్టేం... సెన్సారువాళ్ళు అంతా కట్‌చేసి పారేశారు చివరికి మనకి మిగిలిందేవిటోయ్ డైరెక్టరూ...

—బట్టల ఖర్చు...

"నిజం అమ్మా!"

మా అమ్మను చూస్తూ ఉంటే నిజంగా ఆవిడకు ఇప్పుడు బామ్మకళ వచ్చింది అనిపించింది నాకు.

"అమ్మా! తొందరగా అన్నం వడ్డించేయ్. ఈరోజే సరూ దగ్గరకువెళ్ళాలి"

"ఇదిగో రెండు నిమిషాల్లో వడ్డించేస్తాను" అంటూ పరుగులాంటి నడకతో వంటింట్లోకి వెళ్ళిపోయింది.

ఒక్కసారి అంత సంతోషవార్త తెలిసేసరికి నాకేంచేయాలో ఏం చేస్తున్నానో తెలియటంలేదు.. ఇంతకీ పుట్టిన పిల్లాడు సరూ పోలికో నాపోలికో—

"అన్నం పెట్టానురా! రా!" అన్న పిలుపుకు గబ గబా వంటింట్లోకి వెళ్ళి నాలుగు మెతుకులు తిన్నాననిపించుకుని, రెండు జతల బట్టలు ఎయిర్‌బాగ్‌లో కుక్కుకుని, వెళ్ళటానికి సిద్ధమయ్యాను.

నేను గడప దాటుతుండగా —

"మళ్ళీ ఎప్పుడు వస్తావురా అబ్బాయి"

"ఇదిగో ఈరోజు బయలుదేరుతున్నానా! రేపులేదు ఎల్లుండి...ఎల్లుండిలేదు... ఇంకో నాలుగురోజులలో వస్తానమ్మా" అని చెప్పి గేటువరకూ వెళ్ళాక మళ్ళీ వెనక్కి తిరిగి వచ్చి "ఇదిగో ఈ విషయం ఎవరికి చెప్పకు. సరూ వచ్చేవరకూ ఈ విషయాన్ని కాస్త గుప్తంగా వుంచు సరూ వచ్చాక చుట్టుప్రక్కల వాళ్ళ నందరిని సస్పెన్స్‌లో ముంచెత్తాం"

మా ఎదురింటి అమ్మాయి

"అలాగే" మా అమ్మ ముసి ముసిగా నవ్వుకుంటూ అంది.

నేను పరుగులాంటి నడకతో రైల్వే స్టేషన్‌కు బయలుదేరాను

* * *

ఆఫీసుకు టైమ్ అయిపోయిందని తొందర తొందరగా తయారవుతున్నాను. శ్రీమతి మంచం మీద కూర్చుని బాబును ఆడిస్తోంది.

తలుపు కొట్టిన చప్పుడు అయ్యింది.

నేను తలుపు తీశాను.

ఎదురుగుండా ఎదురింటిఅమ్మాయి గీత.

"ఓ...మీరా లోపలకి రండి ఆ కుర్చీలో కూర్చోండి"ఆహ్వానించాను.

కాని ఆ అమ్మాయి కూర్చోలేదు. అలా నుంచునే—

"ఆ...ఫర్వాలేదు. ఏమైనా పుస్తకాలు వుంటే ఇస్తారా" అడిగింది.

"తప్పకుండా" అంటూ శ్రీమతి వైపు తిరిగి—

"సరూ! నీకు సాయంత్రం పూట కాలక్షేపం కావటంలేదని ఇదివరకు అనే దానివి గుర్తుందా? ఇక పైన అటువంటి బాధఏమీ నీకు ఉండదు. ఈవిడ మనింటికి ఎదురుగుండా ఉన్న ఇంట్లోకి క్రొత్తగా వచ్చారు. స్కూల్లో టీచర్‌గా చేస్తున్నారు. పేరు గీత. ఈవిడ సాయంత్రంనుంచి రాగానే నీకుకావలసినంతకాలక్షేపం"అంటూ శ్రీమతికి పరిచయం చేశాను.

నేను మాట్లాడిన మాటలు ఆ అమ్మాయికి అర్థం కాలేదు కాబోలు! నన్నూ, శ్రీమతిని మార్చి, మార్చి చూస్తూ నించుండిపోయింది.

"ఓ...అన్నట్టు మీకు తెలియదు కదూ? ఈవిడ నా శ్రీమతి. పేరు సరోజ. ఈ మధ్య పురిటికని వాళ్ళ పుట్టింటికి వెళ్ళింది. మొన్ననే మా బాబు బారసాల జరిగింది. నిన్ననే నా శ్రీమతిని వాళ్ళ ఊరినుండి తీసుకువచ్చాను"అంటూ ఆ అమ్మాయి ముఖకవళికలు గమనించాను.

ఆ అమాయి మొహం అప్పటికే తెల్లగా పాలి పోయింది.

"అరెరెరే...మిమ్మల్ని నుంచో పెట్టే మాట్లాడేస్తున్నానా! మీరుపుస్తకం అడిగారు కదూ! ఇప్పుడే ఇస్తాను ఉండండి" అంటూ అల్మారా దగ్గరకు వెళ్ళాను.

"ఇప్పుడు వద్దులెండి. సాయంత్రం వస్తాను. ఇప్పుడు స్కూలుకు టైమ్ అయ్యింది" అంటూ తల వంచుకుని గబగబా వెళ్ళిపోయింది.

"పుస్తకం కావాలని వచ్చిన అమ్మాయి తీసుకోకుండానే వెళ్ళిపోయిందే?" అడిగింది శ్రీమతి.

"స్కూలుకు టైమ్ అయ్యిందేమో"

"మీకు ఆఫీసుకు టైమ్‌కాలే"

"ఎందుకుకాలే. ఇప్పటికి చాలా లేటయింది" అంటూ బయలుదేరాను.

* * *

రోజులాగే నేను ఏడున్నరకు లేచాను. రాత్రి ఇంటికి వచ్చేటప్పటికి పదకొండు అవ్వటంవల్ల కళ్ళు కాస్త మండుతున్నాయి. కిటికీలోంచి ఎండ మంచంమీద పడ్తోంది. కిటికిలోంచి ఎదురింటి వైపుకు చూసిన వాడినల్లా ఒక్కసారి ఆశ్చర్యపోయాను. ఆయింటి తలుపు తాళంవేసి వుంది. "బహుశా ఆ అమ్మాయి ఇల్లు ఖాళీచేసి వెళ్ళిపోయి వుంటుందని" అనుకున్నాను మనస్సులో. కాని ఆ అమ్మాయి తలుపు దగ్గర నుంచుని నన్ను చూస్తున్నట్లే అనిపిస్తోంది నాకు.

"నాకు కావలిసినంత కాలక్షేపం అన్నారు. తీరాచూస్తే ఆ అమ్మాయి నిన్న సాయంత్రం యిల్లు ఖాళీచేసేసింది" అప్పుడే కాఫీ తెచ్చిన శ్రీమతి నిష్ఠూరంగా అంది.

నేను మాట్లాడకుండా కాఫీ గ్లాసు అందుకున్నాను.

శ్రీమతి అక్కడి నుండి వెళ్ళిపోయింద.

నేను మాత్రం ఆ యింటి వైపే చూస్తూ కూర్చున్నాను. "అవును ఆ అమ్మాయి మాత్రం నన్నుచూస్తూ ఎలా వుండగలదు. నాకు పెళ్ళి కాలేదని అనుకుని ప్రేమలేఖలు రాసింది. తీరా అయ్యిందని తెలిశాక యిల్లు ఖాళీ చేసేసింది. ఏమైతేనేం తను చేసిన పొరపాటును తనంతట తాను తెలుసుకో గలిగింది. ఇకపైన జీవితంలో ఆ అమ్మాయి ఇటువంటి పొరపాట్లు చేయదు" నా మనసులో అనుకున్నాను.

కాఫీ కొద్ది కొద్దిగా తాగుతూ ఆ యింటి వైపే చూస్తున్న నాకు రెండు నెలల క్రితం నుంచి జరిగిన ఒక్కొక్క సంఘటన సినిమా రీలులా నా కళ్ళముందు కదిలింది.

అవీ ఇవీ అన్నీ

మాస్కోలో భారతీయ విద్యార్థి

శ్రీమతి వి. ఎస్. కమల రాసిన "మాస్కోలో భారతీయ విద్యార్థి" మా కార్యాలయం చేరింది. 104 పేజీలు. వెల రెండు రూపాయలు. ప్రచురణ బాబు పబ్లికేషన్స్ మద్రాసు — 22.

ఆత్మవిద్య : యోగవిద్య

యస్. సి. రామానుజాచార్యులు రచించిన ఆత్మ విద్య (50 పుటలు) యోగవిద్య (60 పుటలు) గ్రంథాలు రెండు కూడా బెంగుళూరు లోని 17, జైన్‌టెంపుల్ క్రాస్‌రోడ్, విశ్వేశ్వరపురంలోని శ్రీరమా ప్రచురణలవారు ప్రచురించారు. వెల ఆ వరుసలో 125 పైసలు 100 పైసలు.

కళాతపస్వి

పద్మశ్రీ చిత్తూరు వి. నాగయ్య స్మారక సంచిక ప్రచురణ కమిటీ, మిర్యాలగూడెం వారు వెలువరించిన 'కళాతపస్వి' మా కార్యాలయం చేరింది. 80 పేజీలు, వెల రెండు రూపాయలు. ప్రతులకు పద్మశ్రీ చిత్తూరు వి. నాగయ్య స్మారక సంచిక ప్రచురణ కమిటీ, మిర్యాలగూడ, నల్లగొండ జిల్లా (ఆం. ప్ర)

ప్రతిభ

హుజూరాబాదు తాలూకా ఉన్నత పాఠశాలల ప్రచురణ 'ప్రతిభ' ప్రథమ వార్షిక సంచిక మా కార్యాలయం చేరినది. ఇందులో తాలూకాలోని ఉన్నత పాఠశాలలన్నిటి వార్షిక నివేదికలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు రచనలు 76 పేజీలు గల ఈ సంచికలో ఉన్నాయి.

చైతన్య శిఖరం

డాక్టర్ సి.నారాయణరెడ్డి రచించిన, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుని అందుకున్న వచన కవితా సంపుటి "మంటలూ—మానవుడు' మీద చర్చా సదస్సులో నవోదయం సభ్యులు చదివిన సమీక్షా వ్యాసాల సంపుటి మా కార్యాలయం చేరినది. 94 పేజీలు, వెల 5 రూపాయలు. ప్రతులకు: నవోదయం, శ్రీవాణి, 1—8—102/105, పల్లకుంట, హైదరాబాదు—44. ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు.

మాస్టర్ సి. వి. వి. యోగమార్గం

సమగ్ర యోగ సాహిత్యం—2,ఆంగ్ల మూలం శ్రీ శార్వరి. తెలుగు రచన : శ్రీ కంఠంనేని నాగేశ్వరరావు. 94 పేజీలు, వెల 5రూపాయలు, ప్రచురణ : శార్వరి పబ్లికేషన్స్, 68, మరియమ్మన్ కోయిల్ స్ట్రీట్, గొయ్యాతోపు, మదరాసు—54.

శ్రీ మహిళాభ్యుదయం

శ్రీ పూరుబిండి వేంకట సుబ్రహ్మణ్య శాస్త్రి రచించిన పద్య కావ్యం "శ్రీ మహిళాభ్యుదయం" మా కార్యాలయం చేరినది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీవారి గుర్తింపుని, రు. 500 ఆర్థిక సహాయాన్ని అంతర్జాతీయ మహిళా సంవత్సరంలో ఈ గ్రంథం అందుకున్నది. 60 పేజీలు, వెల 4 రూపాయలు. మహిళలకు మాత్రం రు. 3—50. ప్రతులకు: గ్రంథకర్త, "శాస్త్రి భవన్", బాలాజీనగర్, నెల్లూరు—2.

ఖడ్గ తిక్కన నిర్వేదము

ఏక పాత్ర నాటిక, రచన డాక్టర్ అల్లూరి రాజగోపాలరావు, 8 పేజీలు వెల 60 పైసలు. ప్రతులకు : ఆనందసాహిత్య నిలయం, 16—2—741/45, ఆంధ్రాబ్యాంకు కాలనీ: హైదరాబాదు—500 036.

ఉత్తరాలు

(5వ పేజీ తరువాయి)

సినిమా

యోగితాబాలి ముఖచిత్రంతో సర్వాంగ సుందరంగా వెలువడిన 30—5—75 నాటి సంచిక అందంగా ఆకర్షణీయంగా ఉంది. ప్రచురించిన ముచ్చటయిన మూడు కథలూ మరీ మరీబాగున్నవి. అందులో "కాలేజి జీవితం" కథ మమ్మల్ని విశేషంగా ఆకర్షించిందంటే నమ్మండి. నేటి విద్యార్థి యువతరానికి ఇది మచ్చుతునక. ఇక సినిమా విషయంలో శ్రీనివాస్‌గారి గూర్చి చెప్పక్కర్లేదు పారే గోదావరిలా గలగలా సెలయేరులా, నడుస్తుంది కలం, వ్రాస్తుంది నమస్తం, కలం పట్టేడు, కలగలలు వ్రాసేడు, కల, గలలు కలిపి కమ్మని సినిమా కథ వినిపించేడు ఎన్. టి. ఆర్ ఇంటర్వ్యూ చాలా బాగుంది.

ప్రత్తి శివప్రసాద్ (నిర్మల్)

* * *

'యోగితాబాలి'అత్యంతఆకర్షణీయంగా ఉండి పత్రికకు నిండుదనాన్ని చేకూర్చింది. ఎప్పటికి తెలుగు తారలవే కాకుండా, ఈ మధ్య హిందీ తారల చిత్రాలు వేస్తున్నందులకు మా థాంక్సు.


చందా రవీందర్,విజయా రవీందర్, (వెల్డి)

* * *

"ఎన్. టి. ఆర్. తో శ్రీనివాస్ సంభాషణ" చాలబాగుంది.చక్కనిశైలితోమృదుమధురమైన వాక్యాలతో, వింత వింత సినీ వార్తలతో మమ్ము వారం వారం ఆనందింపచేస్తున్న శ్రీ నివాస్‌గారికి మా అభివందనములు తెలియజేస్తున్నాము

యమ్.బుచ్చిబాబు అండ్ ఫ్రెండ్స్(వెలగతోరు)

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, V


ఈతరం అభిరుచులతో
కోనసీమలో
పూర్తి ఔట్‌డోర్‌లో
నిర్మించిన
అందాల చిత్రం!
యస్.వి.యస్
ప్రొడక్షన్స్ వారి
చిట్టెమ్మ చిలకమ్మ
కథ:
యస్.వి.సుబ్బరాజు
స్క్రీన్‌ప్లే:
పి.చంద్రశేఖరరెడ్డి B.A.
నిర్మాత:
అల్లూరి వెంకట్రాజు
దర్శకత్వం:
పోలవరపు బ్రహ్మానందరావు
మాటలు: అప్పలాచార్య
సంగీతం: సత్యం
ఆంధ్ర:
సువర్ణా ఫిలింస్
సీడెడ్:
నటేష్ ఫిలింస్.

రంజిత్ మూవీస్

చీకటి వెలుగులు

ఈస్ట్‌మన్ కలర్



కథ-దర్శకత్వం: కె.ఎస్.ప్రకాశరావు నిర్మాత: కోనూరి రంజిత్ కుమార్

సోల్‌డిస్ట్రిబ్యూటర్స్ లక్ష్మీకంబైన్స్ [illegible]